# ప్రాథమిక విద్యలో డిప్లమా (D.El. Ed)

**కోర్సు - 503**

# ప్రాథమిక స్థాయిలో భాషాధ్యయనం

## ఖండం-1

## భాషావగాహన


**జాతీయ సార్వత్రిక విద్యా సంస్థ**

A-24/25, ఇన్‌స్టిట్యూషన్ ఏరియా, సెక్టార్-62, నోయిడా

గౌతమ బుద్ధ నగర్, ఉత్తరప్రదేశ్- 201309,

వెబ్‌సైట్ : www.nios.ac.in

# ఖండం-1

# భాషావగాహన

**ఖండము - భాగాలు**

భాగం - 1 :  భాష అంటే ఏమిటి

భాగం - 2 :  భారతీయ భాషలు

భాగం - 3 :  భాష అభ్యాసనం, బోధన

# విషయాలు


| క్రమ సంఖ్య | భాగం పేరు | పేజీ నెంబరు |
|---|---|---|
| 1. | భాగం - 1 : భాష అంటే ఏమిటి | 1 |
| 2. | భాగం - 2 : భారతీయ భాషలు | 19 |
| 3. | భాగం - 3 : భాష అభ్యాసనం, బోధన | 40 |

# భాగం -1 : భాష అంటే ఏమిటి

నోట్స్

**నిర్మాణం**


1.0 పరిచయం

1.1 అభ్యసన లక్ష్యాలు

1.2 పరిధి

1.3 భాష, వ్యాకరణం

- 1.3.1 భాషా ధ్వనివ్యవస్థ
- 1.3.2 పద నిర్మాణం
- 1.3.3 వాక్య నిర్మాణం
- 1.5.4 ఉపన్యాస నిర్మాణం

1.4 ప్రామాణిక భాష

1.5 భాష – మానసిక అంశాలు

1.6 భాష – సాంఘీక అంశాలు

1.7 భాష, సాహిత్యం

1.8 భాషా నైపుణ్యం

1.9 సారాంశం

1.10 సంప్రదింపు గ్రంథాలు

1.11 భాగాంత అభ్యాసం


## 1.0 పరిచయం

ఈ భాగంలో భాషంటే ఏమిటో మేము వివరిస్తాం. భాషా నిర్వచనం, పరిధి ఏమిటి? భాషలో వ్యాకరణ పాత్ర ఏమిటి? ఒక భాషలో ధ్వనివ్యవస్థ, పద నిర్మాణం, వాక్య నిర్మాణం, సమాచార భాగస్వామ్యాన్ని మనం ఎలా పొందగలం? భాష మానసిక, సామాజిక అంశాల గురించి చర్చిద్దాం. భాషా నైపుణ్యం ప్రాముఖ్యత ఏమిటి, వివిధ భాషా విశ్లేషణా, అంచనా పద్ధతులు ఎలా పనిచేసాయో క్లుప్తంగా తెలుసకుందాం. భాష, దానికి సాహిత్యంతోగల సంబంధం గురించి కూడా చర్చించుకుందాం.

నోట్స్

## 1.1 అభ్యసన లక్ష్యాలు

భాష స్వభావం, నిర్మాణానికి సంబంధించినది ఈ భాగం. ఈ భాగం చదివిన తర్వాత మీరు ఈ క్రింది సమస్యలకు సమాధానాలు చెప్పగలగాలి.

- ఒక భావనగా భాష
- భాషకూ సమాజానికి గల సంబంధం
- మనుషులలో అంతర్గత భాషా సంబంధం
- భాషా స్వభావం, నిర్మాణం
- భాషను ఏ విధంగా ఉపయోగిస్తారు
- భాషాభ్యసన మూల్యాంకన పనిముట్లు
- భాషానైపుణ్యత భావన
- అధికారిక, అనధికార సమాచారం మధ్య వ్యత్యాసం

## 1.2 భాష ప్రాముఖ్యత, పరిధి

భాష గురించి తెలుసుకోవడానికి రెండు మార్గాలున్నాయి. సామాన్య ప్రజలు భాషను కేవలం భావప్రసార సాధనంగా గుర్తిస్తారు. భాషావేత్తలు సాధారణంగా భాషంటే ఒక వ్యాకరణం, నిఘంటువు జతగా చూస్తారు. భాష వైవిధ్యతను, వాడుకను పరిమితం చేస్తాయి, ఈ రెండు మార్గాలు. ఒక భాషలో వ్యాకరణం, నిఘంటువులు ఆ భాష మాట్లాడే వారి కంటే ముందుగానే ఉన్నాయనే నిర్ణయానికి వచ్చాయి ఈ దృక్పథాలు. అయితే, మాట్లాడే వారు లేకపోతే భాషే లేదనే ముఖ్యమైన విషయాన్ని భాషావేత్తలు, సాధారణ ప్రజలలాగ కాకుండా మనం గ్రహించాలి. భాష మాట్లాడేవారు భాషావేత్తలు, ప్రజలతో కలిసి నిఘంటువులు, వ్యాకరణం తయారుచేయకపోతే నిఘంటువులు, వ్యాకరణం రూపొందవు. భాష, దాని వాడకానికి మాట్లాడే సమూహం ముఖ్యభాగం. ఒక భాష ఆకారాన్నీ, ప్రమాణాన్నీ ఆ భాష మాట్లాడే ప్రజలు సమూహంగా ఏర్పడటం ద్వారా వస్తుంది. మానవ అభివృద్ధిలో, ఒక నిర్దిష్ట ప్రక్రియ ద్వారా, వివిధ దశలలో భాషాభివృద్ధి చెందిందనడంలో సందేహంలేదు. సమాజం, మాట్లాడే సమూహం లేకపోతే, నిఘంటువులూ వ్యాకరణానికీ విలువలేదు. అందువలన, భాషను నిర్వచించాలంటే మనం భాష పరిణామంతో సహా భాషకు సంబంధించిన వివిధ అంశాలను అవగాహన చేసుకోవాలి.

ముందుగా, ఒక వ్యక్తి గుర్తింపుకి సంబంధించినది భాష ఒక వ్యక్తి తాను 'గొండి' భాషను మాట్లాడుతున్నాననే చెప్పినపుడు కేవలం అతను ఏ భాష మాట్లాడతాడనే కాకుండా, తాను ఏ సమాజానికి చెందిన వాడో, వాళ్ళ సాంఘీక ఆచారాలు, సమాజంలోని నిబంధనల గురించి కూడా మనకి తెలుస్తుంది. అతను ఏ వ్యక్తుల తరగతితో నివసిస్తున్నాడు, ఎవరితో సంచరిస్తున్నాడు, చీకటి పడిన తరువాత తిరిగి

ఎక్కడికి చేరుకుంటాడనే సంగతులు సూచిస్తున్నాడు. తరువాత, తన జీవిత వాస్తవలైన ఈ అంశాలన్నింటిని పరిశీలనలోకి తీసుకుంటాడు. ఒక భాష మాట్లాడే వ్యక్తి ఎవరిని గౌరవించాలి, ఎవరిని ప్రేమించాలి, ఎవరిని ద్వేషించాలి, ఎవరు చిన్న, మొదలైనవి వారు మాట్లాడే భాష వింటే సంబంధిత గుర్తింపు అర్థమౌతుంది. సమాజంలో ప్రత్యేక సంబంధం కలిగున్నది భాష. తరగతి శ్రేణులను నిర్వహించడం, నియంత్రించడం చేస్తుంది భాషా మాధ్యమం.

భాషకు సంబంధించిన మానసిక అంశం కూడా చాలా ముఖ్యమైనది. ప్రపంచం మొత్తం వ్యాప్తి చెందిన పిల్లలు ఏ భౌగోళిక ప్రాంతానికి, సామాజిక తరగతికి చెందినవారైనా కావచ్చు, వారు మాట్లాడే భాషపై పెద్దలవలె పట్టుసాధించడం ఆశ్చర్యకర విషయం. నాలుగు సంవత్సరాలు వచ్చేసరికి, ఒక భాషకు సరైన పదాలు, వ్యాకరణం, ఖచ్చితమైన సూత్రాలకు సరిపడే విధంగా అమ్మాయి తన సొంత భాషను అభివృద్ధి చేసుకుంటుంది. నాలుగేళ్ళవారికి ప్రతిరోజు కొత్త కథను వినిపించడం, వారి దగ్గర నుండి తిరగి వినడం మనకేమి కష్టంగా అనిపించదు.

భాషకు మరొక ముఖ్యమైన అంశముంది. దూరాన్ని మాయంచేసే మాధ్యమం భాష వేలాది మైళ్ళదూరంలోనున్న, నీపై కోపంగానున్న స్నేహితునికి ఫోను చేసి, అతని కోపాన్ని మటుమాయం చేయవచ్చు. ఇది ఎలా సాధ్యం? కేవలం సరైన భాష ఉపయోగిచడం ద్వారా.

తమ పరిసరాల్లో కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇరుగుపొరుగువారు మాట్లాడే భాషలను పిల్లలు సర్వసాధారణంగా నేర్చుకుంటారు. కేవలం ఒక భాష నేర్చుకోవడానికి పరిమితమైంది కాదు వారి భాషా సామర్థ్యత, వివిధ భాషలు నేర్చుకోవడానికి భాషా సంబంధమైన వివిధ అంశాలను తెలుసుకోడానికి, ప్రతి ఒక్కరికి సామర్థ్యత ఉంది. వాస్తవానికి బహుభాషాత్వం మనుషుల అంతర్భాగం

భాషా నిర్మాణానికి సంబంధించిన అంశాలు కూడా తెలుసుకోవడం ముఖ్యం. తరువాతి భాగంలో ఈ విషయంపై చర్చించుకుందాం. ప్రతి భాషా కొన్ని శబ్దాలు, పదాలు, వ్యాకరణం, వాడుక స్థాయిలపై ఆధారపడిన కొన్ని నిర్దిష్ట సూత్రాలపై ఆధారపడి ఉంటుంది అనేది భాషా భావన. మనకిష్టమైన వరుసలో భాషా శబ్దాలను ఉపయోగించలేము; ఆ క్రమాన్ని నిర్వచించే చాలా కఠినమైన నియమాలుంటాయి ; భాషని పాలించే సూత్రాల సమితిచే అనుమతింపబడని వ్యాకరణ నిర్మాణాన్ని ఉపయోగంచలేము. ఒక చట్టబద్ధమైన సంభాషణను కొనసాగించడానికి ఏ భాషలోనైనా మనకిష్టమైన రీతిలో వాక్యాలను ఏర్పాటు చేయలేము.

మీరు భాషా స్వభావాన్ని, ఉపయోగాన్ని గురించి తెలుసుకోవాలి. భాషా ప్రక్రియ ఎల్లప్పుడూ మార్పు చెందుతూ ఉంటుంది. భాషా ప్రక్రియలో మార్పు ఎల్లప్పుడు నెమ్మదిగా ఉంటుంది. పిల్లలు తమ తల్లిదండ్రులు మాట్లాడే భాషనే ఉపయోగిస్తుంటారు, కానీ, వారి తాత ముత్తాతలు ఉపయోగించే భాషకంటే వీరు ఉపయోగించే భాష భిన్నంగా ఉంటుంది అనేది నిజం.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 1**

1. భాషాశాస్త్రానికి చాలా ముఖ్యమైనవి ఏవి?

   అ) పదాలు, వాక్యాలు ఆ) ధ్వని వ్యవస్థ, వాక్యం

   ఇ) నిఘంటవు , వ్యాకరణం ఈ) ధ్వని వ్యవస్థ, వ్యాకరణం

2. పిల్లలు భాష నేర్చుకోవడానికి పరిసరాలు ఏవిధంగా తోడ్పడతాయి?

   ........................................................................................................

   ........................................................................................................

   ........................................................................................................

3. ఒక వ్యక్తికి భాష గుర్తింపునిస్తుంది. ఎలా? వివరించండి.

   ........................................................................................................

   ........................................................................................................

   ........................................................................................................

## 1.3 భాష, వ్యాకరణం

తరచుగా ప్రజలు ప్రసంగాలలో తేడాలను, అనగా, తప్పుగా మాట్లాడడం, సరిగ్గా మాట్లాడటాన్ని గమనిస్తుంటారు. సాధారణంగా మీరు మీ భాషలో మాట్లాడుతున్నపుడు పొరపాట్లుచేయరు, ఒక వేళ పొరపాటు చేస్తే దాన్ని ఎలా సరిదిద్దుకోవాలి అనేది మీకు తెలుసు. తప్పు ప్రసంగం అనేది ఎప్పుడూ ఇతర భాషల సముపార్జనకు సంబంధించినది. మనం ఒక నిర్దిష్ట భాష, ప్రామాణికత గురించి ప్రమాణంగా ప్రారంభించినపుడు ఇది సంభవిస్తుంది. ప్రామాణికత గురించి ప్రమాణంగా ప్రారంభించినపుడు ఇది సంభవిస్తుంది. ఇలాంటి సందర్భాల్లో ప్రామాణిక భాష మాట్లాడని కుటుంబాలలో జన్మించిన పిల్లలు తరచుగా తాము చేయని తప్పుకు ఎగతాళికి గురౌతారు. (ఈ విషయాన్ని తరువాత వివరిస్తాము).

ప్రతి భాష, మీరు దాన్ని భాష లేదా మాండలికం అని పిలుస్తున్నా, అది దాని స్వంత వ్యాకరణాన్ని కలిగి ఉంటుంది. ప్రతి భాషకు దాని స్వంత ధ్వని వ్యవస్థ వ్యాకరణ నియమాలు ఉంటాయి. ఈ అంశాన్ని మనము ప్రతి స్థాయిలోను ఉదాహరణలతో అర్థంచేసుకోవచ్చు.

### 1.3.1 ధ్వనివ్యవస్థ నిర్మాణం

ప్రతి భాషకు సొంత ధ్వని వ్యవస్థ ఉంది. కానీ ధ్వని వ్యవస్థ అనేది పరిమితమైనది. భాషా ప్రపంచం, ధ్వని నిర్మాణ వ్యవస్థలో పరిమితంగా కనిపించే శబ్దాలను కలిగి ఉంది. ఉదాహరణకు





ప్రతిభాషకు అచ్చులు, హల్లులు ఉన్నాయి. ప్రతిభాషలోను వాటి సంఖ్య ఎక్కువ, లేదా తక్కువ ఉండవచ్చు. కొన్ని భాషలలో అచ్చులు సంఖ్య మూడు కంటే తక్కువగా ఉంది. మరికొన్ని భాషలలో అచ్చుల సంఖ్య ఇరవైకంటే ఎక్కువగా ఉంది. హల్లుల సంఖ్య 8 – 10 నుండి 40 – 50 మధ్య ఉన్నాయి. ఈ తేడా హిందీ, ఇంగ్లీషులలో క్రింద ఇవ్వబడింది.

| | అచ్చులు | హల్లులు | మొత్తం |
|---|---|---|---|
| ఇంగ్లీషు | 20 | 24 | 44 |
| హిందీ | 10 | 33 | 43 |

ధ్వనులు భాషా అక్షర క్రమంలో జాబితా చేయబడలేదు. భాషలో శబ్దానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. ఇవి భాషలో పదాల అర్థాన్ని మారుస్తాయి. ఉదాహరణకు

| | | |
|---|---|---|
| ఇంగ్లీష్ | kil | 'kill' |
| | pil | 'pill' |
| హిందీ | kal | 'రేపు' |
| | pal | 'క్షణం' |

ఈ రెండు భాషలల్లో /ప/, /క/ అను శబ్దాలు ముఖ్యమైనవి. కానీ, ఈ 43/44 శబ్దాలను ఆంగ్లంలోను, హిందీలోనూ ఒకే శబ్దాలుగా పరిగణించగలమా? ఈ రెండు భాషల ధ్వనులు ఒకే వరుసలో ఉంటాయా? 4 లేదా 5 ఏళ్ళ వయసులో ఒక వరుసలో భాష అక్షరమాల విధానంలో నేర్చుకోవడం, స్థానికునితో మాట్లాడటం వీలవుతుందా? ఉదాహరణకు, హిందీ భాష హల్లులలో/పి/ అనే అక్షరాన్ని చేర్చామనుకుందాం. అటువంటి పరిస్థితిలో, /పి/ శబ్దం హిందీలో హల్లుల సమూహంతో కలిసిమెలసి ఉండగలదను కుంటున్నారా? ఈ క్రింది ఉదాహరణలు చూడండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| *పికావ్ | *పిఖిల్ | *పిజెల్ | *పిచావ్ | *పిచిల్ | *పిచెల్ |
| *పిటావ్ | *పిటిల్ | *పిరావ్ | *పిఠివ్ | *పిఠిల్ | *పిథెల్ |

ఇవి హిందీలో సాధ్యపడే పదాలేనా? లేకపోతే, హిందీలో ఏ నియమముంది? హిందీలో నియమాలు చూడండి.

**నియమం – 1**

ఒక పదం హల్లుతో మొదలవుతుంది. మొదటి హల్లు /p/ అయినపుడు /y/, /r/, /l/,/v/ మాత్రమే సమూహంతో కలవగలిగే వేరే హల్లులు. వర్గ నిర్మాణ నియమాన్ని అనుసరించి మీరు ఏ పదాన్ని అయినా నిఘంటువులో ఒక సమూహం కలిగి ఉన్న పదాన్ని కనుగొనవచ్చు. మరొక వర్గ నిర్మాణ నియమాన్ని చూద్దాం. ఒక అచ్చు ధ్వని కనిపించే ముందే ఏక పక్ష శబ్దాలు (consonantal sounds) ఎలా వస్తాయో అర్థం చేసుకుందాం. ఆంగ్లభాషతో సహా ఏ భారతీయ భాషలో అయినా

పదం మొదట ఏకపక్ష శబ్దాలను కలిగి ఉంటాయి. ఉదాహరణకు ఆంగ్లపదము "Psychology" (ఇందులో పదం ముందు 5 హల్లులు ఉన్నాయి) కానీ నిజానికి ఒక హల్లు శబ్దాన్ని మాత్రమే కలిగిఉంది. 'Psychology' అను పదము /saikoloji/గా పిలువబడుతుంది. ఆంగ్ల పదము 'stress' లో మూడు హల్ శబ్దాలు పదం మొదట ఉన్నాయి. అవి /s/, /t/, /r/ 'street' అనే పదంలో కూడా ఇదే విధంగా మూడు హల్ శబ్దాలు ఉన్నాయి. ఇదేవిధంగా హిందీలోను, ఇంగ్లీషులోను కొన్ని సమూహ పదాలను చూద్దాము.

హిందీ – 'స్మృతి' memory

'స్క్రూ' screw

English- spray, street, scratch, splash, squash etc

హిందీ భాషలోనైనా, ఇంగ్లీషు భాషలోనైనా, ఏ పదం కూడా 4 అంతకంటే శబ్దాలతో మొదలవదా? మీకు తెలిసిన భాషలోని అటువంటి పదాలను గుర్తుకు తెచ్చుకోండి. హిందీ భాషలో ధ్వని వ్యవస్థకు సంబంధించి నిబంధనలను చూద్దాము.

**నియమం – 2**

(ఎ) ఒక పదం మొదట అచ్చు శబ్దానికంటె ముందు, '4' కంటె ఎక్కువ హల్ ధ్వనులు ఉండవు.

(బి) ఒక సమూహంలో మూడు హల్లులు శబ్దాలు ఉన్న పదాలను ఒక వరుసలో ఉంచాలి. హల్లుల శబ్దాలను C1, C2, C3 గా అనుకుందాము

C1 అనగా /s/ శబ్దము

C2 అనగా /p/, /t/ మరియు /k/

C3 అనగా /y/, /r/, /l/ మరియు / v/ శబ్దాలు

ఒక భాషలో శబ్దస్థాయి వ్యవస్థ ఎంత క్రమబద్ధమైనదిగా ఉంటుందో మీకు చక్కగా అర్థమయి ఉంటుంది.

## 1.3.2 పద నిర్మాణం

భాష పదాల స్థాయిలో, క్రమపద్ధతిలో, అమర్చబడి ఉంటుంది. ఒక ఏకవచనం, బహువచనంగా మారటానికి నామవాచకం, విశేషణంగా మార్చటానికి తగిన నిమయాలున్నాయి. ఈ నియమాలు చాలా వ్యవస్థీకృతంగా ఉంటాయి. అచ్చు శబ్దాలతో ముగిసే పదాలను, హల్ శబ్దాలతో ముగిసే పదాలు స్పష్టంగా వేరుచేస్తాయి.

హిందీలో /ఘర్/ అనుపదానికి అర్థం 'ఇల్లు', /లడ్కా/ అనుపదానికి అర్థం "అబ్బాయి".

ఈ రెండు పదాలూ కూడా పుంలింగ పదాలు, ఏకవచనులు. ఈ రెండు పదాలకు బహువచనాలు ఏమిటి? వాస్తవానికి ఈ పదాలకు బహువచనాలు మనకు తెలుసు, కానీ హిందీ నేర్చుకునే పిల్లలకు బహువచనానికి సంబంధించిన నియమాన్ని గురించి తెలపాలి. ఇప్పుడు మీరు /లడ్‌కా/ 'అబ్బాయిలు' ఈ పదము ఏకవచనమా లేక బహువచనమా, ఈ క్రింది మరికొన్ని వాక్యాలను పరిశీలిద్దాము.

1. లడ్‌కే ఫుట్‌బాల్ ఖేల్ రహే హై! (అబ్బాయిలు ఫుట్‌బాల్ ఆడుతున్నారు)

2. లడ్‌కే నే ఖానా ఖాయా! (అబ్బాయి భోజనం చేసాడు)

3. మోహన్ కే పాస్ కయిఘర్ హై! (మోహన్ వద్ద చాలా ఇళ్ళు ఉన్నాయి)

4. లే ఘర్ బహుత్ సుందర్ హై! (ఈ ఇల్లు అందంగా ఉంది)

1, 3, వాక్యములలో అబ్బాయిలు, ఇల్లు ఈ రెండూ కూడా బహువచనాలు 2, 4 వాక్యాలలో అబ్బాయి, ఇల్లు ఈ రెండు పదాలు ఏకవచనాలు.

ఈ నియమాన్ని వివరంగా పరిశీలిద్దాం. ఆంగ్లంతో సహా ప్రపంచంలోని అనేక ఇతర భాషలలో బహువచనంలోని సంబంధిత పదానికి ఒక పదం మాత్రమే ఉంది. అలాగే హిందీలోకూడా బహువచనంలో సంబంధిత పదానికి ఒక పదం మాత్రమే ఉంటుంది. కానీ ఇది హిందీలో నియమంకాదు. సంస్కృతంలో ఏకవచనం, ద్వంద బహువచం మాత్రమే కాదు. ఇది 15/16 వరకు రూపాలను కలిగి ఉంది. హిందీలో ప్రతి నియమానికి లోబడి ఉంటాయి. చాలా సందర్భాలలో ఉన్నాయి. ఇవన్నీ నియమానికి లోబడి ఉంటాయి. చాలా సందర్భాలలో ఒక పదం ఏకవచనంగానో, బహువచనంగా కానీ ఉంటుంది. ఇటువంటి వ్యవస్థ ఘర్ (ఇల్లు) అనే పదంలో ఎలా ఉదహరించారో గమనించండి.

ఘర్ 'ఇల్లు'

| ధర్మము (విధి) | ఏకవచనము | బహువచనము |
|---|---|---|
| కర్త/విభక్తి | ఘర్ | ఘర్ |
| విభక్తి పూర్వక/వేరొకచోట | ఘర్ | ఘరోన్ |
| సంబోధన/సంబోధనా విభక్తి | ఘర్! | ఘరో! |

లడ్‌కా (అబ్బాయి)

| ధర్మము (విధి) | ఏకవచనము | బహువచనము |
|---|---|---|
| కర్త/విభక్తి | లడ్‌కా | లడ్‌కే |
| విభక్తిపూర్వ/వేరొకచోట | లడ్‌కే | లడ్‌కోన్ |
| సంబోధనా/సంబోధనావిభక్తి | లడ్‌కే! | లడ్‌కో! |

హిందీలో, నామవాచక సూత్రం ప్రకారం, నామవాచకం ఆరు రూపాలను కలిగి ఉంటుంది. ఇవి అన్నీ ఒకే రూపంలాగా కనిపించినా, వివిధ సందర్భాలలో వేరువేరు విధులను కలిగి ఉంటాయి. /లడ్‌కా/ బాలురు ఏకవచనం లేదా, బహువచనం కానీ అయి ఉండవచ్చు. ఈ పదం విభక్తిలో బహువచనం 'నె' ముందు వచ్చి ఏకవచనం అవుతుంది. 'ఘర్' అనుపదం మూడు రూపాలలో ఉంది. ఘర్, ఘరోన్, ఘరో, లడ్‌కా పదం లడ్‌కా, లడ్‌కే, లడ్‌కోన్, లడ్‌కో! అను నాలుగు రూపాలను కలిగి ఉంది. వాడకంలో ఆరు స్థానాలో క్రింది విధంగా కనిపిస్తుంది.

5. లడ్‌కా ఖేల్ రహా హై.

6. లడ్‌కే ఖేల్ రహేహై.

7. లడ్‌కేనే ఖనా ఖాయా.

8. లడ్‌కొంనే ఖానా ఖాయా.

9. ఓ లడ్‌కే! ఇధరా.

10. ఓ లడ్‌కోం, ఇధర్ ఆవో!

'5'వ వాక్యములో లడ్‌కా ఏకవచనము, '6'వ వాక్యములో లడ్‌కే బహువచనము. ఇక్కడ వాక్యం, అంశంగా వ్యవహరిస్తుంది. కాని వాక్యం '7'లో 'లడ్‌కే' ఏకవచనము, ఎందుకనగా, పదము తరువాత 'నే' వస్తుంది. '8'వ వాఖ్యంలో 'లడ్‌కొంనే' బహువచనము, ఇది '7'వ వాక్యము, బహువచనము. '9'వ వాక్యములో "లడ్‌కే" ఏకవచనము సంబోధనా విభక్తిగా ఉంటుంది. వాక్యము '10'లో 'లడ్‌కోం' సంబోధనా విభక్తిలో బహువచనంగా ఉంది.

పద నిర్ధారణ నియమాల ప్రపంచం నుండి ఇంకొక ఉదాహరణను చూద్దాం. హిందీ, ఇంగ్లీషు భాషల్లో నామవాచకాన్ని, విశేషణంగా మార్చటానికి అనేక నియమాలున్నాయి. ఉదాహరణకు ఆంగ్లంలో rain, fun, sun, fish, cloud, etc. ఈ నామవాచకాలకు 'y' చేర్చటం ద్వారా విశేషణాలుగా మార్చవచ్చు funny, sunny, fishy, cloudy etc హిందీ భాష నామమాత్ర పదాల సమూహాల్ని కలిగి ఉంటుంది. అవి ఇ (i) అచ్చు శబ్దంతో విశేషణంగా మారతాయి. ఉదా॥ 'సర్కార్', బజార్', 'బైగన్, 'అపరాధ్' మొదలగున్నవి 'సర్కారీ, బాజారీ, బైంగనీ, అపరాధి' మొదలగున్నవి.

### 1.3.3 వాక్య నిర్మాణం

ఈ క్రింది వాక్యాలను 5 నుండి 10 వాక్యాలతో సరిపోల్చండి.

11. లడ్‌కీ ఖేల్ రహీ థి.

12. లడ్‌కియానె ఖేల్ రహీ థి.

13. లడ్‌కియోనే ఖానా ఖాయా.

14. లడ్‌కియోంనే ఖానా ఖాయా.

15. లడ్‌కే నే లడ్‌కీ కో మారా.

16. లడ్‌కీ నే లడ్‌కే కో మారా.

17. లడ్‌కే నే రోటీ ఖాయి.

18. లడ్‌కీనే రోటీ ఖాయి.

5 నుండి 18 వరకు వాక్యాలను జాగ్రత్తగా పరిశీలిస్తే, వాక్యాల స్థాయి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని తెలుస్తుంది. ఒక వాక్యాన్ని రూపొందించటానికి పదాలను యాదృచ్ఛిక క్రమంలో పెట్టలేము. నిజానికి, భాష పదాల స్థాయికన్నా, వాక్యాలను స్థాయివద్ద నిర్మించబడుతుంది. 5, 6, 9, 10, 11, 12 వాక్యాలను పరిశీలిస్తే హిందీ భాషలో విషయం, క్రియల మధ్య సంబంధం చాలా ప్రముఖమైనది అని స్పష్టపడుతుంది. లింగపరంగా, వ్యక్తి, నామవాచకం పరంగా, క్రియ, మారుతుంది అని గుర్తుంచుకోవచ్చు. ఈ క్రింది వాక్యాలు ఈ విషయాన్ని స్పష్టపరుస్తాయి.

- రామ్ ఖానా ఖాతా హై.
- సీతా ఖానా ఖాతీ హై.
- తు ఖానా ఖాతా హై.
- తుమ్ ఖానా ఖాతే హెూ.
- తుమ్ ఖానా ఖాతీ హెూ.
- ఆప్ ఖానా ఖాతే హై.
- ఆప్ ఖానా ఖాతీ హై.
- మైనే ఖానా ఖాతా హు.
- మైనే ఖానా ఖాతీహు.
- హామ్ ఖానా ఖాతే హై.
- హామ్ ఖానా ఖాతీ హై.

పై వాక్యాలు మీకు హిందీ భాషలో అంశానికి, క్రియకు మధ్య ఉన్న సంక్లిష్ట సంబంధంపై సమగ్ర అవగాహనను ఇస్తాయి.

తిరిగి మనము 5 నుండి 18 వాక్యాలను పరిశీలిద్దాము. వాక్యాలు 7, 8, 13, 14, 15, 16, 17, 18 మరియు, వాక్యాలు 5,6,9, 1011, 12 వాక్యాల మధ్య క్రియ విషయాల మధ్య సారూప్యతను చూద్దాం. 7, 8 వాక్యాలలో వస్తువు ప్రకారం క్రియ మార్పు చెందింది. ఇదే విధంగా 17, 18

నోట్స్

వాక్యాలలోను జరిగింది. 7, 8 వాక్యాలలో వస్తువు, క్రియ రెండూ పుంలింగ స్వరూపాలికి చెందినది. వాక్యాలు 17, 18 లో వస్తువు, క్రియా రెండూకూడా స్త్రీలింగ స్వరూపానికి చెందినవి. అయితే, క్రియకు పురుషలింగమా లేక స్త్రీ లింగ స్వరూపానికి విషయంతో పట్టింపులేదు. 13, 14, వాక్యాలలో వస్తువు స్త్రీలింగం వాక్యాలు. 15, 16లో క్రియ ఎలా పని చేస్తుందో చూద్దాం. ఈ రెండు వాక్యాల్లో విషయాలైన 'నె', 'కొ' లు పదాన్ని అనుసరిస్తాయి. ఇలాంటి సందర్భాలలో క్రియ ఎల్లప్పుడు తటస్థంగా ఉంటుంది. అనగా 'వహ్ భాగా' లో ఉన్నట్లు 'అతడు'ను తృతీయ పురుషగా వాడుతాము.

## 1.3.4 ఉపన్యాస నిర్మాణం

ధ్వని వ్యవస్థ, పదనిర్మాణం, వాక్యనిర్మాణ వ్యవస్థలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా ఉంటాయి. అదేవిధంగా సాంఘీక నిబంధనలకు అనుగుణంగా ఉంటాయి. ఉదాహరణకు, ఒక సంభాషణలో మూడవ వ్యక్తిగా మాట్లాడకూడదనే ప్రాథమిక నియమం ఉంది. కొన్ని సార్లు జాగ్రత్తగా వినకపోవడం వల్ల భావ ప్రసారంలో తప్పులు జరుగుతాయి. కొన్నిసార్లు శ్రోతలు ఉపన్యాసం మధ్యలో విన్న విషయాలకు ఉపన్యాసం ఆఖరిలో విన్న విషయానికి పొంతన లేక కలత చెందుతారు. సరైన కోణంలో విషయాన్ని అర్థం చేసుకోవడానికి భాష ముఖ్యం. ఉదాహరణకు హిందీలో పదాలైన 'ఇస్‌లియే, ఉస్‌నే, పర్, ఔర్, క్యోంకి, మొదలగు పదాలు భావప్రసరణను అర్థం చేసుకోవడంలో ముఖ్యమైనవి. ఉదాహరణకు, ఒక వ్యక్తి మాటల్లో "ముఝే ఇస్‌లియే దర్‌హోగ క్యోంకి రస్తేమే ట్రాఫిక్ బహుత్ థీ" అనగా, "రోడ్డు మీద ట్రాఫిక్ ఎక్కువగా ఉండడం వల్ల నాకు ఆలస్యం అయ్యింది". ఈ వాక్యంలో 'ఇస్‌లియే' అన్నపదం తీసేస్తే వాక్యం అర్థవంతంగా ఉండదు. వాక్యాన్ని అర్థం చేసుకోవడానికి అర్థవంతమైన పదాలను ఒక సరైన పద్ధతిలో ఉపయోగించాల్సి ఉంటుంది. పదాల వరుస క్రమం మారిందంటే వాక్యం అర్థం మారిపోతుంది, అర్థవంతంగా ఉండదు.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 2**

1. హిందీ భాషలో నామవాచకం ఎన్ని రూపాల్లో ఉంటుంది.

   (1) ఐదు (2) మూడు (3) రెండు (4) ఆరు

2. ఒక పదము మూడు హల్లులతో మొదలైన –
   - మొదటి హల్లు /s/ మాత్రమే
   - రెండవ హల్లు /p/, /t/ లేక /k/ మాత్రమే
   - మూడవ హల్లు /y/, /r/ లేక (/v/) మాత్రమే

   మీ సమాధానాన్ని సమర్థించుకోవడానికి ఉదాహరణలు ఇవ్వండి.

3. రామ్ ఖానా ఖాతా హై

   సీతా ఖానా ఖాతీ హై

నోట్స్

పై రెండు వాక్యాలను ఉదాహరణగా తీసుకుని విషయానికి, క్రియకు మధ్యగల సంబంధాన్ని తెలపండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 1.4 ప్రామాణిక భాష

భాష ప్రామాణీకరణ కొన్ని దశలను అనుసరిస్తుంది. మొదటిదశగా, ఆ భాష లేదా ఆ సమాజంలో ఉపయోగించే అనేక ఇతర భాషల నుండి ప్రామాణిక భాష ఎంపిక చేయబడుతుంది. ఈ భాషకు ఆ సమాజంలో ఒక హోదా ఉంటుంది. బ్రహ్మణ సమాజంలో 'సంస్కృతం' ప్రామాణిక భాషగా ఉపయోగించబడింది. అరబ్బులు పరిపాలించినపుడు, 'అరబిక్' ప్రామాణిక భాషగా ఉండేది. ఇరానియన్లు పరిపాలించినపుడు 'పర్షియన్' ప్రామాణిక భాషగా ఉండేది. బ్రిటీష్ పాలన వచ్చినపుడు, ఆ సమయంలో భారతదేశంలో ఉనికిలో ఉన్న అన్ని వందల భాషలను మించి ఆంగ్లభాష ప్రామాణికంగా మారింది. ఇప్పుడు హిందీ, ఇంగ్లీషు రెండు భాషలు ప్రామాణిక భాషగా, అధికారిక భాషగా చలామణిలో ఉన్నాయి. ఇంగ్లీషు గురించి మాట్లాడం ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులో ఉన్న ఇంగ్లీషు ప్రామాణికమైనది లేదా ఆక్స్‌ఫర్డ్ లేదా కేంబ్రిడ్జ్‌లో మాట్లాడే భాష ఇంగ్లీషు భాష ప్రామాణికమైనది. హిందీ భాష గురించి మాట్లాడితే, 'ఖాడీ బోలీ', 'బ్రజ్' లేదా 'అవధి' రకాలు మాత్రమే హిందీలో మాండలికాలు. మూడవ దశలో, భాషానియమాలపై రాసిన వ్యాకరణం, వివిధ నిఘంటువులు రూపొందించబడతాయి. ప్రామాణిక భాషగా పిలవబడే భాషపై అనేక చర్చలు, నిర్మాణాత్మక, విశ్లేషణాత్మక పుస్తకాలు రాయబడ్డాయి. ఈ ప్రామాణిక భాష విద్యాభాషగా, పత్రికాభాషగా, పరిపాలనా, న్యాయవ్యవస్థ, మీడియా, అధికార భాషగా మారుతుంది. ఈ భాష పాఠ్యపుస్తకాలలో రాయబడి, వ్యాప్తి చెందుతుంది. నాల్గవదశలో, సాహిత్యం, సంగీతం, సినిమా రంగాలలో అభివృద్ధి చెందటానికి అవకాశాలను పొందుతుంది.

భాషా ప్రామాణీకరణ ప్రక్రియ చాలా వరకు సామాజిక దోపిడీకి సంబంధించినది. ప్రామాణిక భాషగా ఎంచుకున్న భాషకు ఆ ప్రాంతంలో రాజకీయ శక్తి, ఏకీకృతశక్తి కలిగి ఇతర అవసరమైన అధికారాలు కలిగి ఉంటుంది.

**మీ ప్రగతి పరీక్షించండి - 3**

1. ప్రామాణిక భాష తరచుగా ఒక సామాజిక వర్గానికి చెందినదై ............. కలిగి ఉంటుంది.

2. ప్రామాణీకీకరణ ప్రక్రియకు సాంఘీక దోపిడికి గల సంబంధం ఏమిటి?

..........................................................................................

..........................................................................................

.......................................................................................................

3. భాష మార్పుచెందే లక్షణం గలది. కాబట్టి భాషను ప్రామాణికం చేయడం ఎంతవరకూ సాధ్యపడుతుంది? మీ కారణాలను తెలుపండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 1.5 భాషా మానసిక అంశాలు

మానవుని మనస్సులో/మెదడులో భాష సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుంది. తలపై గాయం తగిలినపుడు భాష అసమతుల్య ఫలితాలను మనం గమనించవచ్చు. కొన్ని సార్లు తలకు గాయం తగిలిన వ్యక్తి భాషను అర్థం చేసుకునే సామర్థ్యాన్ని, మాట్లాడే సామర్థ్యాన్ని కోల్పోతాడు. కొన్ని సార్లు సరైన పదాలను ఉపయోగించలేడు. మరికొన్ని సార్లు, వాక్యనిర్మాణాన్ని సరిగ్గా చేయలేరు.

గమనించదగ్గ రెండవ విషయం ఏమిటంటే, ప్రతి శిశువు విశ్వవ్యాప్త వ్యాకరణంతో జన్మించింది. ప్రతి భాషలో మాట్లాడటం, నడపటం, కూర్చోవటం, నిద్ర వంటివి భాషలో చిత్రీకరించి ఉంటాయి. ప్రతిభాషకూ నామవాచకాలు, క్రియలు, విశ్లేషణాలు, విరామ చిహ్నాలు, విషయం, మొదలైనవి ఉన్నాయి. వీటి సహాయంతో శిశువుకు రెండు లేదా మూడు సంవత్సరాలు వచ్చేసరికి తన సమాజంలో ఉపయోగించే భాషను మాట్లాడడు. ఈ విషయాన్ని 1.4 నందు (ప్రతిదశలో శిశువు భాషను సముపార్జించటాన్ని గురించి చర్చించాము. మీరు సార్వత్రిక వ్యాకరణ భావనను అంగీకరించక పోయినా శిశువు 3/4 వంతు భాషను తనంతట తానే నేర్చుకుంటాడు. వీరి భాషలో సాధారణ వ్యాకరణ దోషాలు, పదదోషాలు లేకుండటం మీరు గమనించవచ్చు. పిల్లలు భాష నందు తప్పు చేస్తే పెద్దలు ఆ తప్పులను వెంటనే సరిదిద్దడం గమనించవచ్చు. చిన్న వయస్సులో పిల్లలు 'స్కూటర్'ను 'కుటెర్'గా 'గరం'ను 'గారమ్'గా ఉచ్చరిస్తుంటారు. వాక్యనిర్మాణ స్థాయి వద్ద పిల్లలు సంక్లిష్ట వాక్యాలను ఉపయోగించటంలో కష్టపడుతుంటారు. హిందీలో పిల్లలు 'ఆజ్ ముజే స్కూల్ జానాహై'కి బదులుగా 'కూల్ జానా' అని పలుకుతుంటారు.

సంక్షిప్తంగా చెప్పాలంటే పిల్లలు విశ్వజనీన వ్యాకరణంతో జన్మిస్తారు. భాషా సముపార్జన సంసిద్ధత వీరికి చిన్న వయస్సులోనే పరిసరాల ద్వారా వస్తుంది. ఒకరి వద్ద నేర్చుకోకుండా సహజంగానే వీరికి భాషవస్తుంది. ఈ భాషా సముపార్జన ప్రయాణం పాఠశాలలో అడుగుపెట్టడంతో కొనసాగుతుంది.

**మీ ప్రగతిని పరీక్షించండి - 4**

1. (ఎ) శిశువులలో ......... భాషా సముపార్జనా సామర్థ్యం కలిగి ఉంటుంది.

(బి) ప్రతి శిశువు ........... భాషా సామర్థ్యంతో జన్మిస్తాడు.

నోట్స్

2. మెదడులోని ఏ భాగం దెబ్బతినటం ద్వారా భాషా రుగ్మత కలగుతుంది?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

3. శిశువులు మాట్లాడే సామర్థ్యంతో జన్మిస్తారు. కానీ, శిశువును ఒక అడవిలో వదిలిపెట్టిన ఆ శిశువు మాట్లాడగలడా? మాట్లాడలేకపోతే, భాషను సముపార్జించటంలో జన్మతహ భాషా సముపార్జన సామర్థ్యంకాక ఏది ముఖ్య పాత్రను పోషిస్తుంది?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

4. సహజ భాషా సముపార్జనకు, బోధన ద్వారా భాష నేర్చుకోవడం మధ్య భేదాన్ని తెలపండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 1.6 భాష సామాజిక అంశాలు

మనము భాష - సమాజము గురించి ముందుగా చర్చించుకున్నాము. పిల్లలు భాషను సముపార్జించేటపుడు సరైన రూపంలో నేర్చుకుంటారు. పిల్లలు సందర్భాన్నిబట్టి, స్థలాన్నిబట్టి సమయానుకూలంగా వ్యక్తులతో ఎలా మాట్లాడాలో త్వరగా నేర్చుకుంటారు. దీని ద్వారా వివిధ భాషా రూపాలను, వివిధ శైలులను ఉపయోగించటం నేర్చుకుంటారు.

శిశువుకు సార్వజనీన వ్యాకరణం ఉన్నప్పటికీ, శిశువు తాను పరిసరాలలో విన్న భాషను నేర్చుకుంటాడు. నిజానికి మనం ఎంపిక చేసుకున్న పదాలు సందర్భం, కాలం, వ్యక్తులు, వంటి అంశాలపై ఆధారపడి ఉంటాయి. మీరు తండ్రితో పాఠశాల గురించి మాట్లాడరు, అదే విధంగా తల్లితో ఆహారం గురించి మాట్లాడతారు. మీ స్నేహితులతోను, ఉపాధ్యాయులతోను ఒకే భాషను ఉపయోగించరు. సామాజిక తేడాలు,స్థిరీకరణలవల్ల ప్రజలు ఒకే భాషలో వివిధ శైలులను ఉపయోగిస్తారు. ప్రతి 15 నుండి 20 కిలోమీటర్ల దూరంలో భాషా మార్పులు ఉంటాయి. ఒక్కోసారి మనం ఉపయోగించే పదాలు, వాక్యాలు మనం నివశించే ప్రదేశాన్ని బహిర్గతం చేస్తాయి. మీరు ఉపయోగించి చిన్న 'హలో' అనే పదం మీరు ఏ కుటుంబానికి చెందినవారు, మీ స్నేహితులు ఎవరు మొదలగు విషయాలను తెలియజేస్తుంది.

ఢిల్లీలో కొంత మంది ప్రజలు 'మజ్జా' అని అంటారు, మరికొంత మంది 'మాజా' అంటారు. కొంత మంది 'జాఫర్' అంటారు మరికొంతమంది 'జఫర్' అంటారు. ఒకరు మాట్లాడే విధానాన్ని బట్టి అతను విద్యావంతుడా, కాదా అనీ, ధనికుడా, పేదవాడా, అతనిది కొత్త ఢిల్లీనా, పాత ఢిల్లీనా అని చెప్పగలము. మీరు పాఠశాలను 'స్కూలౌ' అని పిలుస్తున్నారా లేక 'సుకూల్' అని పిలుస్తున్నారా అనే విషయంపై కూడా చాలా భేదంకనిపిస్తుంది. ఈ విధంగా భాషా గుర్తింపు అనేది సామాజిక గుర్తింపునకు సంబంధించినది.

తరువాత భాగంలో భారతదేశంలో బహుభాష పాత్ర గురించి చర్చిద్దాము. ఒక వ్యక్తి ఒక భాషను పలువిధాలుగా సమాజంలోని వివిధ వ్యక్తులతో మాట్లాడుతుంటాడు. కాలేజికి వెళ్ళే అమ్మాయి ఇంట్లో మరాఠీ మాట్లాడుతుంది. బయట స్నేహితులతో హిందీలోను, కాలేజిలో ఇంగ్లీష్‌లో మాట్లాడ్డం భారతదేశంలో చాలా సహజము. అదేవిధంగా ప్రార్థన చేసేటపుడు ఇంట్లోను, దేవాలయంలోను సంస్కృతాన్ని ఉపయోగిస్తుంది. ఈ రకమైన భాషా ప్రవర్తన బహుభాషలను ఉపయోగించే దేశాలలో ఎక్కువగా ఉపయోగించబడుతుంది. బహుభాషా దేశ ప్రజలు ఒక్కో ప్రదేశంలో భాషను ఒక్కోలాగా ఉపయోగిస్తూ ఉంటారు. అమెరికాలో రోడ్డు మీద మాట్లాడే ఇంగ్లీషు, విశ్వవిద్యాలయాల్లో అకడమిక్ రంగాల్లో మాట్లాడే ఇంగ్లీషు కంటే భిన్నంగా ఉంటుంది.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 5**

1. ప్రతి 15 నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఈ క్రింది భాషా రంగాలలో మార్పు జరుగుతుంది?

   (1) వాక్య నిర్మాణ స్థాయిలో

   (2) పద స్థాయిలో

   (3) ధ్వని నిర్మాణ స్థాయిలో

   (4) ప్రసార స్థాయిలో

## 1.7 భాష - సాహిత్యం

ఇతరుల ప్రసంగాలను విని అర్థం చేసుకోవటానికి, చదివి అర్థం చేసుకోవడానికి, ఏ శైలిలో నైనా భాష ఒకే రూపాన్ని కలిగి ఉంటుంది. కానీ, సాహిత్యం ద్వారా వచ్చిన భాషా శైలి ఆకర్షణీయంగా ఉంటుంది. ఒక పద్యము, కవిత, కథ, నాటకం మొదలైన వాటిల్లో ఉపయోగించి భాషను విశ్లేషించటం ఒక భాషావేత్తకు సవాలుగా ఉంటుంది. ధ్వని, పదనిర్మాణం, వాక్యనిర్మాణం, ఉపయోగించడం వంటి శైలులను విశ్లేషించడం ద్వారా వివిధ రూపాలలో సాహిత్యం ఎలా ఉందో తెలుసుకోవటానికి, సాహిత్య భాషకు, సాధారణ భాషకుగల తేడాను గుర్తించటానికి ఉపయోగపడుతుంది. ఈ క్రింది గద్యాన్ని సరళమైన గద్యంలోకి మార్చటానికి ప్రయత్నించండి.

నోట్స్

'కరత్ కరత్ అభ్యాస్‌కి జద్‌మతి హీతొ సుజాన్'

పై గద్యంలో పదాల అమరిక క్లిష్టంగా ఉందని మనం గమనించవచ్చు. అనుకరణ, ప్రశంసలు, పర్యాయపదాలు, పేరడీ సాహిత్యాలలో సాధారణ భాష, సాహిత్య భాష మధ్య తేడాలను గమనించవచ్చు.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 6**

1. ఏదైనా ఒక పద్యాన్ని తీసుకొని దాన్ని సరళమైన గద్యంగా చెప్పండి. ఏ రకమైన తేడాలను మీరు గుర్తించారో రాయండి.

.............................................................................................

.............................................................................................

.............................................................................................

2. రూపకాలంకారానికి, ఉపమాలంకారానికి మధ్య తేడా ఏమిటి?

.............................................................................................

.............................................................................................

.............................................................................................

3. హిందీలో 'ఘర్ - ఘర్', 'ఘర్ - వర్' అని అనవచ్చు. కానీ ఇంగ్లీషులో అనలేము. ఘర్ - ఘర్, ఘర్ - వర్ మధ్య వ్యక్తీకరణంలో తేడాలు ఏమిటి?

.............................................................................................

.............................................................................................

.............................................................................................

## 1.8 భాషా నైపుణ్యత

మనము ఒక వ్యక్తి భాషలో పూర్తిగా నైపుణ్యత కలవాడు అని చెప్పగలమా? ఈ ప్రశ్నలో రెండు అంశాలున్నాయి. ఒకటి 4 సంవత్సరాల పిల్లవాడు తన భాషలో ప్రాథమిక వ్యాకరణం, పదజాలం పదాలలో శబ్దాలను ఉపయోగించేతీరు, పదాలను వాక్యాలుగా మార్చేతీరుని తెలుసకుని ఉంటాడు. మరోవైపు మనము ఎప్పటికి ఒక భాషలో పూర్తి నైపుణ్యతను సాధించలేము. భాషలో ఎప్పుడూ కొత్త పదాలు, వ్యక్తీకరణలు వచ్చి చేరుతుంటాయి. ఈ సందర్భంలో ఇచ్చిన భాషలోని సందర్భాన్ని స్వభావాన్ని అర్థం చేసుకోవటం ముఖ్యం విస్తృతార్థంలో చెప్పాలంటే భాష మాట్లాడే సందర్భాలు అధికారిక లేక అనధికారికంగా ఉంటాయి. అనధికారికంగా అనగా మన కుటుంబం స్నేహితులు, ఇరుగుపొరుగు

నోట్స్

వారితో సాధారణంగా పిల్లలు భాష నేర్చుకుంటుంటారు. ఈ సందర్భంలో అరుదుగా తల్లిదండ్రులు, బంధువుల జోక్యం ఉంటుంది. తల్లిదండ్రులు తమ పిల్లలు చేసే భాషా దోషాలను ప్రేమతో ఆనందంతో పరిష్కరిస్తుంటారు. పిల్లలు భాషలోని సంక్లిష్టతను సులువగా నేర్చుకుంటారు. అధికారికంగా భాషను పొందే సందర్భంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు, నూతన బోధనా పద్ధతులు, ఉపకరణాలు, రేడియో, టి.వి, సి.డి ప్లేయర్, భాషా ప్రయోగశాల మొదలైనవి సహాయపడతాయి. ఇప్పటికీ పిల్లలు భాషను నేర్చుకోవటంలో విఫలమవుతున్నారంటే దానికి కారణం వారు చిన్న వయసులోనే అనేక భాషలకు బహిర్గతమవడం వల్ల వీరు ఈ భాషలన్నింటినీ ఎటువంటి సహాయము లేకుండా నేర్చుకోగలరు. ఈ విషయంపై మనము 3వ భాగం నందు చర్చిద్దాము.

భాషానైపుణ్యాన్ని ఏవిధంగా అంచనా వేయాలి? అనే సమస్య మనకు ఇప్పటికీ ఉంది. విడిగా L S R W(శ్ర, భా, ప, లే) నైపుణ్యాలను భాషా నైపుణ్యాలుగా కొలుస్తున్నాము కొన్ని నైపుణ్యాలనే కాక భాషా నైపుణ్యాన్ని మొత్తం పనితీరుతో మాత్రమే అంచనా వేయగలము. ఉదాహరణకు ఒక వైద్యుడిని ఏదైనా అత్యవసర సమస్య కోసం ఫోన్ చేస్తే మీరు మీ సమస్యని వైద్యుడికి వివరిస్తారు. అతని ప్రతిస్పందనని గుర్తించి అతను చెప్పిన ఔషదాలను రాసుకుంటారు, మీరు రాసుకున్న ఔషదాల పేర్లను తరిగి వైద్యునికి వినిపించి సరిచూసుకుంటారు. ఈ ప్రక్రియ అంతా కూడా భాషా అవగాహనతో సాధ్యపడుతుంది. ఈ విషయాన్ని గురించి 10వ భాగంలో చర్చిద్దాము.

పిల్లలు పాఠశాలకు రావటానికి ముందే స్వంత భాషలో నైపుణ్యాన్ని కలిగి ఉంటారు. ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థ విద్యార్థుల ఈ అపారమైన శక్తిని గుర్తించటం ఎంతైనా అసరం.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి – 7**

1. ఈ క్రింది వాటిలో పాఠశాల అధికారిక వాతావరణంలో ఏది లేదు.

   (ఎ) ఉపాధ్యాయులు (బి) పుస్తకాలు

   (సి) భాషా ప్రయోగశాల (డి) గృహ పర్యావరణసంరక్షణ

2. భాషా నైపుణ్యాన్ని ఎలా అంచనా వేస్తారు?

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

3. ఒక పిల్లవాడు తన గృహ భాషలో నైపుణ్యాన్ని ఎలా సంపాదిస్తాడు?

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

## 1.9 సారాంశము

- భాష కేవలం వ్యాకరణం, నిఘంటువుల జతకాదు ఇది ఒక సమాచార సాధనం కంటె చాలా ఎక్కువ
- మానవులకు భాష ఒక నిర్మాణాత్మక సాధనము భాష వ్యక్తికి గుర్తింపునిస్తుంది.
- భాష సమాజంలోని సభ్యుల మధ్య సంబంధాన్ని నిర్వచిస్తుంది. సాంఘీక ఆధిపత్యాన్ని సూచిస్తుంది.
- ప్రపంచంలోని ఏ ప్రాంతంలోనైనా ఒక శిశువు 4 సంవత్సరాలు నిండేసరికి భాషావేత్త అవుతుంది. తన భాషలో ప్రాథమిక పదజాలాన్ని వాక్య నిర్మాణాన్ని సరిగ్గా ఉపయోగిస్తుంది.
- ప్రతి భాషకు తమ స్వంత వ్యాకరణం శబ్ద నియమాలు, పదాలు, వాక్యాలు, సంభాషణలు ఉంటాయి.
- భాష నిరంతరం మారుతుంటుంది. తల్లిదండ్రుల భాష కన్నా ముని మనువళ్ళ భాష భిన్నంగా ఉంటుంది.
- ప్రతి భాషకు సొంత వ్యాకరణం ఉంటుంది. ప్రతి భాషలో అచ్చులు, హల్లులు, నామవాచకాలు, క్రియలు, విశేషణాలు ఉంటాయి. ధ్వనులను యాదృచ్ఛికంగా కలపకూడదు. ధ్వనుల కలయికకు నియమాలు ఉన్నాయి. అదేవిధంగా పదాలను యాదృచ్ఛికంగా కలపలేము.
- భాషా ప్రక్రియ, భాషా సాధారణీకరణ ప్రక్రియలు దగ్గరి సంబంధాన్ని కలిగి ఉంటాయి.
- శిశువులందరి సార్వజనీక వ్యాకరణం కలిగి ఉంటారు. ఏ అధికారిక సూచనలు లేకుండానే తమ చుట్టూ ఉండే భాషను నేర్చుకుంటారు. వారికి కేవలం సంరక్షణతో కూడిన భాషా వాతావరణం మరికొంత ఉంటే చాలు
- ఒక శిశువు భాషాపరమైన నైపుణ్యాన్ని సంపాదించటమేకాదు. వివిధ సందర్భాలలో తగిన భాషను ప్రసరణ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.
- సాహిత్య భాష, నిత్య వ్యవహార భాష కంటే భిన్నంగా ఉంటుంది.
- భాషా నైపుణ్యాన్ని అంచనా వేయటం అనగా 'L.S.R.W'లను అంచనావేయటం కాక అంతకంటే సంపూర్ణంగా ఉండాలి.

## 1.10 సంప్రదింపు గ్రంథాలు


- Agnihotri, R. K. (2007). Hindi: An Essential Grammar. London: Routledge.
- Aitchison, J. (1979). The Articulate Mammal: An Introduction to Psycholinguistics. London: Hutchinson & Co.

- Aitchison, J. (2003). Teach Yourself Linguistics. London: Hodder & Stoughton Ltd.
- Pinker, S. (1994). The Language Instinct. London: Allen Lane.
- Srivastava, R.N. (1983). Bhashaashaashtra ke suutradhaar. Delhi: National Publishing House.
- Vandyopadhyay, P. and Agnihotri, R.K. (2000). Bhaashaa: bahubhaashitaa aur hindii. Delhi: Shilalekh.
- Yule, G. (2006). The Sudy of Langauge. Delhi: Cambridge University Press.


## 1.11 భాగాంతపు అభ్యాసం

1. భాష, సమాజం ఒక దానిపై ఒకటి ప్రభావాన్ని చూపుతాయా? మీ సమాధానాన్ని వివరించండి.
2. బహు భాషాతత్వం గురించి మీరు ఏమి అర్థంచేసుకున్నారు? మీరు ద్విభాషావేత్తలా/ బహుభాషావేత్తలా?
3. ధ్వనులు, పదాలు, వాక్యాలపై భాషా నియమాలను వివరించండి.
4. హిందీ భాషలో మీరు నామవాచకాలకు (2)ని జోడిస్తే అవి విశేషణాలుగా మారుతాయి. ఉదాహరణకు 'సర్‌కార్', సర్‌కారీ; అపరాధ్, అపరాధీ. ఇలా మరికొన్ని నామవాచకాల నుండి విశేషణాలను గుర్తించండి.
5. భాషా ప్రామాణీకరణ ప్రక్రియలలోని దశలను వివరించండి.
6. భాష వ్యక్తి, స్థలం, అంశంపై ఎలా మార్పు చెందుతుంది. మీ సమాధానాన్ని ఉదాహరణలతో వివరించండి.
7. సాహిత్య భాష, నిత్య వ్యవహార భాషలోని తేడాలను వివరించండి.
8. భాషా సముపార్జనలో పరిసరాల పాత్రను వివరించండి.

**కృత్యము**

- పాఠశాలలో ఉపయోగించే భాష పిల్లలు వారి ఇంట్లో ఉపయోగించే భాష కంటే భిన్నంగా ఉండటం వల్ల పిల్లలు కొన్ని సమస్యలను ఎదుర్కొంటుంటారు. ఇలాంటి సమస్యలను కొన్నింటిని పరిశీలించి ఒక జాబితాను తయారుచేయండి.
- తమ పరిసరాల్లో మాట్లాడుతున్న భాషలో పిల్లలకు బోధన చేసిన ఒకే రకమైన సమస్యలు ఎదుర్కొంటారు? పాఠశాలలో పరిశీలించి రాయండి.
- మీరు నాలుగు సంవత్సరాల శిశువుతో సంభాషిస్తూ ఆ సంభాషణను రికార్డు చేయండి, ఆ శిశువుకు వ్యాకరణం ఎలా తెలుసో గుర్తించండి.

నోట్స్

# భాగం -2 : భారతీయ భాషలు

**నిర్మాణం**


2.0 పరిచయం

2.1 అభ్యసన లక్ష్యాలు

2.2 భారతదేశంలో భాషా వైవిధ్యం

    2.2.1 భారతదేశ భాషావైవిధ్యంయొక్క చిత్రం

    2.2.2 భారతదేశ భాషా కుటుంబాలు, ఒక భాషాప్రాంతంగా భారతదేశం

2.3 భాషల గురించి భారత రాజ్యాంగం ఏమి చెబుతోంది?

2.4 భారతదేశంలో భాషల వర్గాలు

    2.4.1 గుర్తింపు పొందిన భాషలు

    2.4.2 ప్రాంతీయ భాషలు, మాతృభాషలు

    2.4.3 శాస్త్రీయ భాషలు

    2.4.4 భాష, మాండలికాల మధ్య వ్యత్యాసం ఉందా?

2.5 భారతదేశంలో 'హిందీ' స్థాయి

2.6 భారతదేశంలో 'ఆంగ్లం' స్థాయి

2.7 భారతదేశంలో భాషా విద్యా విధానం

    వివిధ కమిటీలు, కమీషన్ల నియమాలు

    త్రిభాషా సూత్రం

    జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం - 2005

2.8 సారాంశం

2.9 సంప్రదింపు గ్రంథాలు

2.10 భాగాంత అభ్యాసం


## 2.0 పరిచయం

మీరు ఈ పాటను వినే ఉంటారు.

ఆంగ్లంలో అంటారు "ఐ లవ్ యు"

గుజరాతీలో అంటారు "తానే ప్రేమ్ కరూ ఛున్"

బెంగాలీలో అంటారు "అమి తుమకే భాల్ బస్తీయు"

ఇంకా, పంజాబీలో అంటారు "తేరె బిన్ మర్ జవాన్, మి తెనూ ప్యార్ కరేనా, తేరే జయతు నామో లబ్‌నా"

ఈ రకమైన పాటలు భారతదేశంలోని భాషా వైవిధ్యాల యొక్క అభివ్యక్తి, ఏకకాలంలో, ఒకే ప్రదేశంలో అనేక భాషలు వాడడం అనేక సందర్భాలలో గమనించే ఉంటారు. ఢిల్లీలో తెలుగు కుటుంబంలో పెళ్ళవుతోందనుకోండి. అక్కడ హిందీ, ఉర్దూ, దఖ్ని, తెలుగు, ఆంగ్లం, సంస్కృతం ఒకే సందర్భంలో ఇవన్నీ వాడవచ్చు.

భారతదేశంలో ఎన్ని భాషలు మాట్లాడతారు? కనీసం 15-20 పేర్లు మీకు గుర్తుకురావచ్చు. అయితే, ఇది చాలా చిన్న సంఖ్య. ఈ జాబితా చాలా పొడవైనది, అనేక చిన్న జాబితాలు దానిలో కలిగుండొచ్చు. వాస్తవానికి, ప్రపంచంలో 5000 భాషలున్నాయనీ వాటిలో మూడింట ఒక వంతు భారతదేశంలో మాట్లాడుతున్నారని నమ్ముతున్నారు. అందువల్ల, సుమారు 1600 భాషలు భారతదేశంలో మాట్లాడతారు. ఈ భాగంలో మన బహుభాషా వారసత్వం గురించి మరింత నేర్చుకుందాం.

20వ శతాబ్దం వరకూ భాషా వైవిధ్యాన్ని ఒక సమస్యగా పరిగణించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అనేక ప్రయత్నాలు చేశారు. అయితే, గత కొద్ది సంవత్సరాలుగా ఈ భాషా వైవిధ్యాన్ని ఒక వారసత్వంగా పరిగణించి సమాజ, భాషాభివృద్ధికి ఈ వారసత్వాన్ని వినియోగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సమస్యను మరింత వివరంగా చర్చిద్దాము. భారతదేశంలో భాషా విద్యావిధానం, భాషకు సంబంధించిన వివిధ రాజ్యాంగ నియమాల గురించి కూడా చర్చిద్దాము.

భారతదేశం బహుభాషా దేశం అయినా, రెండు భాషలు - హిందీ, ఆంగ్లం, ఈ ప్రాంతంలో ఒక ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయి. కాబట్టి, చారిత్రిక, ప్రస్తుత దృక్పథం నుండి ఈ భాషల స్థానాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

## 2.1 అభ్యసన లక్ష్యాలు

ఈ భాగం చదివిన తర్వాత మీరు ఈ క్రిందివి చేయగలరు.

- భారతదేశంలో భాషా వైవిధ్యం, గొప్పదనాన్ని అవగాహనచేసుకోవడం
- భారతదేశం భాషా వైవిధ్యాన్ని విశ్లేషించగలరు
- భారతదేశాన్ని ఒక భాషా ప్రాంతంగా చూడడం
- వివిధ వర్గాల భాషలు - గుర్తింపు పొందిన భాషలు, మాతృభాషలు, శాస్త్రీయ భాషలు,

మాండలికాలు, మొ॥నవి తెలుస్తాయి.

- భాషపై వివిధ విద్యా విధానాలు తీసుకున్న నిర్ణయాలు అర్థం చేసుకుంటారు.
- ఆంగ్ల, హిందీ భాషల చారిత్రక, ప్రస్తుత హోదాను అర్థం చేసుకుంటారు.

## 2.2 భాషా వైవిధ్యం

### 2.2.1 భారతదేశ భాషా వైవిధ్యం యొక్క చిత్రం

'భిన్నత్వంలో ఏకత్వం' అనే పదబంధాన్ని అనేకమార్లు మీరు వినుంటారు. భారతదేశానికి ఇది సరైన ఆలోచన. భారతదేశంలో వివిధ రకాలైన వైవిధ్యం కనిపిస్తుంది, ఉదాహరణకి – ఆహారపు అలవాట్లు, వస్త్రాలంకరణ, మత పరమైన, అలవాట్లు మొదలైనవి. ప్రపంచంలో అనేక ప్రాంతాలలో కూడా సాధారణంగా ఈరకమైన వైవిధ్యం కనిపిస్తుంది. అయితే, భారతదేశంలో కనిపించే భాషా వైవిధ్యం ప్రపంచంలో వేరెక్కడా కనిపించదు.

భారతదేశంలో నాలుగు విభిన్న భాషా కుటుంబాలకి చెందిన 1600కు పైగా భాషలు మాట్లాడతారు. ఈ భాషా వైవిధ్యం కారణంగా భారతదేశాన్ని ఒక విభాషా దేశంగా పిలుస్తారు. నిజానికి, భారతదేశ స్వభావానికి బహుభాషత్వం ఒక అంతర్భాగంగా చెప్పవచ్చు. 1961 భారతదేశ భాషా జనాభా లెక్కల ఆధారంగా బహు భాషత్వం సమగ్ర చిత్రణ తెలుస్తోంది. ఈ జనాభా లెక్కలలో 1652 మాతృభాషలు, 193 భాషల్లోకి వర్గీకరించబడ్డాయి. భారతదేశంలో బహుభాషాత్వం అనేక కోణాలు కలిగియుంది. మన రాజ్యాంగం 8వ షెడ్యూలులో 22 భాషలను పేర్కొనడం మన బహుభాషాత్వానికి ఒక కోణం. ఇవి భారతదేశ భాషల్లో ప్రధానమైనవిగా ఉన్నాయి. మన స్వాతంత్ర్యం నాటికి ఈ షెడ్యూల్‌లో 14 భాషలు మాత్రమే ఉన్నాయి. ప్రజలు తమ భాషలకు ఆపాదించిన ప్రాముఖ్యత, బహుభాషాత్వానికి నిదర్శనమే 14 నుంచి 22కు పెరగడం – మన వార్తా పత్రికలు, చలన చిత్రాలు, పుస్తకాలు, టెలివిజన్, రేడియో, పాఠశాలలు, కార్యాలయాలు న్యాయస్థానాలు, మొదలైనచోట్ల వివిధ భాషలను ఉపయోగిస్తున్నారు. అదేవిధంగా, భారతీయ బహుభాషాత్వానికి అనేక కోణాలున్నాయి.

కొంతమంది ప్రజలు 'ఏక భాషాత్వం" (Monolingualism)ను ఒక రకమైన కళాకృతిగా భావించి, బహుభాషాత్వం ఒక సమస్యగా వెనుకబడిన తనానికి ఒక చిహ్నంగా భావిస్తున్నారు. అయినప్పటికి, రెండింటా – ఒక వ్యక్తి, ఒక సమాజ స్థాయిలో, భారతదేశంలో బహుభాషాత్వం ఒక సమస్య కాదు. నిజానికి, మనకి ఇదొక వనరు, మన సాంస్కృతిక సంపదకు వ్యక్తీకరణ మార్గం. బహు భాషాత్వం కూడా ఒక వనరు ఎందుకంటే, ఒకటి కంటే ఎక్కువ భాషలు తెలిసినవారు కేవలం భాషా నైపుణ్యం కలిగిన వారేకాక సమాజంపై వారి అభిప్రాయాలు సునితంగా సహనంగా ఉంటాయి." బహుభాషాత్వానికి భాషా నైపుణ్యం, విద్యా సంబంధ సాధన, సంజ్ఞానాత్మక వెసులుబాటు (flexibility), సామాజిక సహనంతో దగ్గిర సంబంధం ఉంది" (అగ్నిహోత్రి, 2007, పే.4)

భారతదేశంలో బహు భాషాత్వం ఒక సమస్య కాదు. అది భారతదేశ బలం. భారతదేశ సమాజం, వ్యక్తులూ, జాతీయ అంతర్జాతీయ భాషలను ఆదరించటం, ఇచ్చిపుచ్చుకునే స్వభావాన్ని కలిగి ఉంటారు. భోజ్‌పురి మాతృభాషగా గల ఒక బాలుడు, అతని స్నేహితులతో హిందీ లేదా భోజ్‌పురితో మాట్లాడవచ్చు, అతను కాలేజిలో హిందీ లేదా ఇంగ్లీషులో, అతని కార్యాలయంలో ఇంగ్లీషులో మాట్లాడుతుండటం పెద్ద ఆశ్చర్యమేమీ కాదు. ఇంకా కొన్ని పరిస్థితులలో రెండు లేదా ఎక్కువ భాషలు మాట్లాడటం ఆశ్చర్యంకాదు. ఈ ప్రక్రియలో భాష మరింత ఆధునికతను సంతరించుకుంటుంది. (అగ్నిహోత్రి పే. 36).

“భారతీయ భాసలు విభిన్నంగా కనిపిస్తున్నప్పటికి ప్రతివారు ఇతరుల నుండి వివిధ సారూప్యతలను పంచుకుంటారు.” అని సుబ్బారావు గారు అన్నారు. పాశ్చాత్య దేశాలు ప్రధానంగా ఏక భాషను ఉపయోగిస్తాయి. ఒకే ప్రాంతంలో పలు భాషలను మాట్లాడినపుడు అది అవగాహనా సమస్యలకు దారి తీస్తుందని. పలువురు ప్రాశ్చాత్య శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. (అనగా ప్రజలు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి కష్టమవుతుంది). నిజానికి అలాంటి సమస్య ఎప్పుడు తలెత్తలేదు. భారతదేశంలోని ప్రతి విద్యావంతుడికి తన మాతృభాషతో పాటు కనీసం ఒకటి లేదా రెండు భాషలలో ప్రావీణ్యం ఉంటుంది. అతని నిత్య జీవితంలోని పనులను ఈ భాషలలో చేసుకోగలడు. ఈ భాషా అవరోధాలను ముంబయి, ఢిల్లీ, కలకత్తా వంటి నగరాలలో మనకు ఎదురు కాదు. ఒక కార్మికుడికి, వ్యాపారవేత్తకు, ఆఫీసునందలి గుమస్తాకు కానీ వారి పని సజావుగా జరగటానికి భాష అడ్డం కాదు. (సుబ్బారావు, 2000, పేజీ . 41)

ఈ రెండు అంశాల నుండి మనకు భాషా వైవిధ్యం ఒక సమస్య కాదని స్పష్టంగా తెలుస్తుంది. ఇది మన వెనకబాటు తనము కాదు. మన భాషా సంపదకు రుజువు.

ఏ దేశంలోనైనా ఏక భాష కానీ, బహు భాషాత్వం ఉన్నా, ఆ భాషలో వైవిధానం కోసం సంస్కృతి, వైఖరులు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వివిధ ఖండాల నుంచి వచ్చిన ప్రజలు అమెరికాలో స్థిరపడటంతో అమెరికా ఉనికిలోకి వచ్చింది. అయినప్పటికీ ఇప్పటికి అమెరికా ఏక భాషా దేశంగా ఉంది. అమెరికా రాజ్యాంగం ఇంగ్లీషు తెలిసిన వ్యక్తిని మాత్రమే అమెరికా పౌరుడిగా అంగీకరిస్తుంది. ఆ దేశంలో పిల్లలు ఇంగ్లీషు తప్ప వేరే భాష నేర్చుకునే సౌకర్యం లేదు. ఈ కారణంగా అమెరికా పౌరులలోని మూడవ తరం వారికి వారి మాతృభాష తెలియదు. అయితే భారతదేశంలో పరిస్థితి అమెరికా కంటే భిన్నంగా ఉంది. భారతదేశ విభజన తరువాత సింధీ మాట్లాడే వారు భారతదేశంలో స్థిరపడ్డారు. 2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 2,535,485 మంది సింధీ మాట్లాడేవారున్నారు. అదే విధంగా 77,305 మంది భారత పౌరులు టిబెటన్ భాషను మాట్లాడుతారు. 10,504 మంది పర్షియన్ 51,728 మంది అరబిక్ మాట్లాడుతారు. పాండిచ్చేరిలో నివశిస్తున్న రెండువేల ఐదువందలు తొంభై మంది మొదలగు భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారు. వీరిలో చాలామంది కనీసం 2 భాషలను మాట్లాడుతున్నారని గమనించవచ్చు. (సిన్హా, 2000 పే. 64)

నోట్స్

ఇదే సమయంలో భారతదేశంలో మరికొన్ని భాషలు అంతరించే దశలో ఉన్నాయని మనం మర్చిపోకూడదు. గిరిజన భాషలు మాట్లాడే ప్రజలు చాలా తగ్గిపోతున్నారు. ఉదాహరణకు పాండిచ్చేరిలో ఒక గిరిజన భాషను మాట్లాడే ప్రజలు 100 కన్నా తక్కువగా ఉన్నారు. వివిధ భాషా వక్తల సంఖ్య 2001-2010 మధ్య చాలా తగ్గిపోయింది.

భాషా వైవిధ్యం, నాణ్యత కలిగుండడమనే అంశాలు, మన వైఖరులు, భాషలో వైవిధ్యాన్ని ప్రభావవంతం చేస్తాయనేవి మనం గమనించవచ్చు. భాషా వైవిధ్యం పట్ల మనకు సరైన వైఖరులుంటే, పరిసరాలలో మాట్లాడే భాషలన్నింటిని పెంపొందించుకునేందుకు దోహదం చేస్తాము. లేకపోతే, మన సొంత భాషకాక ఇతర భాషల పట్ల ఆలోచనలో ఒర్వలేకపోవడం, విశాలదృక్పథం లేకపోవడం వలన ఘర్షణలు, అనంగీకారానికి దారితీస్తాయి.

భారతదేశంలో వివిధ కాలాలలో, వివిధ ప్రాంతాలలో భాషా వైవిధ్యం పట్ల అనుకూల, ప్రతికూల వైఖరుల ఉదాహరణలు కనిపిస్తాయి. ఉదాహరణకు, నాగా సమూహంలో 21 ఉప కులాలున్నాయి, సుమారు అన్నే భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నారు. ఆ సమూహంలో ఒక ఉపసమూహంలోని ప్రజలు ఆ ఉప సమూహం వారితో వారి మాతృభాషలోనే మాట్లాడతారు. ఒక ఉప సమూహంలోని ప్రజలు వేరొక ఉప సమూహం వారితో మాట్లాడవలసివస్తే, నాగామీస్ భాషను ఉపయోగిస్తారు. తమ సమూహం బయట వారితో మాట్లాడవలసివస్తే (అంటే నాగాలాండ్, మణిపూర్ బయటి ప్రజలు) హిందీ లేదా ఇంగ్లీషులో మాట్లాడతారు. ఇది నాగా ప్రజల అనుకూల వైఖరికి వారు బహుభాషాపరులు కావడానికి దోహదపడింది. మరొక ప్రక్క, గోవాలో నివసిస్తున్నవారు, మరాఠీ, కొంకణి భాషలపై ఘర్షణ పడుతుంటారు. అదేవిధంగా, కర్నాటక రాష్ట్రంలో బెల్గాంలో నివసిస్తున్నవారు, కన్నడ, మరాఠీ భాషలపై వాగ్వివాదం చేస్తుంటారు (సిన్హా, 2000, పే. 65-6) ముగింపులో, భారదేశం ఎంతో భాషా వైవిధ్యాన్ని కలిగుంది, ఈ వైవిధ్యం ఒక సమస్య కాదు. ఒక ముఖ్యమైన వనరుగా మనం భావించాలి. ఈ వనరుని పెంపొందించుకోవాలనుకుంటే మనం భాషా వైవిధ్యం పట్ల విశాల వైఖరులను ఏర్పరుచుకోవాలి లేకపోతే సంకోచ ఆలోచన నష్టం కలిగిస్తుంది. కాబట్టి, అన్ని భాషలపట్ల మనం ఆరోగ్యకరమైన, అనుకూల వైఖరులు కలిగుండాలి.

## 2.2.2 భారతదేశ భాషా కుటుంబాలు, ఒక భాషా ప్రాతంగా భారతదేశం

భారతదేశంలో వైవిధ్యమైన భాషలున్నాయని మనం తెలుసుకున్నాం. వీటిలో కొన్ని భాషలకు సాధారణ లక్షణాలు, సాధారణ గుర్తింపు ఉంది కానీ, వేరే వాటికి ఇవి లేవు.సాధారణంగా, ఒకే లక్షణాలు కలిగున్న భాషలు ఒక నిర్దిష్టమైన భాషా కుటుంబానికి చెందినవి.

భారతదేశం భాషా వైవిధ్యం దృష్ట్యా ఒక ప్రత్యేకతను కలిగుండుటయేకాక భారతదేశంలోనున్న వివిధ భాషా కుటుంబాల వలన కూడా ప్రత్యేకమైంది. భారతదేశంలో నాలుగు భాషా కుటుంబాలున్నాయి:

1. ఇండో ఆర్యన్

2. ద్రవిడియన్

3. టిబెటో - బర్మన్

4. ఆస్ట్రో - ఆసియన్ / ముండా

ఈ భాషా కుటుంబాలలోని కొన్ని ప్రముఖ భాషలు ఈ క్రిందనివ్వబడ్డాయి.

ఇండో ఆర్యన్ : హింది, ఉర్దూ, బెంగాలి, అస్సామి, సంస్కృతం, పంజాబి, గుజరాతి, మరాఠి, కొంకణి, నెపాలి, ఒరియా, కశ్మీరి, మొ॥.

ద్రవిడియన్ : తమిళం, తెలుగు, కన్నడ, మళయాళం, కురుఖ్, మొ॥.

టిబెటో-బర్మన్ : మణిపురి, అంగామి, బోడో, గారో, త్రిపురి, టాంగ్సా, మిడో.

ముండా: ముండా, ముండారి, హొ, సంతాలి, సవర, మొ॥.

భారతదేశంలోనున్న వివిధ భాషా కుటుంబాలు, భాషా వైవిధ్యమున్నా, భారతదేశం ఒక భాషా ప్రాంతం అనేది ముఖ్యమైనదిగా గుర్తించాలి. దీనిని అర్థం చేసుకోవాలంటే, వేల సంవత్సరాలుగా ఈ నాలుగు కుటుంబాలకు చెందిన భాషలు మాట్లాడేవారు కలిసుంటున్నారనే విషయాన్ని ప్రశంసించాలి. ఒకరి నుంచి ఇంకొకరు భాషలు చాలా పుచ్చుకున్నారు. దీని పర్యవసానంగా, కొంతకాలానికి ఈ భాషలలో వివిధ రకాల నిర్మాణంలో పోలికలు వచ్చాయి. భారతీయ భాషల గురించి మాట్లాడుతూ కె.వి.సుబ్బారావు ఇలా అన్నారు - "వేల సంవత్సరాల నుంచి వివిధ భాషా కుటుంబాల వారు మాట్లాడడం వలన, ఒకరి భాషను మరొకరు ప్రభావితం చేయడం, తెచ్చుకోవడం జరుగుతుంది. ఈ ఇచ్చిపుచ్చుకోవడం క్రొత్త భాషా లక్షణాలకు దారితీస్తుంది." కొన్ని ఉదాహరణలు ఈ క్రింద నీయబడ్డాయి.

**1.** **ప్రతిధ్వని పదాలు :** భారతీయ భాషలన్నింటిలో ఇటువంటి పదాలు కనిపిస్తాయి. రెండవ పదం విడిగా వాడితే దానికర్థం లేదు, అది ఒక "అదనపు" పదం, కానీ మొదటి పదం ధ్వనినే కలిగుంటుంది. ఉదా: హరరొాకు, హిందీలో "కాయ్-వాయ్". రెండవ పదం "వాయ్"కి సొంతంగా హిందీలో ఏమీ అర్థం లేదు, కానీ, 'టీ'తో పాటు తినే ఆహారం అని ఈ సందర్భంలో సూచిస్తుంది.

| హింది | ఒరియా | తెలుగు |
|---|---|---|
| ఖానా - వానా | భాగో-ఫాగో | దుల్లి-గిల్లి |
| పాని-వాని | కొబులై - ఫాబులై | బాఘ్-వాఘ్ |
| కాయ్-వాయ్ | కావల్-వావల్ | అని-గిని |

**2.** **పునరావృత పదాలు:** నామవాచకాలు, విశేషణలు, క్రియా విశేషణ మొ॥వి భారత భాషల్లో పునరావృతం వలన కొత్త పదాలు ఏర్పడతాయి. నామవాచకాలు పునరావృతమైనపుడు, పదం అర్థానికి అదే పదం జోడించబడుతుంది. ఉదాహరణకు, హిందీలో "ఘర్-ఘర్" అంటే "ప్రతి ఇల్లూ" అని అర్థం

**నామవాచకాలు**

| | | |
|---|---|---|
| హిందీ | తెలుగు | ఒరియా |
| ఘర్-ఘర్ | ఇల్లు-ఇల్లు | ఘౌర-దౌరె |
| పన్నా-పన్నా | పేజీ - పేజీ | ప్రిషా-ప్రిషా |

**విశేషణలు**

| | | |
|---|---|---|
| ధీరే - ధీరే | నెమ్మది-నెమ్మదిగా | ధీరె-ధీరె |
| ఆహిస్తా-ఆహిస్తా | మెల్ల-మెల్లగా | ఆస్తే-ఆస్తే |

**సర్వనామాలు**

| | | |
|---|---|---|
| అప్నా-అప్నా | తన-తన | నిజౌ-నిజౌ |

3. అన్ని భారతీయ భాషలకు ఉత్తర స్థానం, అంటే, నామవాచకం తర్వాత పదాలు వస్తాయి. కాబట్టి, ఆంగ్లంలో " లో " టేబుల్‌కి ముందు వస్తుంది. అదే హిందీలో "మేజ్ పర్" అంటాము. ఇంకొన్ని ఉదాహరణలు:

   హిందీ : రామ్ కా ఘర్ మే

   తమిళం : రామ్‌క్కు....

   ముండారి : హేరా రే

4. శబ్ద స్థాయిలో : 'ట' వర్గములాంటి అంటే ట, ఠ, డ, ఢ మొ॥ శబ్దాలు చాలా భారతీయ భాషల్లో ఉన్నాయి. ఆంగ్లంలో 'కింగ్' అనే పదాంతంలో కనిపించే నాసికా శబ్దంతో పదం మొదలుకాదు.

   పైనిచ్చిన భాషల పట్టికలో, హిందీ, ఉర్దూ విడిగాపేర్కొన్నా రెండు భాషలుగా గుర్తిస్తారు. అవి వేర్వేరు లిపి కలిగున్నాయి: మిందీకి 'దేవనాగరి', ఉర్దూకు పర్షో-అరబిక్ లిపి, కానీ, ఒకే నిర్మాణం కలిగి, భారతదేశం విభజినకు పూర్వం నుంచీ 'హిందుస్తానీ' పేరుతో పిలువబడుతున్నాయి.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 1**

1. భారతదేశంలో ఎన్ని భాషా కుటుంబాలున్నాయి?

   ఎ) మూడు　　బి) నాలుగు

   సి) ఐదు　　డి) ఆరు

2. వివిధ భాషా కుటుంబాల మధ్య, ఇచ్చిపుచ్చుకోవడం వలన, భారతీయ భాషలలో వచ్చిన భాషా లక్షణాలు ఉదాహరణలు ఇవ్వండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

3. కొంత కాలం క్రితం, మహారాష్ట్రలో ఒక రాజకీయ వర్గానికి చెందిన వారు మరాఠీ భాష మాట్లాడనివారికి కొట్టారు. ఈ సంఘటన భాషా వైవిధ్యం పట్ల ఏ రకమైన వైఖరిని సూచిస్తుంది? మన భాషా సంపదకు అటువంటి వైఖరి ప్రమాదకరమా? మీ అభిప్రాయాలను తెలపండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

4. హిందుస్థానీ, హిందీ, ఉర్దూపై మీ అభిప్రాయాలను తెలపండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 2.3 భాషల గురించి భారత రాజ్యాంగం ఏమి చెబుతోంది?

దేశంలో 'భాషను' ఒక ముఖ్యమైన అంశంగా పరిగణించి, మన భారత రాజ్యాంగ నిర్మాతలు విస్తృత చర్చల ద్వారా రాజ్యాంగంలోని 175 భాగంలో ఈ క్రింది భాషా సంబంధ నియమాలను పేర్కొన్నారు.

భాతదేశం బహుభాషా చిత్రాన్ని దృష్టిలో ఉంచుకొని, రాజ్యాంగ నిర్మాతలు ఒకే భాష, రెండు భాషలకు కాక అనేక భారతీయ భాషలకు స్థానం కల్పించారు. రాజ్యాంగం 343 అధికరణ ప్రకారం, దేవనాగరి లిపిలోన్ను హిందీని భారతదేశ అధికార భాషగా, ఆంగ్ల సహ అధికారిక భాషైంది. ముందుగా, ఆంగ్లానికి 15 సంవత్సరాలు ఈ హెూదానిచ్చారు. 1963లో అధికారిక భాషా చట్టం క్రింద ఆ హెూదాను శాశ్వతమన్నారు 345వ అధికరణ ద్వారా అధికార భాష హిందీలో రాష్ట్రాలు తమ దగ్గర మాట్లాడే ఒకటి అంతకంటే ఎక్కువ భాషలను న్యాయపరంగా దత్తత తీసుకోవచ్చును. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, హర్యాణ, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లి రాష్ట్రాలు హిందీని అధికారిక భాషగా ప్రకటించుకున్నాయి. పంజాబ్ రాష్ట్రంలో పంజాబీ, మహారాష్ట్రలో మరాఠీ, గుజరాత్‌లో గుజరాతీ, హిందీ అధికారిక భాషలు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, ఒరిస్సా, అస్సాం, పశ్చిమబెంగాల్

రాష్ట్రాల్లో తమిళం, తెలుగు, కన్నడ, మళయాళం, ఒరియా, అస్సామీస్, బెంగాలీని ఆయా రాష్ట్రాలు అధికారిక భాషలుగా ప్రకటించుకున్నారు. సిక్కిం రాష్ట్రం నెపాలీ, లేప్చ, భుటియ అధికారిక భాషలుగా పేర్కొంది. నాగాలాండ్ ఆంగ్ల భాషను అధికారిక భాషగా ప్రకటించింది. అరుణాచల్‌ప్రదేశ్, మిజోరాం, మేఘాలయ రాష్ట్రాలు వేటినీ అధికారిక భాషలుగా ప్రకటించలేదు. ప్రభుత్వ పనులకు ఆంగ్లాన్ని వాడతారు. కేంద్ర పాలిత ప్రాంతాలు - ఛండీగఢ్, అండమాన్ - నికోబార్ దీవులు, డామన్-దయులలో, కేంద్ర అధికారిక భాషలను వాడతారు. పుదుచ్చేరిలో అధికారిక భాష తమిళం.

జాతీయ భాష అనేది మరోక ముఖ్యమైన సమస్య. భారత దేశంలో జాతీయ భాష హిందీ అని చాలామంది అనుకుంటారు. అయితే, భారత రాజ్యాంగంలో జాతీయ భాష ప్రస్తావన లేదనే ముఖ్య విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. అదే విధంగా, 351వ అధికరణ కేంద్రం హిందీని ప్రోత్సహించాలనికానీ, వ్యక్తీకరణ మధ్యమంగా పెంపొందించాలని కానీ పేర్కొనలేదు.

**మీ అభ్యసనను పరీక్షించండి - 2**

1. భాషకు సంబంధించిన అంశాలు రాజ్యాంగంలో ఏ భాగంలో పొందుపరచారు?

   (ఎ) 17 (బి) 18 (సి) 19 (డి) 20

2. ఆంగ్ల భాషకు ఏ చట్టం ద్వారా సహ అధికారిక భాష హోదా లభించింది?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 2.4 భారతదేశంలో భాషల వర్గాలు

### 2.4.1 గుర్తింపు పొందిన భాషలు

భారత రాజ్యాంగం 8వ అధికరణలో పేర్కొన్న భాషలను 'గుర్తింపు పొందిన' భాషలుగా పేర్కొన్నారు. 1950 లో ఈ అధికరణలో 14 భాషలను పేర్కొన్నారు. ఈ భాషలు - అస్సామీస్, బెంగాలీ, గుజరాతీ, హిందీ, కన్నడ, కశ్మీరీ, మళయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, సంస్కృతం, తమిళం, తెలుగు, ఉర్దూ, 1967లో 21వ రాజ్యాంగ సవరణలో సింధీని ఆ పట్టికలో చేర్చారు. అదేవిధంగా, 1992లో 71వ రాజ్యాంగ సవరణ ద్వారా కొంకణి, మణిపురి, నేపాలీ భాషలను చేర్చారు. 2003లో 92వ సవరణ ద్వారా బోడో, సంధాలి, మైథిలి, డోగ్రి భాషలు చేర్చారు. ఈ విధంగా, రాజ్యాంగంలో గుర్తింపు పొందిన భాషలుగా మొత్తం 22 భాషలు ప్రస్తుతమున్నాయి. ఇంకా, అధికారణలో తమ భాషలను చేర్చడానికి అనేక రాష్ట్రాలు కృషి చేస్తున్నాయి. "అధికరణలో ఒక భాషను చేర్చితే, దాని పేరు, హోదా మారతాయి. ఆధునిక భారతీయ భాషగా లేదా షెడ్యూల్ భాషగా గుర్తింపు వస్తుంది (మల్లికార్జున్, 2004).

నోట్స్

## 2.4.2 ప్రాంతీయ భాషలు, మాతృ భాషలు

భారతీయ భాషలను ప్రాంతీయ భాషలుగా, మాతృభాషలుగా కూడా వర్గీకరించవచ్చును. 2001 జనాభా లెక్కల్లో మొత్తం 100 ప్రాంతీయ భాషలను గుర్తించారు. వీటితోచాలా భాషలు తమలో మాతృభాషలు, మాండలికాలు కలిగున్నాయి. కాబట్టి ఒక ప్రాంతీయ భాషలో అనేక మాతృభాషలు ఉండొచ్చు. 1961 లో భాషా జనాభా లెక్కల్లో 1652 మాతృభాషలను గుర్తించారు. 'మాతృభాష' పదం సాధారణంగా ఇంట్లో మాట్లాడే భాషను సూచిస్తుంది. 2001 జనాభా లెక్కల్లో, జనాభా గణనశాఖ 'మాతృభాష'ను ఈ క్రింది విధంగా నిర్వచించింది.

"బాల్యంలో ఒక వ్యక్తితో తల్లి మాట్లాడే భాషను మాతృభాషగా పేర్కొనవచ్చును. తల్లి లేని పక్షంలో, ఇంట్లో మాట్లాడే భాష మాతృభాష అవుతుంది. ఇంకా అనుమానం ఉంటే, ఇంట్లో ఎక్కువగా మాట్లాడే భాష మాతృభాష" (మల్లికార్జున్, పేజి. 8)

ఒకే కుటుంబంలోనున్న ఇద్దరు వ్యక్తులకు వేర్వేరు మాతృభాషలు ఉండొచ్చును. ఉదాహరణకు, భార్యాభర్తలు వేర్వేరు సమూహాలకు, ప్రాంతాలకు చెందిన వారైతే ఇలా కావచ్చు. మరొక ముఖ్య విషయం ఏమిటంటే, ఒక పిల్లవానికి ఒకటి కంటే ఎక్కువ మాతృభాషలుండొచ్చును, ఒకటికంటే ఎక్కువ భాషలు సమానంగా ఇంట్లో మాట్లాడితే.

## 2.4.3 శాస్త్రీయ భాషలు

శాస్త్రీయ భాషలంటే సుదీర్ఘ చరిత్ర కలిగి, అధ్యయనానికి వ్యాకరణం అంశంగానున్న, ఎంతో సాహిత్యం రచించి అందుబాటులోనున్నవి.

ఒక భాష శాస్త్రీయ భాషగా ప్రకటించడానికి భారత ప్రభుత్వం ఈ క్రింది ప్రమణాలను నిర్దేశించింది.

1. 1500 నుంచి 2000 సంవత్సరాల పురాతన రచనా సాహిత్యం, చరిత్ర కలిగిన భాష
2. కొంత పురాతన సాహిత్యం / పురాణాలు ఆ భాషలో లిఖించబడి, ఈ భాష మాట్లాడేవారు. ఆ సాహిత్యాన్ని / పురాణాలను ఒక అమూల్యమైన వనరుగా భావించడం.
3. ఆ భాషా సొంత సాహిత్య సంప్రదాయాలు కలిగి, ఇతర భాషా సమూహాల నుంచి తెచ్చుకున్నవి కాదు.

2004లో తమిళం, 2005లో సంస్కృతం, 2008లో కన్నడ, తెలుగు భాషలను శాస్త్రీయ భాషలుగా ప్రకటించారు.

## 2.4.4 భాష మండలికాల మధ్య వ్యత్యాసం ఉందా?

సాధారణంగా 'భాషలు', 'మాండలికాలు' వేర్వేరుగా ప్రజలు పరిగణిస్తుంటారు. అందుకు అనేక కారణాలను పేర్కొంటారు – భాషలు ఎంతోమంది ప్రజలు మాట్లాడతారు, మాండలికాలు కొద్దిమంది

మాత్రమే మాట్లాడతారు; భాషలకు సాహిత్యం ఉంటుంది, మాండలికాలకుండదు; భాషలకు లిపి ఉంటుంది, మాండలికాలకు ఉండదు, మొదలైనవి.

అయితే, ఈ కారణాలనీ నిజంగా అసత్యాలు. భాషా పరంగా, భాషకూ, మాండలికానికీ మధ్య వ్యత్యాసం లేదు. భాషలకు, మాండలికాలకు రెంటికీ వ్యాకరణముంటుంది, అంటే, అవి నియమాలకు కట్టుబడి ఉంటాయి. హిందీ, ఆంగ్లం, సంస్కృతం, మాండలికాలుగా పిలువబడుతున్న అవధి, మైథిలి, బ్రజ్ భాషలలో ఎంతో సాహిత్యం రచనలు చేశారు. లిపి అంశం కూడా సరైనది కాదు, ఎందుకంటే ఏ భాషనైనా ప్రపంచంలో ఏ లిపిలోనైనా రాయవచ్చును.

ఉదాహరణకు – దేవనగరిలో, రోమన్ లిపిలో హిందీ పదాలను రాయచ్చు. కాబట్టి, లిపి, సాహిత్యం, వ్యాకరణం ఆధారంగా భాష, మాండలికాల మధ్య వ్యత్యాసాన్ని చూపించలేమన్నది స్పష్టమౌతోంది. దేనిని 'భాష'గా పిలుస్తున్నారు, దేనిని 'మాండలిక' మంటున్నారనేది ఒక సాంఘిక, రాజకీయ ప్రశ్న. రమాకాంత్ అగ్నిహోత్రి పేర్కొన్నట్లు, "శక్తివంతమైన, ధనిక ప్రజలు మాట్లాడే దానిని 'భాష'గా పిలుస్తున్నారు. ఈ భాషకు వ్యాకరణం, నిఘంటువులు రచిస్తారు. ఈ భాషలో సాహిత్యం రచిస్తారు. పాఠశాలల్లో ఈ భాషా మాధ్యమన్నే వాడతారు. అందువలన దీనిని ప్రామాణిక భాషగా గుర్తిస్తారు. ఈ ప్రామాణిక భాషను పోలిక భాషలను మాండలికాలుగా గుర్తిస్తారు. శక్తి కేంద్రం మార్పుతో భాషాస్థితి కూడా మారుతుంది. కనోడ్ రాజకీయ శక్తి కేంద్రంగా ఉన్నపుడు, 'అప్రభ్రంశ' భాషలో సాహిత్యం వచ్చింది. ఖడి జోలీ, బ్రజ్, అవధి మాండలికాలైనాయి. అదేవిధంగా, బజో రాజకీయ శక్తి కేంద్రంగా ఉన్నపుడు, సాహిత్య భాష బ్రజ్ ఢిల్లీ మీరట్‌లలో మాట్లాడే ఖడిబోలీ, భాష మాండలికమైంది. ఢిల్లీ, మీరట్ శక్తి కేంద్రాలుగా మారినపుడు, బ్రజ్, అవధి మొదలైనవి హిందీకి మాండలికాలుగా మారాయి."

కాబట్టి, దేనిని 'భాష'గా పిలుస్తారు, దేనిని 'మాండలిక' మంటారు అనేది భాషకూ, శక్తికీ మధ్యనున్న సంబంధాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యమైన సమస్య, ఎందుకంటే, అదే నిర్వచిస్తుంది.

**మీ అవగాహన పరీక్షించండి – 3**

1. ఇప్పటి రాజ్యాంగం 8వ అధికరణలో పేర్కొన్న భాషలు ఎన్ని?

   (ఎ) 14 (బి) 18 (సి) 20 (డి) 22

2. "మాతృభాష" అర్థం ఏమిటి?

   ..................................................................................................

   ..................................................................................................

   ..................................................................................................

3. శాస్త్రీయ భాషలో వర్గీకరించడానికి అవసరమైన నిబంధనలు ఏవి?

........................................................................................................

........................................................................................................

........................................................................................................

4. 'భాష'కు, 'మాండలికా'నికి తేడా ఉందా?

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 2.5 భారతదేశంలో హిందీ స్థాయి

భారతదేశం లేదా 'హింద్'లో మాట్లాడే భాష 'హిందీ' దాని పురాతన పేర్లు 'హిందుమ', 'హింద్వి' అనే ప్రాముఖ్యతను కలిగినవి.

హిందీ: హింది మాండలికాల ప్రభావం లేని హిందీ రూపం. సంస్కృతం, అరబిక్, ఫార్సీ పదాలను ఏ మాత్రం కలిగుండదు.

ఖడిబోలీ: ఈనాడు శాస్త్రీయ హిందీగా పరిగణస్తున్న హిందీ రూపం. బ్రజ్, రెక్తాలకు భిన్నంగా, సాధారణ ప్రజలు మాట్లాడే భాష, ప్రతి దినం వాడే భాష, ఈ భాషలో సాహిత్యం రాయడం సాధ్యపడింది.

నగ్రి హిందీ: సాహిత్యాన్ని రచించడానికి ఈ హిందీ రూపాన్ని వాడారు.

హిందుస్తానీ: హిందీ, ఉర్దూ రెండూ ఈ హిందీ రూపంలో భాగాలు. ఈ రెండు భాషల మిశ్రమం, హిందీ, ఉర్దూ పదాలను వాడుతారు.

ప్రామాణిక భాష : అనేక మాట్లాడే మాండలికాలలో, సంఘంలో ధనిక వర్గాలు, విద్యావంతులు మాట్లాడితే, దానికి ప్రామాణిక భాష స్థాయి లభిస్తుంది. "ప్రామాణిక భాష ఇతర భాషలకంటే స్వచ్ఛమైనది కాదు. భాషా స్థాయిలో, అన్ని భాషలూ సమంగా వ్యవస్థీకృతం కావు. కానీ అవును, సంఘ స్థాయిలో అవి సమానం కాదు" (అగ్నిహోత్రి 2007 పేజీ 3). మూడు ముఖ్య కేంద్రాలు – మీరట్, ఢిల్లీ, ఆగ్రా రకాలపై ఆధారపడి ప్రామాణిక హిందీ రూపొందింది.

నోట్స్

## హిందీ మాండలికాల వర్గీకరణ

- తూర్పు ప్రాంతం → తూర్పు హిందీ
  - అవధి
  - బంఘేలి
  - ఛత్తీస్ ఘుడి
- బిహారీ హిందీ
  - భోజ్‌పురి
  - మఘ
  - మైథిలి
- పశ్చిమ హిందీ
  - ఆకార బహుల
    - కౌర్బి
    - హరియాణ్వి
    - దఖ్ఖని
  - ఒకార్ బహుల
    - బ్రజ్
    - బుందేలి
    - కనౌజి
- రాజస్థానీ హిందీ
  - మార్వారి
  - జైపూరి
  - మేవటి
  - మాల్వి
- పహారి
  - కుమాయుని
  - గర్వాలి

క్రితం చెప్పిన వాటితో ఇచ్చిన వాటితో పమారీ, నిమారి, హరోటి, ధూధారి, అహిరటి కూడా హిందీ మాండలికాలు. హిందీ భాష, దాని మాండలికాలు – అవధి, బ్రజ్, మైథిలి, రాజస్థానీ, భోజ్‌పురి, మొ॥లైన వాటి గురించి ఇక్కడ ప్రస్తావిస్తాం. ఒక విషయం గుర్తుంచుకోవాలి – ఈ 'మాండలికాలు' ఒకప్పుడు భాష లేదా కలిగినవేనని.

ఖడిబోలీ ప్రాధాన్యత సంతరించుకున్నపుడు, రాజకీయ, ఆర్థిక కారణాల వలన, ఈ భాషలు తమ స్వతంత్ర ఉనికిని కోల్పోయి, హిందీకి మాండలికాలు అయినాయి "సాంఘిక పునర్నిమాణ ప్రక్రియలో ఆర్థిక రాజకీయ, సాంస్కృతిక కారణాల వలన, ఒక మాండలికానికి ఇతరుల కంటే





ప్రాధాన్యత లభిస్తుంది. పర్యావసానంగా, ఈ 'మాండలికాన్ని' ఇతర మాండలికం మాట్లాడేవారు కూడా మాట్లాడ్డం మొదటపెట్టి, ప్రసార మాధ్యమం కూడా అవుతుంది. ప్రామాణిక ప్రసార మాధ్యమంగా గుర్తించబడిన మాండలికంతో ఇతర మాండలికాలు మాట్లాడేవారు కూడా సాంఘిక గుర్తింపు పొందుతారు. ఈ రోజుల్లో, ప్రామాణిక హిందీకి పర్యాయపదంగా ఖడీ బోలీ భాష స్థాయిని సంపాదించుకుంది, కానీ, బ్రజ్, అవధి, భోజ్‌పురి మొదలైనవి కేవలం మాండలికాలుగా ఉన్నాయి." అని డా॥ రవీంద్రనాథ్ శ్రీవాత్సవ రాసారు. ఇక్కడినుండీ మనం హిందీ గురించి మాట్లాడినపుడు, బ్రజ్, అవధి, భోజ్‌పురి, రాజస్థానీ, మొదలైన వానిని మాండలికాలుగా పరిగణించి, భాష – మాండికాల మధ్య వ్యత్యాసం గురించి ఇంతక్రితం మాట్లాడిన విషయం మనసులో పెట్టుకోవడం చాలా ముఖ్యం.

## సాహిత్య భాషగా హిందీ

బ్రజ్, మైథిలి, అవధి – మూడు ప్రముఖ భాషలలో గొప్ప సామిత్యం ఉంది, దానిని హిందీ వారసత్వంలో భాగంగానే భావిస్తుంటారు. 20వ శతాబ్ది ప్రారంభం వరకూ బ్రజ్‌లో చాలా సాహిత్యం రాసారు. ఇప్పటికి చాలా పెద్ద భౌగోళిక ప్రాంతంలో ఈ భాషను మాట్లాడతారు. సూరదాస్, మీరాబాయి, కేశవదా, రహీం రస్కన్, బిహారి, దేవ్, ధానంద్, సేనాపతి, భూషణ్, పద్మాకర్, రత్నాకర్ వంటి కవులు మధ్యయుగ కాలంలో భాషనూ, సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు.

అవధికి చెందిన విరివిగా రచించిన కవులు జయ్‌సి, తులసిదాస్. అవధిలో జయ్‌సి రచించిన 'పద్మావత్' ఒక సాహిత్య గ్రంథం. రామచరిత మానస్, కవితావళి, గీతావళి, వినయపత్రిక, మొ॥లైన మొత్తం 12 ప్రఖ్యాత రచనలను తులసీదాస్ చేశాడు. వినయపత్రిక, కవితావళి బ్రజ్‌లో ఉన్నాయి. బ్రజ్, అవధి రెండింటిలో సమ నియంత్రణతో తులసీదాస్ రాసాడు.

కబీర్, దాదు, రెడాన్, గురునానక్ వంటి సూఫి కవులు సూఫి సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు.

ఆధునిక కాలంలో, భారతేందుకు, మహావీర్ ప్రసాద్ ద్వివేది, బాల కృష్ణ భట్, ప్రసాద్, పంత్, నిరాల, మహాదేవి, అగ్యయ్, రఘువీర్ సహాయ్, మొదలైన రచయితలు మిందీ సాహిత్యానికి కొత్త ఆకారాన్ని ఇచ్చారు, శక్తిని నింపారు. వీరు పద్యాలు, కథలు, నాటకాలు, చరిత్రక సంఘటనలు, విమర్శలు, జీవితగాథలు, యాత్రాచిత్రాలు, వ్యాసాలు, దినచర్యలు, నివేదికలు హిందీ అభివృద్ధికి చాలా దోమదపడినాయి.

హిందీ నిలదొక్కుకోడానికి వార్తాపత్రికలు, పత్రికలు అచ్చువేయడం కూడా దోహదపడింది. 1826 లో కలకత్తాలో విడుదలైన "ఉదంత్ మార్తాండ్" అనే మొదటి వార్తాపత్రిక హిందీ రెండవ వార్తా పత్రిక "బంగ్‌దూత్" చేసిన సహకారం పేర్కొనదగినది. హిందీ వార్తాపత్రికలు, పత్రికల పెరుగుదలలో కలకత్తా, హిందీ భాష మాట్లాడని బెంగాలీ వారి పాత్ర ప్రముఖమైనది.

## పరిపాలనా భాషగా హిందీ పెరుగుదల

1949 సెప్టెంబర్ 14న భారతదేశ రాజ్యాంగం హిందీని అధికారిక భాషగా స్వీకరించింది. అంతకుముందు ప్రాంతీయ భాషగా హిందీకి గుర్తింపు లేదని కాదు. గ్వాలియర్, జైపూర్ వంటి వివిధ రాచరిక రాజ్యాలు (రియాసత్)లో పరిపాలన పనులు పూర్తిగా హిందీలోనే జరిగేవి. ఇంకా, భారత ప్రభుత్వంలో ఆంగ్లం అధికారిక భాష అయినా, ఆంగ్లేయులకి హిందీ నేర్చుకోవడం తప్పనిసరైంది. ఇది 1800లో ఫోర్ట్ విలియమ్ కాలేజీ స్థాపనతో మొదలైంది. హిందీ, హిందుస్తానీ తెలిసుండాలని, ఇంగ్లాడ్ నుండి భారతదేశానికి వచ్చే ప్రతి అధికారికి తప్పనిసరి చేశారు. 1878–79లో, గాంధీజీ కృషి ఫలితంగా, 1925లో కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది – రోజువారి పనులన్నీ హిందుస్తానీలో చేయాలని.

**ప్రస్తుత స్థాయి:** కేంద్ర ప్రభుత్వ అధికార భాషగానేకాక అనేక రాష్ట్ర ప్రభుత్వాలలో హిందీ అధికార భాష. ప్రస్తుతం హిందీ అధికార భాషగానున్న రాష్ట్రాల్లో చాలావరకూ పరిపాలనా పనులు హిందీలో జరుగుతాయన్నది సాధారణం అంశం. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్ ఉన్నత న్యాయస్థానాలలో హిందీలో నిర్ణయాలు ప్రకటించడం, దస్తావేజులు ఆ భాషలోనే సమర్పించవచ్చును. శాస్త్రీయ, మానవీయ, న్యాయ సంబంధ స్నానత కోర్సులలో హిందీని ప్రత్యామ్నాయ బోధనా మాధ్యమంగా వాడుతున్నారు. హిందీలో కంప్యూటర్ శిక్షణ నీయడం కోసం అనేక కేంద్రాలను ప్రారంభించారు. నిజానికి అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ పనులు కంప్యూటర్‌పై హిందీలో పనిచేస్తున్నారు. ఆంగ్లభాషలో తప్పనిసరి పరీక్ష ఉన్నా, అనేక కేంద్ర ప్రభుత్వం కార్యాలయాలు, సంస్థలు, బ్యాంకులలో నిర్వహించే నియమక పరీక్షలలో ప్రత్నామ్నాయ మాధ్యమంగా హిందీలో నిర్వహిస్తున్నారు. చివరికి చాలా వరకూ, సాధారణ ప్రజలు సంభాషించే మాధ్యమంగా హిందీ కొనసాగుతోంది.

**మీ ప్రగతిని పరీక్షించండి – 4**

1. జయస్ పద్మావతీని ఏ భాషలో రచించాడు?

   (ఏ) బ్రజ్ (బి) అవధి (సి) మైథిలి (డి) హిందీ

2. "హిందుస్తానీ" అనే పేరు ఏ రెండు భాషలను సూచిస్తుంది?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

3. కేంద్ర ప్రభుత్వ అధికారిక భాషగానేకాక అనేక రాష్ట్ర ప్రభుత్వాల అధికారిక భాష హిందీ. ఆ రాష్ట్రాలు ఏవి?

   ..........................................................................................

   ..........................................................................................

..................................................................................................

4. సాహిత్య భాషగా హిందీ అభివృద్ధిని క్లుప్తంగా వివరించండి.

..................................................................................................

..................................................................................................

..................................................................................................

## 2.6 భారతదేశంలో ఆంగ్లం స్థాయి

1813 లో బ్రిటన్ నుంచి వచ్చిన క్రైస్తవ మతసంస్థలు, స్థానిక భాష బోధనా మాధ్యమంగా అనేక ప్రాథమిక పాఠశాలలు స్థాపించాయి. ఆ తర్వాత, ఆంగ్ల మాధ్యమంలో ఉన్నత పాఠశాలలు స్థాపించాయి. 1857 తర్వాత బ్రిటిష్ పరిపాలకులు వారి విశ్వవిద్యాలయాలను ప్రారంభిచడం, భారత విద్యావిధానంలో ఆంగ్లం మొదటి భాష కావడం జరిగింది. ఆంగ్లంలో నిష్ణాతులైన భారతీయులు క్రొత్త సంపన్న తరగతి ఐనారు. అనేక ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు ప్రారంభించారు. విశ్వవిద్యాలయ స్థాయిలో కూడా ఆంగ్లం బోధనా మాధ్యమమైంది, ఆంగ్లాన్ని బోధిస్తున్న పాఠశాలల పట్ల ఆశపడే భారతీయులు పక్షపాతం చూపించారు. స్వాతంత్ర్యం తరువాత కూడా ఆంగ్లం ప్రస్ఫుటమైన భాషగా కొనసాగుతోంది. ప్రభుత్వ స్థాయిలో దానికి సహ–అధికార భాష స్థాయి దక్కింది. ఇప్పటికీ, ఆంగ్లాన్ని నొక్కి వక్కాణించే పాఠశాలలు మంచి పాఠశాలలుగా పరిగణిస్తున్నారు. విశ్వవిద్యాలయ స్థాయిలో కూడా పరిస్థితి ఏమంత తేడాగా లేదు.

1970–1980 మధ్యలో, మూడింట–ఒకటి, భారతీయ పాఠశాలలు ఆంగ్ల మాధ్యమంలో నున్నాయి. ఇప్పటికీ, భారతదేశంలో ఆంగ్లం ప్రముఖపాత్ర వహిస్తునే ఉంది. అందుకు కారణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

ముఖ్యమైన పుస్తకాలు, చాలా సంప్రదింపు సామాగ్రి ఆంగ్లంలో రాసారు.

వ్యాపారరంగంలో ఆంగ్ల బాష వాడుతున్నారు.

నిర్ధిష్టమైన,హెూదా కలిగిన మూర్తిమత్వానికి సూచికగా ఆంగ్ల భాషలో నిష్ణాతులవడం.

విద్యా మాధ్యమంగా ఆంగ్లాన్ని వాడడం.

శాస్త్ర సాంకేతిక వ్యవసాయం, వ్యాపార రంగాలలో ప్రపంచమంతా ఆంగ్లాన్ని ప్రసారమాధ్యమంగా వాడడం.

అంతర్జాతీయ స్థాయిలో, ఆంగ్లానికి ముఖ్యమైన స్థాయి ఉంది. ప్రపంచంలో చాలా దేశాలలో దీనిలో మాట్లాడ్డం, అర్థం చేసుకోవడం జరుగుతోంది.

ప్రభుత్వస్థాయిలో ఆంగ్లం ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించింది. రాష్ట్రాలు తమ ప్రాంతీయ భాషలను ప్రభుత్వ పనికోసం వాడినా, ఒకరితో ఒకరు మాట్లాడుకోడానికి ఆంగ్లం సహాయకారిగా ఉంది.

పాఠశాల పాఠ్య ప్రణాళికలో ఆంగ్లం స్థానం

ఆంగ్లం ప్రాముఖ్యతను ఉన్నత విద్యా కమిషన్ (1952-53) వక్కాణించింది. అందుకు విద్యా కమిషన్ (1964-66) కూడా ఒప్పుకుంది. పదవ తరగతి వరకూ త్రిభాషా సూత్రాన్ని ప్రతిపాదించింది. త్రిభాషా సూత్రం, పాఠశాలలో మూడు భాషలు - ప్రథమ, ద్వితీయ, తృతీయ భాషలు ఈ విధంగా పేర్కొంది:

ప్రథమ భాష

మాతృభాష లేదా ప్రాంతీయ భాషను పాఠశాలలో ప్రథమ భాషగా బోధించాలి?

ద్వితీయ భాష

హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో, ఏదైనా ఆధునిక భాష లేదా ఆంగ్లం.

హిందీ కాక వేరే భాషలు మాట్లాడే రాష్ట్రాల్లో హిందీ లేదా ఆంగ్లం.

తృతీయ భాష

హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో, ద్వితీయ భాషగా బోధించని ఆంగ్లం లేదా ఏదైనా ఆధునిక భారతీయ భాష.

జాతీయ విద్యా ప్రణాళిక చట్రం, 2005 ప్రకారం, “బహు భాషా దేశంలో ప్రపంచ భాష భారతదేశంలో ఆంగ్లం ... మన భావలన్నింటినీ సుసంపన్నం చేయగల బహుభాషాకోవిదులను తయారు చేయడం ఆంగ్ల బోధన లక్ష్యం.... వివిధ రాష్ట్రాల్లో భారతీయ భాషల్లో తన స్థానాన్ని ఆంగ్లం సంపాదించుకోవాలి, ఆంగ్ల బోధనాభ్యసనను దృఢపరచాలి. పిల్లల ఇతర భాషలు; “ఆంగ్ల భాషామాధ్యమ” పాఠశాలల్లో, ఆంగ్లానికిస్తున్న ప్రాధాన్యతను తగ్గించి భారతీయ భాషల గొప్పదనాన్ని చెప్పేవిగా ఉండాలి. అంగ్లం బోధించే ఉపాధ్యాయునికి ఆంగ్లంలో కనీస ప్రతిభ ఉండాలి... పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించలేకపోవడానికి ఆంగ్లం ముఖ్య కారణం. సాధారణ పాఠశాల పాఠ్య ప్రణాళికలో బయట (బోధనలో) ఆంగ్ల అర్హత కోసం ప్రత్యామ్నాయ మార్గంలో “ఆంగ్లం లేకుండా ఉత్తీర్ణత” సాధించడానికి విద్యార్థులకు అవకాశం ఇవ్వాలి”.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 5**

1. 1813లో ఆంగ్లేయులు భారతదేశానికి వచ్చినపుడు, వారు ప్రారంభించిన ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనా మాధ్యమం -

   (ఎ) ఆంగ్లం (బి) హిందీ (సి) హిందుస్తానీ (డి) ప్రాంతీయ భాష

నోట్స్

2. మంచి విద్యకు, గొప్ప సంస్కృతికి, ఉన్నత తెలివితేటలకు గుర్తు ఆంగ్లం తెలిసుండడం. నీవు ఈ నిర్వచనంతో ఏకీభవిస్తావా? నీ జవాబుకు కారణాలివ్వు.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

3. వలసవాదుల భాషయినా, స్వతంత్ర భారతదేశంలో ప్రముఖపాత్ర పోషిస్తోంది ఆంగ్లం. ఎందుకు?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 2.7 భారతదేశంలో భాషా విద్యా విధానం

స్వాతంత్ర్యం నుంచీ, జాతీయ అభివృద్ధి, భద్రత దృష్ట్యా భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. భారతదేశ భాషా విద్యా విధానం అర్థం చేసుకోవాలంటే, విద్యా కొరకు వివిధ కమిటీలు, కమిషన్‌లు చేసిన సిఫారసులు అర్థం చేసుకోవడం ముఖ్యం.

విద్యా, సాంస్కృతిక పురోభివృద్ధికి భారతదేశ భాషలు, సాహిత్యం అభివృద్ధి చెందాలని జాతీయ విద్యా విధానం, 1968 అంగీకరించింది. అలా కాని పక్షంలో, ప్రజల సృజనాత్మక శక్తి వినియోగింప బడదు, విద్యా స్థాయిలో ఏమీ అభివృద్ధి ఉండదు, సాధారణ ప్రజలు విద్యా సంబంధ విషయాల మధ్య ఏర్పడ్డ అంతరానికి వారధి కట్టడం సాధ్యపడదు.

అనేక సంవత్సరాలుగా, ప్రాథమిక ఉన్నత తరగుతులలో ప్రాంతీయ భాషలు విద్యా మాధ్యమం ప్రోత్సమింపబడ్డాయి. ఉన్నతతరగతులలో త్రిభాషా సూత్రం అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని పేర్కొన్నారు. కాబట్టి, ఉన్నత స్థాయిలో పిల్లలు మూడు భాషలు నేర్చుకోవాలి.

భాషాభివృద్ధిని గురించి మాట్లాడుతూ, 1968 నాటి జాతీయ విద్యావిధానాన్ని అర్థవంతంగా, త్వరిత గతిని అమలు చేయాలని 1986 జాతీయ విద్యా విధానం అంగీకరించింది. ఆంగ్ల భాష ఆధిపత్యం కొనసాగడం వల్ల, గ్రామీణ ప్రాంత పిల్లలకు ఉన్నత విద్య అందుబాటులో లేకపోవడానికి ముఖ్య కారణమనీ, 1986 నాటి జాతీయ విద్యా విధానాన్ని పునర్విమర్శ చేస్తూ 1990లో రామమూర్తి కమిటీ పేర్కొంది. కాబట్టి, అన్ని స్థాయిలలో, బోధనా మాధ్యమంగా ప్రాంతీయ భాషలను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రస్తుత కాలంలో ఉంది.

భాష నేర్చుకునే శక్తి పిల్లలకు స్వతహాగా (పుట్టుకతోటి) ఉంటుందని NCF-2005 పేర్కొంది.

పాఠశాలలో ప్రవేశించే ముందే భాషా నియమాలు, వివిధ విషయాలను చాలామంది పిల్లలు వంటపట్టించుకుంటారు, పాఠశాలకు వెళ్ళిన తర్వాత రెండు, మూడు భాషలు అర్థంచేసుకోగలరు.

త్రిభాషా సూత్రాన్ని సమర్థవంతంగా అమలు జరపాలని ఈ పాఠ్య ప్రణాళిక చట్రం కోరింది. బోధనా మాధ్యమంగా తెగల భాషలతోసహా పిల్లల మాతృభాషలకు ఆదరణ పెంపొందించాలంది. అందులో భాగంగా, ప్రతి పిల్లవానిలో బహుభాషా ప్రతిభ, ఆంగ్లంలో ప్రతిభతో సహా, పెంపొందించడానికి వనరుగా ఈ బహుభాషా లక్షణాన్ని భారత సమాజం చూడాలంది. మాతృభాష వినియోగంపై ఆధారపడి భాషాబోధన జరిగినపుడే అది సాధ్యం.

జ్ఞానాత్మక లాభాలు ద్విభాష, బహుళభాష వలన తప్పక ఉంటాయి. మన భాషాపరమైన సవాళ్ళు, అవకాశాలను వివరించడానికి త్రిభాషా సూత్రం ప్రయత్నించింది. వివిధ భాషలు అభ్యసించడానికి ఇది దారిని ఏర్పరచే వ్యూహం.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 6**

1. జాతీయ విద్య ప్రణాళికలు ఏ సంవత్సరాల్లో విడుదల చేశారు?

   (ఎ) 1968 (బి) 1986 (సి) 1990 (డి) 1992

2. త్రిభాషా సూత్రం ఏమని పేర్కొంది?

   ......................................................................................

   ......................................................................................

   ......................................................................................

3. భారతీయ భాషలు, సాహిత్యం అభివృద్ధి చెందడం వలన ఏ లాభాలుంటాయని 1968లో జాతీయ విద్యా విధానం పేర్కొంది.

   ......................................................................................

   ......................................................................................

   ......................................................................................

## 2.8 సారాంశము

- భారతీయ భాషా వారసత్వంతో బహుభాషాత్వం ఒక సమగ్ర భాగం. వ్యక్తిగత, సమాజ స్థాయిలలోరెండింటా, భారతదేశంలో బహుభాష ఒక సమస్యకాదు.
- మన సాంస్కృతిక గొప్పదనానికీ, వ్యక్తికరణకూ అది ఒక వనరు. ఒక భాషకంటే ఎక్కువ మాట్లాడేవారు కేవలం నైపుణ్యమే కాక, సమాజంపై సున్నితత్వాన్ని అభిప్రాయా కలిగిన ప్రజలను తయారు చేయడానికి బహుభాషా వనరు ఉపయోగిపడుతుంది.



నోట్స్

- ఒక దేశంలో ఏక భాష లేక బహుభాష ప్రస్ఫుట పాత్ర పోసించడానికి సంస్కృతి, భాష పట్ల వైఖరులు ముఖ్యమైనవి.
- పరిసరాలలో మాట్లాడే భాషలన్నింటి అస్తిత్వం అభివృద్ధికి దోహదపడడం కాక, భాషా వైవిధ్యంపట్ల సుముఖ వైఖరులు కలిగుండాలి. అందుకు విరుద్ధంగా మన భాషతప్ప ఇతరములను ఓర్చుకోలేకపోవడం, విశాల ఆలోచన లేకపోవడం వలన అసమ్మతి, అనంగీకరాం ఏర్పడతాయి.
- భారతదేశంలో నాలుగు భాషా కుటుంబాలకు చెందిన భాషలు మాట్లాడతారు, కానీ ఒకే భాషా ప్రాంతానికి చెందినవారం.
- భాషా విజ్ఞానం దృష్ట్యా, భాషకు, మాండలికానికీ తేడా లేదు. హిందీ అభివృద్ధికి కథలు, పద్యాలు, నాటకాలు, చారిత్రక సంఘటనలు, వనరులు జీవిత చరిత్రలు, యాత్రాచిత్రాలు, వ్యాసాలు, దినసరి చర్యలు, నివేదికలు మొదలైనవి ఎంతో తోడ్పడ్డాయి.
- 1949లో సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ భారతదేశంలో అధికారం భాషగా హిందీని సహ అధికార భాషగా అంగ్లాన్ని ప్రకటించింది.
- బహుభాష దేశంలో, భారతదేశంలో ఆంగ్లం ఒక ప్రపంచ భాష బహు భాషాభ్యసనానికి ఒకదారి వేసేది త్రిభాషా సూత్ర వ్యూహం.

## 2.9 సంప్రదింపు గ్రంథాలు


- Agnihotri, R. K. 2007. Hindi: An Essential Grammar. London: Routledge
- Agnihotri, R. K. 2007. Towards a Pedagogical Paradigm Rooted in Multilinguality. International Multilingual Research Journal, Vol.(2), 1-10
- Agnihotri, R. K. and Vandyopadhyay, P. K. 2000 (ed.) Bha:sha: Bahubha:shita: aur Hindi. New Delhi: Shilalekh
- Agnihotri, R. K. and Kumar, Sanjay. 2001. Bha:sha, Boli aur Samaaj : Ek Antah Samvaad. New Delhi: Deshkaal
- Agrawal, J.C. 2006. Rashtriiya Shikshaa Niiti. New Delhi: Prabhat
- Bhatia, Kailash Chandra. 1989. Bhartiiya Bhashayen. New Delhi: Prabhat
- National Curriculum Framework (NCF). 2005. New Delhi: NCERT
- www.languageinindia.com/april2004/katmandupaper1.html accessed on November 2011.





## 2.10 భాగాంతపు అభ్యాసం

1. నీ మాటల్లో భారతదేశంలో భాషా వైవిధ్యాన్ని వివరించు.
2. భారతదేశానికి బహు భాషాత్వం ఒక సమస్య కాదు, వరం. వివరించు.
3. భారతదేశంలో కనిపించే భాషా కుటుంబాలు ఏవి?
4. భారతదేశం ఒక భాషా ప్రాంతం ఎలాగో వివరించు.
5. శాస్త్రీయ భాషగా ఒక భాషను ప్రకటించాలంటే ఉండవలసిన లక్షణాలు ఏవి?
6. బ్రజ్, మైథిలి, అవధి భాషలు హిందీ సాహిత్యం అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డాయి. ఈ అంశానికి అనుకూలముగా, ప్రతికూలముగా నీ వాదనచేయు.
7. విమర్శలు, జీవితగాథలు, స్వీయ కథలు, పాత్ర చిత్రణ, నివేదికలు, దినచర్యలు, యాత్రా చిత్రాలు, నాటకాలు, వ్యాసాలు, ఇవన్నీ హిందీ సాహిత్యాభివృద్ధికి తోడ్పడ్డాయి. పై విషయంపై నీ అభిప్రాయాలు వివరించు.
8. బహుభాషాత్వంపై NCF 2005 ఏమంటోంది? ఈ విషయంపై నీ అభిప్రాయం ఏమిటి?
9. ప్రస్తుతం భారత రాజ్యాంగ 8వ అధికరణలో ఎన్ని భాషలున్నాయి? అవి ఏవి?
10. భాషా వైవిధ్యం పట్ల నాగా సమూహానికున్న అనుకూల వైఖరి వారిని బహుభాష కోవిదులను చేసింది. భాషా వైవిధ్యం పట్ల అనుకూల వైఖరి కలిగుందని నిరూపించడానికి నాగా సమూహం ఏమి చేసింది?

### కృత్యము

- మీ చుట్టు ప్రక్కలున్న ఒకటి, రెండు గ్రామాలు సందర్శించి అక్కడి ప్రజలు బహుభాషాపరులో, కాదో తెలుసుకోండి. అలాగే, వారు మాట్లాడే భాషలేవో తెలుసుకోండి.
- హిందీ పట్ల పిల్లలకు ఆసక్తి పెంపొందించడానికి మీ పాఠశాలలో హిందీ దినం నాడు ఏ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తావు?
- మీ చుట్టు ప్రక్కల పాఠశాలల్లో త్రిభాషా సూత్రం క్రింద ఏయే భాషలు బోధిస్తున్నారో తెలుసుకో.

నోట్స్

# భాగం - 3 : భాష అభ్యాసనం, బోధన

**నిర్మాణం**

3.0 పరిచయం

3.1 అభ్యసన లక్ష్యాలు

3.2 ప్రథమ భాష సముపార్జన

- 3.2.1 భాష కోసం మానవ శరీర జీవసంబంధమైన అనుసరణ
- 3.2.2 పర్యావరణ పాత్ర
- 3.2.3 భాష సముపార్జన దశలు

3.3 ద్వితీయ భాష సముపార్జన / అభ్యసనం

- 3.3.1 ద్వితీయ భాషను ప్రథమ భాషలాగ సముపార్జించుకోగలమా?
- 3.3.2 ద్వితీయ బాష "సముపార్జనకు" పిల్లలకు మనం ఎలా సహాయపడగలం?
- 3.3.3 ద్వితీయ భాషాలో నైపుణ్యం పెంపొందించుకోవడంలో "అభ్యసన" పాత్ర ఏమిటి?
- 3.3.4 మన ప్రథమ భాష, ద్వితీయ భాష అభ్యసనానికి ఆటంకమా?

3.4 భాషా బోధన పద్ధతులు

- 3.4.1 వ్యాకరణ అనువాద పద్ధతి
- 3.4.2 ప్రత్యక్ష పద్ధతి
- 3.4.3 శ్రవణ భాషా పద్ధతి
- 3.4.4 ప్రసార పద్ధతి
- 3.4.5 సహజ విధానం

3.5 సారాంశం

3.6 సంప్రదింపు గ్రంథాలు

3.7 భాగాంత అభ్యాసం

## 3.0 పరిచయం

మన గృహ పరిసరాలలో మనం భాష ఎలా నేర్చుకుంటామనే ప్రక్రియను మనం జాగ్రత్తగా అధ్యయనం చేస్తే తరగతి గదిలో ఎలా బోధించాలనే విషయాన్ని చాలా వరకూ నేర్చుకోవచ్చు. ఈ భాగం భాషాధ్యయనం, భాషాబోధన మధ్య సంబంధాన్ని సవివరంగా వ్రాస్తుంది.

ఈ భాగం ఒక ప్రాథమిక ప్రశ్న అడగడంతో మొదలవుతుంది. పిల్లలు ఒక భాషని ఎలా నేర్చుకుంటారు? పిల్లలు తమ గృహంలో నేర్చుకునే భాషలు, అంటే, వారి ప్రథమ భాషలను ఉద్దేశించినది ఈ ప్రశ్న. తరువాత, ద్వితీయ భాషలో నైపుణ్యం పెంపొందించుకునే ప్రక్రియ సముపార్జన ప్రక్రియకు సమానంగా ఉండాలనే సంగతి చర్చిస్తుంది. ద్వితీయ భాషలో చాలా తప్పులకు ప్రథమ భాష జోక్యం వల్లనే అనే వాదనకు వ్యతిరేకంగా సాక్ష్యాధారాలు ఇవ్వబడతాయి. ఈ భాగం, చాలాకాలంగా ఉపయోగిస్తున్న ద్వితీయ భాషాబోధనలో వివిధ విధానాలు పద్ధతులూ, పిల్లల భాషా సముపార్జన సహజ ప్రక్రియలో అవలంబించదగిన ఒకే పద్ధతిని పాటించే అవసరంతో ముగుస్తుంది.

## 3.1 అభ్యసన లక్ష్యాలు

పిల్లలు తమ ప్రథమ భాషలను ఎలా సముపార్జిస్తారు?

- ప్రథమ భాష సముపార్జనకు, ద్వితీయ భాషాభ్యసనానికి సంబంధం ఏమిటి?
- తరగతిగదిలో భాషను ఏ విధంగా నేర్పాలి?

## 3.2 ప్రథమ భాష సముపార్జన

1970లో కాలిఫోర్నియా రాష్ట్రంలో పిల్లల ఆసుపత్రిలో 'జెనీ' అనే అమ్మాయి చేర్చబడింది. 20 నెలల వయసునించీ, ఒక చిన్న గది నిర్బంధానికి ఈ అమ్మాయి వయస్సు13 ఏళ్ళు. నిర్బంధంలో, ఆమెను Potty కుర్చీకి కట్టి ఉంచేవారు, లేదా, ఇంట్లో తయారైన నిద్రసంచిలో, వైర్ మెష్‌తో కప్పబడి ఉన్న తొట్టెలో ఉండేది. టెలివిజన్, రేడియోలు ఆమెకు ప్రాప్తం లేవు. ఆహారం తీసుకొచ్చే తల్లితో మాత్రమే ఆమెకు మానవ సంబంధాలుండేవి. ఈ పరిస్థితికి కారణం ఆమె తండ్రి, శబ్దాలకు అసహనం, శబ్దం చేసిన ప్రతిసారీ కొట్టడం చేసేవాడు. జెనీని చూసినపుడు, ఆమె మాట్లాడలేకపోయేది. ఒక సాధారణ గృహ వాతావరణంలో, భాష వినపడిన తరువాత కూడా, పూర్తి వ్యాకరణ వాక్యాలు ఉత్పత్తి చేయలేకపోయింది.

సంధ్య 20 సంవత్సరాల వయసప్పుడు కారు ప్రమాదానికి గురయ్యింది. ఆ ప్రమాదంలో ఆమె తలకు తీవ్రంగా గాయమై మెదడులోని ఎడమ భాగం దెబ్బతింది. దీని ఫలితంగా ఆమె మాట (speech) దెబ్బతింది. ఆమెను అల్పాహారం ఏమి తిన్నావని అడిగినపుడు ఆమె – మైనే పోహ ఖా అవుర్ పీ దూద్' అని సమాధానమిచ్చింది.

హెూమ్నా నా స్నేహితుడి మనవరాలు. ఆమె వయస్సు 4 1/2 సంవత్సరాలు ఆమె ఢిల్లీలో

నోట్స్

పుట్టింది. ఆమె ఇంట్లో హిందీ, ఇంగ్లీషు, పంజాబీ, మండలి (హిమాచల్‌ప్రదేశ్‌లో మాట్లాడేభాష) భాషలు మాట్లాడతారు. ఆమె ఈ భాషలనింటినీ సౌకర్యవంతంగానే వినేది. వారందరూ ఈభాషలలో ఆమెతో మాట్లాడేవారు. ఆమెకు రెండున్నర సంవత్సరాల వయస్సప్పుడు వారు దక్షిణ భారతదేశానికి మారిపోయారు. అనగా కర్నాటకాలోని బెంగుళూరుకు వచ్చారు. ఫలితంగా ఆమె ఇప్పుడు కన్నడ, తమిళం భాషలను వినటం ప్రారంభించింది. ఆమె ఇప్పుడు స్పష్టంగా తమిళం, కన్నడా మాట్లాడగలుగుతంది. కానీ వారి ఇంట్లో వారికి ఒక్క ముక్క కూడా తమిళంకానీ కన్నడా కానీ రాదు. ఆమె తమిళ, కన్నడ భాషల పాటలను కూడా పాడేది. తన స్నేహితులతో ఇంగ్లీషులోను, హిందీలో కూడా మాట్లాడేది.

పైన పేర్కొన్న నిజ జీవిత ఉదాహరణలు భాషను ఎలా సముపార్జించాలో తెలియజేస్తాయి. మనం మన చుట్టూ వినే భాషను తీసుకుంటే భాషా సముపార్జనలో జీవశాస్త్రం లేదా మన చుట్టూ వినపడే భాష ఏ పాత్రని పోషిస్తాయి? సంధ్య జేనీ, హెూమ్నల భాషా సముపార్జనను ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు. సంధ్య 'మాట' సామర్థ్యం ఆమె మెదడు దెబ్బతినడం వల్ల ప్రభావితమయ్యింది. జెనీ ఏ భాషకు బమిర్గతం కాకపోవటం వల్ల ఆమె 'మాట' ప్రభావితమయ్యింది. హెూమ్న ఒకటికంటే ఎక్కువ భాషలు నేర్చుకోవటం వల్ల ఆమె గృహలోని సంరక్షణా వాతావరణం బహిర్గతమైంది. చాలా మంది పిల్లలు వారి ఇంటి వాతావరణంలోనే బోధనా సౌలభ్యం లేకుండానే అప్రయత్నంగా భాషను సముపార్జించ గల శక్తి కలిగి ఉంటారు. భాషను సముపార్జించటంలో పరిసరాలు, ప్రకృతి, పెంపకం మొదలైనవి ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

మొదటి భాగంలో భాషా సంక్లిష్ట స్వరూపాన్ని గురించి చర్చించాము. అయినప్పటికి 3-4 సంవత్సరాల వయస్సు గల శిశువు రెండు భాషల వ్యాకరణాన్ని గ్రహించగలడు. మానవుల ఈ భాషా సామర్థ్యాలను సముపార్జించడానికి ఒక అంతర్లీన సామర్థ్యంతో జన్మిస్తారు. పిల్లలు పాఠశాలలో ప్రవేశించటానికి ముందే ఈ భాషను సముపార్జించి ఉంటారు. ఈ భాషను సుసంపన్నం చేయటానికి పిల్లల ఈ భాషా సామర్థ్యాన్ని అర్థం చేసుకుని ప్రేమ, ఆదరణతో కూడిన వాతావరణంలో భాషను నేర్చిన వారి భాషా సామర్థ్యం వికసిస్తుంది.

**మీ ప్రగతిని పరీక్షించుకోండి - 1**

1. ఒక పిల్లవాడు 'మెయినే పోహఖాయ ఔర్ పీయా దూద్" అని ఎందుకు అన్నాడు.

ఎ) ఆమె తల ఎడమ వైపు తీవ్ర గాయమైంది.

బి) ఆమె ససంపన్న భాషా వాతావరణాన్ని పొందలేదు

సి) ఆమెకు మాట్లాడటంలో శిక్షణ ఇవ్వలేదు.

డి) ఆమెకు మాట్లాడటంలో శిక్షణ ఇవ్వలేదు.

2. మీరు చిన్నతనంలో మీ గృహ వాతావరణం నుండి ఎన్ని భాషలను నేర్చుకున్నారు.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

3. మీ పాఠశాలలోని పిల్లలు వారి గృహ పరిసరాలలో ఎన్ని భాషలను మాట్లాడుతారు?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

4. భాషా సముపార్జన వాతావరణాన్ని కల్పించటానికి మన మనస్సులో ఉంచుకోవలసిన అంశాలు ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

5. నాలుగు సంవత్సరాల వయస్సుగల శిశువుతో మాట్లాడి, ఆ శిశువు మాట్లాడిన 20 వాక్యాలను రాయండి. ఆ శిశువు ఏమి కావాలని చెప్పింది? ఆ శిశువు ఇష్టాయిష్టాలు ఏమిటి? ఆ శిశువు మిమ్మల్ని ప్రశ్నించిందా దేనికోసం ప్రశ్నించింది?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

### 3.2.1 భాష – మానవ జీవ సంబంధిత అనుసరణలు

మానవులు భాషను సముపార్జించటానికి జీవశాస్త్రపరంగా అనువుగా ఉంటారు. మానవులు శబ్దాలను ఉత్పత్తి చేయగలరు. ధ్వనులను విని అర్థం చేసుకొగలరు. ఈ ప్రక్రియలో సాయపడడానికి వారి వివిధ శరీర భాగాలు నిర్మితమయ్యాయి.

#### మాట్లాడుట

మాట్లాడడానికి, ఊపిరితిత్తులలో గాలి కదిలి, శ్వాసనాళిక ద్వారా స్వరపేటిక వివిధ భాగాల నుంచి నోటిలోనికి వచ్చి అన్ని రకాల ధ్వనులను చేస్తుంది. కొన్ని మార్లు గాలి ముక్కు ద్వారా కూడా

నోట్స్

ప్రసరిస్తుంది. పైన పేర్కొన్న వివిధ అవయవాలు ధ్వని ఉత్పత్తిలో పాల్గొన్నా అత్యవసర పనులను కూడా చేస్తూనే ఉంటాయి. రుచిలో ప్రత్యేకించినది నాలుక, నములడానికి పళ్ళు, పీల్చడానికి పెదాలూ, ఊపిరితిత్తులూ, శ్వాసనాళిక నోరు, ముక్కు ఊపిరి పీల్చడంలో పాల్గొంటాయి. అయినా మనకు అత్యంత సన్నిమితులైన జీవులు కోతులు, చింపాంజీలు, మానవుల్లో మాట్లాడడానికి అనుసరించి ఒక్కొక్క భాగం తయారైంది.

మాట్లాడుతున్నపుడు, ఉచ్ఛ్వాస నిశ్వాసలను ఊపిరితిత్తులు నియంత్రిస్తూ మనం ఎక్కువ సేపు మాట్లాడడానికి సహకరిస్తూ, ఊపిరి పోకుండా చూస్తాయి. నిమిషానికి ఎన్ని మార్లు ఊపిరి తీసుకుంటామో అది తగ్గుతుంది – ఊపిరి తీసుకోవడం పెరిగి, ఊపిరి విడిచిపెట్టడం తగ్గుతుంది. మన పెదాల కండరాలు చాలా అభివృద్ధి చెందిన ఒకదానికొకటి దగ్గరగా, దూరంగా, ముందుకు, వెనుకకు, గుండ్రటి ఆకారంలో మారగలవు. కోతులలోలాగ పొడవాటి, సన్నని నాలుకలాకాక మనిషి నాలుక మందంగా, కండరాలతో, చలనం కలిగి, క్రింది దవడ చలనం కలిగుంటుంది. ఇవన్నీ వివిధ శబ్దాలను ఉత్పత్తి చేయడానికి ఉపకరిస్తాయి.

### గ్రహణ

ఎన్నో ఇతర జంతువులవలె, మానవ మెదడు "మెదడు కాండం" అనే క్రింది భాగంగా "మస్తిష్కం" అనే పై భాగంగా విభజించబడింది. శ్వాసను గుండె కొట్టుకోవడం వంటి జీవ ప్రక్రియలను నియంత్రించే వెన్నుపాముకు, మెదడు కూడా సంధి చేయబడుతుంది. మస్తిష్కం, జీవనానికి ముఖ్యమైనది కాకపోయినా, పరిసరాలతో జీవిని కలిపుంచుతుంది. మస్తిష్కం రెండు సగాలుగా, కుడి గోళార్థము, ఎడమ గోళార్థముగా రెండు మస్తిష్క గోళార్థములుగా విభజించబడింది. అనేక వంతెనలతో ఈ రెండు గోళార్థములు అనుసంధానించబడి ఉంటాయి.

మన శరీరంలో కుడి ప్రక్క అనుభూతి చెందిన వాటి ప్రక్రియలు ఎడమ గోళార్థములో జరుగుతాయనీ, ఎడమ ప్రక్క వాటిని కుడిగోళార్థం చేస్తుందని అనేక అధ్యయనాలు నిరూపించాయి. అనేక మందిలో సుమారు 90% కుడిచేతి వాటం, 70% ఎడమ చేతివాటం) గ్రహణ శక్తి, భాషోత్పత్తి శక్తిమెదడు ఎడమ గోళార్థంలో నుంటుందని పరిశోధనలు కూడా చెబుతున్నాయి.

డైకాటిక్ వినికిడి పరీక్ష భావనని నియంత్రించే గోళార్థం కనుగొనడానికి తేలికైన, ఇటీవల రూపొందించబడినది. ఈ పరీక్షలో, పరీక్షితుడు హెడ్ ఫోన్ ధరిస్తాడు. రెండు వేర్వేరు పదాలు, ఒక్కొక్క చెవిలో, ఏకకాలంలో ప్రసారమౌతాయి, ఉదాహరణకు, ఒక చెవిలో 'ఎనిమిది' రెండవ దానిలో 'నాలుగు'. కుడిచెవిలో వినిపించిన పదాన్ని చాలా మంది ప్రజలు తిరిగిచెప్పగలరు. కుడి చేతి ప్రక్క శరీరాన్ని ఎడమ మెదడు గోళార్థం నియంత్రిస్తుంది. అదే భాషా కేంద్రం ఎడమ చెవితో వినినది, కుడి గోళార్థానికి పంపబడి చాలా సమయం పడుతుంది. పదాన్ని ఉత్పత్తి చేయడానికి సంగ్రహణకు ఎక్కువ సమయం పడుతుంది. ఈ అప్రత్యక్ష మార్గం ద్వారా.

బ్రోకా (Broca) ప్రాంతం (ఎడమ చెవికి ముందు, కొద్దిగాపైన), వెర్నికి (Wernicke) ప్రాంతం

(ఎడమ చెవి చుట్టూరా, క్రింది), రెండూ భాషకు సంబంధించినవి, మెదడు ఎడమ అర్ధగోళార్థంలో ఉంటాయని వివిధ అధ్యయనాలు నిరూపించాయి. వెర్నికి ప్రాంతంలో నష్టం జరిగితే భాష గ్రహణశక్తి, బ్రోకా ప్రాంతంలో నష్టం జరిగితే భాష ఉత్పత్తి సమస్యలు వస్తాయి. అయితే, ఈ ప్రాంతాలలో నష్టం జరిగిన తర్వాత కూడా ఎటువంటి భాషా రుగ్మతలు ఏర్పడని సందర్భాలున్నాయి. పరిశోధన ప్రకారం, ఈ ప్రత్యేక పనులు మనుషులు మధ్య మెదడు పరిమాణంలో తేడాల వల్ల కావచ్చునంటాయి. కాబట్టి, మన భాష ఉత్పత్తి గ్రహణ శక్తిలో మానవ శరీరం పాత్ర ఉంది.

**మీ అభ్యసనను పరీక్షించండి - 2**

1. మానవ మెదడు ఎన్ని అర్ధగోళాలుగా విభజించబడింది?

   (ఎ) ఒకటి (బి) రెండు (సి) మూడు (డి) నాలుగు

2. భాషకు సంబంధించిన మెదడు అర్ధగోళం ఏది?

   ............................................................................................

   ............................................................................................

   ............................................................................................

3. డైకాటిక్ గ్రహణ పరీక్షను వివరించండి. అదిఏమి చూపుతుంది?

   ............................................................................................

   ............................................................................................

   ............................................................................................

## 3.2.2 పరిసరాల పాత్ర

బాలికకు నాలుగు సంవత్సరాలు వచ్చేసరికి, తన ఇంట్లో మాట్లాడే భాషల్లో ధారాణంగా మాట్లాడగలదు. అనేక సహజ, రోజువారీ పరిస్థితులకు బహిర్గతం కావడంవలన భాషా సముపార్జన జరుగుతుంది.

ఒక బాలిక భాష మాట్లాడాలంటే భాషకు బహిర్గతం కావలసిన ప్రాముఖ్యతను జినీ, హెూమ్నా ఉదాహరణలు కనబరుస్తున్నాయి. ఏ భాషా వినిపించకపోవడం వలన జినీని మాటలు రాలేదు.అందుకు ప్రతిగా పరిసరాల నుంచి ఒకటికంటే ఎక్కువ భాషలను నేర్చుకుంది హెూమ్నా, కాబట్టి, భాషా పరిపుష్టి చెందిన పరిసరాలు, అంటే, పిల్లవాని సంరక్షకులు / పెద్దలు మాట్లాడుకుంటే వినగలగడం, తనతో మాట్లాడ్డం, పుస్తకాలు చదవి వినిపించడం, పాటలు పాడి వినిపించడం, ఇతర పిల్లలతో పరస్పర చర్య, సంగీతం వినడం, టి.వి. చూడడం, మొదలైనవి మానవ సహజ భాషా సముపార్జన సిద్దతను ప్రోత్సమించడానికి అసవరం.

ఇసాబెల్లా ఉదాహరణలో కూడా ఇది స్పష్టమైంది. తల్లితో చీకటి గదిలో ఒంటరిగా చాలాకాలం గడిపిన మూగ-చెముడు, భాషరాని ఇసాబెల్‌ను 1930లో ఒహాయోలో అరున్నర ఏళ్ళ వయసులో కనుగొన్నారు. అయితే సాధారణ పరిసరాల్లో భాషకు బహుర్గతం చేయడం వలన, చాలా త్వరగా ఆమె నేర్చుకుంది. సాధారణంగా ఆరు సంవత్సరాలు పట్టే అధ్యయనాన్ని రెండు సంవత్సరాల్లో పూర్తి చేసింది. ఎనిమిదిన్నర సంవత్సరాలు వచ్చేసరికి ఇతర పిల్లలతో పోల్చితే తేడాలేమీ కనిపించలేదు.

భాషా పరిసరాల ఆవశ్యకతతో బాటు, భాషా సముపార్జనకు ప్రకృతి పరంగా ఒక సమయం ఒక క్లిష్టమైన దశ, ఉంటుందనేది స్పష్టమైంది. ఇది ముఖ్యంగా 2 నుండి 14 సంవత్సరాల మధ్య మారుతూ ఉంటుంది. పిల్లలు శ్రమపడడం కూడా ఈ సమయంలో భాషా సముపార్జన చేయగలరు. ఇసాబెల్లా భాషా సముపార్జనను జినీ అనుభవంతో పోల్చినపుడు ఈ విషయం స్పష్టమౌతుంది. 13 ఏళ్ళ వయస్సులో జినీ భాషకు బహిర్గతం కాబడింది, కొన్ని సంవత్సరాల తర్వాత కూడా వ్యాకరణపరంగా సరైన వాక్యాలను మాట్లాడలేకపోయేది. భాషకు బహిర్గతం చేయబడిన రెండు సంవత్సరాలకే ఇసాబెల్లా అందుకుని, తన వయస్సు వారితో ఏ విధంగానూ తేడా లేకుండా ఉంది.

అనాథ శరణాలయాలు, సంస్థల వంటి భాషాపరంగా సరిగాలేని పరిసరాల్లో పెరిగిన పిల్లలకు, ప్రతి పిల్లవానితో సంకర్షణకు సంరక్షకులకు తగినంత సమయం ఉండదు. మిగిలిన పిల్లలలాగ మాట్లాడటం మొదలుపెట్టినా వారి భాష వెనుకబడుతుంది, నిర్మాణంలో తక్కువ వైవిధ్యం కనిపిస్తుంది. చెవిటి పిల్లల్లో దీనికి సంబంధించిన తీవ్ర అభివ్యక్తి కనిపిస్తుంది. మిగిలిన పిల్లల్లాగ ముద్దుమాటలు పలికినా, భాష వినపడకపోవడం వల్ల, వినికిడి యంత్రం అమర్చకపోతే వాళ్ళ మాట్లాడలేరు. అయితే, వాళ్ళు సంకేత భాష రూపొందించుకుంటారు. సంకేత భాష. కాబట్టి, ఒక భాష మాట్లాడాలంటే, పిల్లవాడు భాషను వినగలగాలి.. అయితే, భాష వింటే సరిపోదు. ఒక నిజమైన జీవిత సందర్భాంలో వినికిడి లోపం ఉన్న తల్లిదంరడులకు పుట్టిన మామూలు వినికిడి ఉన్న పిల్లవాడు టి..వి., రేడియోలకి తగినంత బహిర్గతం చేయబడ్డా మాట్లాడలేక పోయాడు, మాట్లాడుతున్నది గ్రహించలేకపోయాడు. మూడవ ఏడు వచ్చేసరికి సమర్థవంతంగా సంకేతి భాష వాడడంనేర్చుకునానడు – తన తల్లిదండ్రులతో సంకర్షణ భాషగా వాడాడు. కాబట్టి, భాష మాట్లాడుతున్న ఇతరులతో సంకర్షణ అవకాశాలు భాషా సముపార్జనకు చాలా ముఖ్యమని అర్థమౌతోంది.

తల్లిదండ్రులతో తమ సొంత దేశం నుంచి విదేశాలకు వెళ్లిన పిల్లలు, ఆ దేశంలోని భాషను అప్రయత్నంగా నేర్చుకోగలరు, కానీ, అక్కడికెళ్ళిన పెద్దవాళ్ళు అదొక సమస్యగా ఉంటుంది.

పరిసరాల పాత్రను తెలుసుకునేటప్పుడు మరొక ముఖ్యమైన ప్రశ్న – పెద్దలను అనుకరించడం ద్వారా గృహ భాషను పిల్లలు నేర్చుకుంటారా? అలా కాదని అనేక పరిశీలినలు నిరూపిస్తున్నాయి. వీటిని ఇక్కడ చర్చించుకుందాం.

పెద్దలను అనుకరించడం ద్వారా ఎలా మాట్లాడాలోపిల్లలు నేర్చుకుంటున్నారు, అంటే, తమ తల్దింద్రులు మాట్లాడ్డం విని ఆ తర్వాత పునరావృతం చేసుకుంటున్నారు. అప్పుడు పెద్దలూ, తల్లిదండ్రులు

పునరావృతం ఆచరణలోపెట్టి సూటిగా తప్పులను సరిదిద్దడం చేస్తారు. అయితే, పిల్లల భాషాసముపార్జనకు అటువంటి తప్పులను సరిదిద్దడం, ఆచరణలో పెట్టడం ఏమీ ప్రభావాన్ని చూపవని తెలుస్తోంది.

తల్లిదండ్రులు, పరిశోధకులు ప్రత్యక్షంగా సరిదిద్దుడం, పునరావృత ఆచరణ కృసి ద్వారా వచ్చిన ఫలితాలను పరిశీలిద్దాం. తండ్రి తన పిల్లవానికి 'పాప' అనడం నేర్పడం ఈ ఉదాహరణలో చూద్దాం.

తండ్రి : పాప

పిల్లవాడు : హప్ప

తండ్రి : పాప

పిల్లవాడు : హప్ప

(కనీసం రెండుమార్లు పునరావృతం)

తండ్రి : పాప

పిల్లవాడు : అప్ప

ఒకతండ్రి తన పిల్లవానికి 'పాప ఆయా' అనడం నేర్పించడం ఈక్రింది ఉదాహరణలో చూడవచ్చు.

పిల్లవాడు : పాప ఆయీ

తండ్రి : కాదు, 'పాప ఆయా'

పిల్లవాడు : పాప ఆయీ

తండ్రి : చెప్పు 'పాప ఆయా'

పిల్లవాడు : పాప ఆయీ

తండ్రి : కాదు, 'పాప ఆయా'

తండ్రి : చెప్పు, 'పాప ఆయా'

పిల్లవాడు దిక్కులు చూస్తూ, ప్రతిస్పందన ఉండదు.

(ఉదయపూర్‌లో ఉంటున్న వేర్వేరు పిల్లల తల్లిదండ్రుల ఉదాహరణలు),

పిల్లలకు ఎలా మాట్లాడాలో నేర్పడంలో బలవంతంగా పునరావృతం, అనుకరణ ఏ రకంగానూ పురోగతిని సాధించవని పై ఉదాహరణల ద్వారా మనకు అర్థమౌతోంది. మాట్లాడ్డం నేర్చుకుంటున్నపుడు పిల్లలు చేసే తప్పులను చాలాకొద్ది మాత్రమే తల్లిదండ్రులు సవరిస్తారని పరిశోధన ద్వారా నిరూపించబడింది. ఇంకా, వ్యాకరణ పరంగాసరైనదా అనేదానికంటే, ప్రకటన సరైనదా, కాదా అనే దానిని సరిదిద్దుతున్నారు. ఉదాహరణకు, 'మమ్మీ సోరహాహై' అని పిల్లవాడు అంటే తండ్రి సరిదిద్దాడు.

మరుసటి రోజు మంగళవారం మైనపుడు, 'కల్ సోమవార్ హై' అంటే దానిని సవరిస్తాడు.

చాలా తరచుగా తల్లిదండ్రులు 'వివరణ'లు వాడడం అనుకూలం కాదని తెలుస్తోంది. ఒక వయోజనుడు పిల్లవానితో మాట్లాడుతుంటే, పిల్లలు చెప్పేవి తరచుగా విస్తరణలు చేస్తారు. అయితే, భాషాభ్యసనానికి పిల్లలలతో క్రొత్త విషయాలమీద మాట్లాడ్డం ఉపయోగపడుతున్నట్లు తెలుస్తోంది. పిల్లలను తరచుగా 'సరిదిద్దడం' ఉపయోగం అనిపిస్తోంది. సంజ్ఞానాత్మకంగా సిద్ధంగా ఉన్నపుడే వారు నేర్చుకుంటారు.

**మీ అభ్యసనను పరీక్షించండి – 3**

1. తల్లిదండ్రులు ఏ రకమైన తప్పులను సరిదిద్దుతారు?

   (ఎ) వ్యాకరణ సంబంధమైన తప్పులు (బి) వాక్యానికి సంబంధించిన తప్పులు

   (సి) నిజానికి సంబంధించిన తప్పులు (డి) అనుకరణకు సంబంధించిన తప్పులు

2. ఈ క్రింది సందర్భాన్ని జాగ్రత్తగా చదవండి.

   పిల్లవాడు : నాన్న, ఇంకో చెయో కావాలి

   తండ్రి : అంటే, వేరే చెయో కావాలా?

   పిల్లవాడు: అవును, దయచేసి ఇంకో చెయో ఇవ్వు నాన్నా

   తండ్రి : 'వేరొక చెయో' అని చెప్పగలవా

   పిల్లవాడు : వేరొక ...... ఇంకో.... చెయో

   తండ్రి: 'వేరొక' అనూ

   పిల్లవాడు : వేరొక

   తండ్రి : 'చెంచా'

   పిల్లవాడు : 'చెంచా'.

   తండ్రి : 'వేరొక చెంచా,'

   పిల్లవాడు : వేరొక... చెంచా. ఇప్పుడు నాకివ్వు ఇంకో చెంచా (బ్రెయిని, 1971)

   (ఎ) పిల్లవానికి తండ్రి ఏమి నేర్పాలనుకున్నాడు?

   (బి) అతను అందులో ఉత్తీర్ణుడయ్యాడా?

   (సి) పిల్లలు భాష ఎలా నేర్చుకుంటారనే విషయంపై పై ఉదాహరణ ఏమి చెబుతోంది?

3. పిల్లల భాషా సముపార్జనలో ఈ క్రింది వాటిలో ఏవేవి ఉపయోగపడతాయి?

(ఎ) పిల్లవానిని మాట్లాడనీయని గృహ పరిసరాలు

(బి) ఇతర పిల్లలతో ఆడుకోవడం

(సి) పెద్దలు మాట్లాడుతుంటే వినడం

(డి) పిల్లలను సరైన వాక్యాలు పునరావృతం చేయమనడం

(సి) పిల్లలు చెప్పినది పునరావృతం చేయడం

భాషా సముపార్జన సుమారుగా నిర్ధిష్ట దశలలో జరుగుతుందని, ఈ ప్రక్రియలో పిల్లలు చేసే తప్పుల ఆధారంగా, కేవలం పెద్దలను అనుకరించడం ద్వారా పిల్లలు భాషను నేర్చుకోలేరని నిరూపించబడింది.

## 3.2.3 భాషా సముపార్జన దశలు

భాషా సముపార్జనలో పిల్లలు కొన్ని నిర్దిష్ట 'దశల' ద్వారా ప్రయాణిస్తారు. పిల్లలు ఒక్కొక్క దశ చేరుకోనే వయసులో అంతరాలుండొచ్చు, కానీ, దశల వరుస క్రమం అదే ఉంటుంది.

### కూతపెట్టడం

ఆరు వారాల ప్రాంతంలో పిల్లవాడు కూతపెడ్తాడు. ముందుగా ఈ శబ్దాలు ఒక అచ్చుల దండలాగ అనిపిస్తాయి. ఊ, ఈ. నాలుగు నెలల ప్రాంతంలో హల్లులు ప్రారంభమౌతాయి, తరచుగా వినేవి – కూ, గూ.

### ముద్దు మాటలు

ఆరు నెలల ప్రాంతంలో, పిల్లవాడు సాధారణంగా కూరునేటప్పుడు, ముద్దుమాటలు పలుకుతాడు. 'గీ–గీ', 'కా–కా', 'మా–మా', 'పా–పా', 'మీ–మీ', వంటి చాలా వరకూ ఏక హల్లులు, అచ్చుల సమూహాలను వివిధ అచ్చులు, హల్లులను ఉత్పత్తి చేయడం మొదలెడతారు ఈ వయసులో. సుమారు తొమ్మిది, పది నెలల వయసులోఈ జతచేయడంలో మార్పు వచ్చి 'బాబా–గా–గా' నుంచి తర్వాత కొన్ని నెలల్లో సంక్లిష్టమైన 'మిమ్–మిమ్–మై–యా' ద్వారా తమ ఉద్వేగాలను ప్రదర్శించడం, పట్టుబట్టడం, అనుకరణకు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. పిల్లలు తమతో మాట్లాడుతున్నారనీ, తరచూ ప్రతిస్పందిస్తూ ఉంటారు తల్లిదండ్రులు. భాషలో ప్రతిచర్య పాత్రను కొంత వరకూ పిల్లలు అనుభవించగలరు.

### ఏక పద దశ

సుమారు ఒక సంవత్సరం వయసులో మొదట గుర్తించదగిన పదాలను పిల్లలు ఉత్పత్తి చేస్తారు.

ఇవి చాలా వరకూ తమ చుట్టూ ఉన్న ప్రజలు, కనిపించే వస్తువులకు సంబంధించిన పేర్లు – మామా, పాపా, అన్న, అక్క, పిచుక, బొమ్మ, వంటివి. ఈ దశలో సాధారణంగా వద్దని చెప్పడం, అయిపోయిందనీ, ఇవ్వమనీ అడుగుతారు. ఏక పదాన్ని ఒక వాక్యంగా వాడుతున్నారు కనుక సాధారణంగా ఈ దశను 'ఏకపద' దశగా పేర్కొన్నారు. ఉదాహరణకు, 'నాకు నీళ్లు కావాలి' అని చెప్పడానికి బదులు పిల్లవాడు కేవలం 'నీళ్ళు, నీళ్ళు' అనవచ్చు. నిజానికి, అనేక అభివ్యక్తీకరణలకు కేవలం 'మా–మా' అనవచ్చు. అటువంటి ఉచ్చారణలకు సరిపడే అర్థాన్ని తల్లిదండ్రులు గుర్తించి ఆ సందర్భానుసారంగా చేస్తారు.

ఈ పదాలకు పెద్దలిచ్చే అర్థాలతో పోల్చితే, అతి ఎక్కువ సాధారణీకరణ, అత్యల్పసాధారణీకరణ, రెండింటి వలనా పిల్లలు అనేక 'తప్పులు' ఈ దశలో చేసే వయసు ఇది. ఉదాహరణకు, సాధారణీకరణ ఎక్కువగా చేయడం వలన నాలుగు కాళ్ళన్న ప్రతీ జంతువునూ 'కుక్క' అని పిలుస్తాడు. అదేవిధంగా, 'బాతు' అంటే తన బొమ్మ బాతు ఒకటేనని తక్కువ సాధారణీకరణ చేస్తాడు.

ద్విపద స్థాయి

ఏడాదిన్నర వచ్చేసరికి, పిల్లవాడు సుమారు 50 పదాలతో కూడిన పదజాలం కలిగే, రెండేసి పదాలను కలిపి ఉచ్చరణ చేయడం మొదలపెడతాడు. దూద్ నహి, ఖాగా నహి (వ్యతిరేకాలు), దూద్ ఖతం (అయిపోయింది), బాల్‌దేదో (అడగడం), వంటి మొదటి ద్విపదాల ద్వారా మునుపటి ఏక పదాలవలె అదే అర్థం వచ్చేటట్లు ప్రకటిస్తాడు. మమ్మీ ఖానా (అమ్మ నాకు రొట్టి కావాలి), జిజు మరా (జిజూ నన్ను కొట్టాడు), ఘమనే జానా (నేను బయటికెళ్ళాలి), పాప ఫోన్ (నాన్న ఫోన్), దూద్‌పీనా (నాకు పాలు కావాలి), వంటి పదాలకు కొత్త అర్థాలు వస్తాయి ఈ స్థాయిలో.

ఈ స్థాయిలో పిల్లల ఉచ్చారణ తమ చుట్టు ప్రక్కల వారు మాట్లాడే భాషాలో వాక్య నిర్మాణాన్ని పోలి ఉంటుంది. ఈ భాషను టెలిగ్రాఫిక్ భాష అని కూడా అంటారు. టెలిగ్రాఫీకి భాషను చాలా పోలిక ఈ సందేశాల్లో కేవలం విషయం కలిగిన పదాలు, అంటే, ధూద్, మమ్మీ, ఖానా, పాపా, మారా, ఫోన్, మొదలైన పదాలు, శబ్దాలు కలగుంటాయి. 'నే, హై, పర్, సే' వంటి చిన్న పదాలు ఉపయోగించకపోయినా, 'యాన్, ఆన్, ఇయాన్' వంటి బహువచన పదాంతాలు, 'రాహే' వంటి జరుగుతున్న కాలాన్ని సూచించేది ఉండకపోయినా అర్థమౌతుంది.

ఈ స్థాయిలో పిల్లలు పెద్దలు చెప్పిన వాక్యాలను తీసుకుని ఉచ్చరించడం ద్వారా అనుకరణ మొదలుపెడ్తారు ఉదాహరణకు, 'పాపా జా రహాహై'కి బదులు 'పాపా జా' అనీ, 'హమ్ ఘమ్‌నే జా రహేహై' బదులు 'ఘమ్‌నే జా' అంటారు పిల్లలు.

## పొడుగాటి ఉచ్ఛారణలు

కాలంతోబాటు, పిల్లల వాక్యాల పొడవు పెరుగుతూ, 2 నుంచి 4 సంవత్సరాలు వచ్చేసరికి వివిధ వ్యాకరణ రూపాలు సముపార్జిస్తారు. ఆసక్తికరమైన సంగతేమిటంటే, చాలామందిపిల్లలు ఈ రూపాలను సుమారుగా అదే క్రమంలో సముపార్జిస్తారు. 1973లో బ్రౌన్, 1973లోనే ఇద్దరు

'డి విల్లర్లు' చేసిన పరిశోధన అధ్యయనాల్లో, ఆంగ్ల బాష మాట్లాడే ఇళ్ళలోని పిల్లలు కొన్ని వ్యాకరణ రూపాలను త్వరగా మరికొన్నింటిని తర్వాత, 'నేను పాడుతున్నాను' లో జరుగుతున్నా కాలం రూపం, 'నీలం చెప్పులు, చెడ్డ కుక్కల' లోని బహువచన పదాలు, 'నాన్న కారు' అనే చెందినదనే ఉద్దేశ్యం 'అతను ఆపిల్ కావాలంటున్నాడు' వంటి మూడో వ్యక్తికి చెందినదనే ఉద్దేశ్యం కంటే ముందుగా నేర్చుకుంటారు. 'వచ్చాడు', 'వెళ్ళాడు' 'చూచాడు' వంటి భూతకాలపు క్రమ రహిత క్రియా పదాలు, 'ప్రేమించాడు', 'ఆడాడు', 'పనిచేశాడు' వంటి కమమైన క్రియా పదాలకంటే ముందుగా నేర్చుకుంటారు. భూతకాలపు సముపార్జనను శ్రద్ధగా అధ్యయనం చేస్తే, క్రమ రహిత రూపాలు, అత్యంత సాధారణీకరణ రూపాలు 'comed', 'goed' మొదలైనవి క్రమంగా సరైన రూపాలు 'came', 'went' పదాలతో, క్రమమైన భూతకాలపు క్రియలతో మార్చబడతాయి.

భాషా సముపార్జనలో పిల్లలు కనబరచే స్థాయిల్లో పోలికలు, భ్రమింపజేసే వ్యత్యాసాలు ప్రాముఖ్యత చాలా ముఖ్యమైనది. కేవలం అనుకరణ, అభ్యాసం ద్వారా భాషా సముపార్జనలో నిష్ణాతులు కావచ్చుననేది తప్పుడు అభిప్రాయం. అలాగే అయితే, భాషా సముపార్జనలో పిల్లలందరూ ఒకే రకమైన స్థాయిల్లో అనుసరించడం కాదు, 'comed', 'goes' వంటి బేసి రూపాలు, 'came', 'went' వంటి సరిరూపాలతో ఎన్నటికీ మార్పు చేయలేము. ముగింపుగా, పిల్లలు మాట్లాడ్డం మొదలు పెట్టినప్పటి నుంచీ, తాము మాట్లాడే భాష(ల)కు కొన్ని సూత్రాలుంటాయని గ్రహిస్తారని పిస్తుంది. పిల్లలు భాష మాట్లాడ్డం నేర్చుకునేటప్పుడు చేసే తప్పులను సరిదిద్దుకోవడంలో ఈ సూత్రాలను గ్రహిస్తారని మనకి నిరూపితమౌతోంది. ఎప్పుడు చూసినా పెద్దలతో వ్యత్యాసం ఉన్నా భాషంటే కొన్ని పదాలు గుంపుకాదు కొన్ని సూత్రాలకి లోబడి ఉంటుందనే గ్రహిస్తారు. అనేక సంక్లిష్ట నిర్మాణాలు, పోలిన రూపాలకు మొదటి రోజు నుంచీ, అనేక భాషలకు పిల్లవానిని బహిర్గతం చేసినా, భాషలు కలగలిసినా, సూత్రాలతో బంధించి ఉంచుతాడు.

**పునశ్చరణ ప్రశ్నలు**

1. అతి సాధారణనీకరణ పిల్లలు ఏ స్థాయిలో చేస్తారు?

   (ఎ) కూతబెట్టడం (బి) ముద్దు మాటలు

   (సి) ఏక పద స్థాయి (డి) ద్విపద స్థాయి

2. టెలిగ్రాఫిక్ భాష అంటే ఏమిటి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

నోట్స్

3. మీ అనుభవం ద్వారా, ఏకపద స్థాయిలో పిల్లలు మాట్లాడే పదాలు ఏవో ఆలోచించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

4. మీ అనుభవంలో పదాలు నేర్చుకోవడంలో మూడేళ్ళ పిల్లవాడు చేసే అతిసాధారణీకరణకు ఒక ఉదాహరణ ఆలోచించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

5. ఇంట్లో అంగ్లభాష మాట్లాడే పిల్లవాడు, బహుళ పద సముపార్జనలో ఈ క్రింది స్థాయిల్లో పయనిస్తాడు.

- ముందుగా, మనిషి - మనుషులు, కాలు-కాళ్ళు, వంటి క్రమ రహిత బహుళాలను నేర్చుకుంటాడు.
- పిల్లలు, సంచులు వంటి క్రమ రూపాలను నేర్చుకుంటాడు.
- కాలు, మనిషి వంటి వాటి బహుళపదాలు, సూత్రాల ద్వారా అతి సాధారణశీకరణం ద్వారా నేర్చుకుంటాడు.
- అతి సాధారణీకరణ, బహుళ పదాలను సరిదిద్దుకోవడం, సరైన పదాలను ప్రయోగించడం నేర్చుకుంటాడు.
- పిల్లలు భాషాధ్యయనం ఎలా చేస్తారనే విషయం మీద ఏమి చెబుతోంది?

## 3.3 ద్వితీయ భాషా సముపార్జన, అభ్యసనం

పిల్లలు బడికి వచ్చేసరికి తమ ఇంట్లో మాట్లాడే భాషల్లో ధారాళంగా మాట్లాడగలరు. కొంతమందికి ఇంట్లో మాట్లాడే భాషే బడిలో బోధనా మాధ్యమమౌతుంది. కాని మరికొంత మందికి బోధనా మాధ్యమం కొత్తగా ఉంటుంది. ఉదాహరణకు, ఒక బిహార్ పిల్లవాని ఇంట్లో భోజ్‌పురి లేదా మైథిలి మాట్లాడుతూ ఉండొచ్చు కానీ హిందీ బోధనా మాధ్యమంగా కల పాఠశాలకు వెళ్ళవచ్చు. బెంగాల్‌లో ఇంట్లో సంథాలి లేదా నేపాలి భాష మాట్లాడే పిల్లవాడు బెంగాలీ పాఠశాలకు వెళ్ళవచ్చు. పై రెండు సందర్భాల్లో పిల్లవాడు ప్రాథమిక పాఠశాల తరగతుల్లో ఆంగ్లం నేర్చుకోవలసిరావచ్చు. హిందీ, బెంగాలీ, ఆంగ్లం ఇవన్నీ ఈ పిల్లలకు ద్వితీయా భాషలు.

పై సన్నివేశాల్లో ద్వితీయ భాష సముపార్జన ఒక సవాలుగా మారుతుంది. పిల్లల ఇంటి పరిసరాల్లో ఈ భాష ఎదురుపడకపోవచ్చు లేదా చాలా తక్కువగా వాడవచ్చు. పాఠశాల సమయంలో మాత్రమే ద్వితీయ భాషకు పిల్లలు కొన్ని గంటలు మాత్రమే బహిర్గతమౌతారు. ముఖ్యంగా ఆంగ్ల భాషకు బహిర్గతం అయ్యే అవకాశాలు లేవు, ఉపాధ్యాయునికి ఆ భాష రాకపోవచ్చు. మొదటి భాష లాగ ద్వితీయ భాషల 'సముపార్జన' చేయగలరా అనే విషయాన్ని ఈ విభాగంలో చర్చించుకుందాం. అలా చేసేటప్పుడు, తరగతిగదిలో ద్వితీయ భాషా సముపార్జనను ప్రభావితం చేసే వివిధ కారకాల గురించి చర్చించుకుందాం, ద్వితీయ భాషలలో 'అభ్యసన' పాత్రని చర్చించుకుందాం. పిల్లలు నేర్చుకున్న భాషలు ద్వితీయ భాషాభ్యసనానికి అంతరాయం కలిగిస్తాయనే సాధారణ అపోహను విమర్శనాత్మక పరిశీలన చేసి ముగించుదాం.

## 3.3.1 ప్రథమ భాషలాగ ద్వితీయ భాషల సముపార్జన సాధ్యమా?

ఈ ప్రశ్నకు జవాబు చెప్పేముందు, 'భాషాధ్యయనం', 'భాషా సముపార్జన' పదాల మధ్య వ్యత్యాసాన్ని చర్చిద్దాం.

భాషాధ్యయనం చేసేటప్పుడు మన ఇంట్లో, ఇరుగుపొరుగులో వినడం, సహజ సంభాషణ సన్నివేశాల్లో పెంపొందించుకున్న నైపుణ్యాన్ని భాషా సముపార్జన అంటారు. అయితే, ఒక తరగతి గదిలో స్పష్టమైన బోధన ద్వారా ఒక భాష నియమాలు, పదజాలం అభ్యసనం చేయడం ద్వారా నైపుణ్యం పెంపొందించుకుంటే దానిని భాషాధ్యయనం అంటారు.

"భాషా సముపార్జన ఒక ప్రక్రియ, ప్రథమ భాష పెంపొందించుకోడానికి పిల్లల సామర్థ్యంలా, ఒకటే కాకపోయినా, పోలినది. భాషా సముపార్జన ఒక ఉపచేతన ప్రక్రియ; భాషా సముపార్జన చేసేవారు సాధారణం భాషా సముపార్జన చేస్తున్నామనే వాస్తవాన్ని తెలుసుకోవడమేకాక వారికి (ఈ ప్రక్రియలో) భాషను భావ ప్రసారానికి ఉపయోగిస్తున్నామనే యదార్థం తెలిసుంటుంది. మనం సముపార్జన చేసిన భాషల నియమాలు సాధారణంగా చేతనంగా తెలిసుండనవసరం లేదు. అందుకు బదులుగా, 'సరైనదనే' అనుభూతి చెందుతాము. వ్యాకరణపరంగా వాక్యం సరిగానే 'వినిపిస్తుంది', సరైనదనే అనుభూతి, పొరపాట్లు తప్పుగా భావించడం, మనం ఏ నియమాన్ని అతిక్రమించామనేది చేతనంగా మనకి తెలియకపోయినా జరుగుతుంది. సముపార్జనను వివరించడానికి ఇతర మార్గాలు – అవ్యక్త అభ్యసనం, అనియత అభ్యసనం, సహజ అభ్యసనం. అ సాంకేతిక భాషలో, సముపార్జన అంటే ఒక భాషను "గ్రహించడం" అని ద్వితీయ భాషలో నైపుణ్యాభివృద్ధి రెండు మార్గాల గురించి చెబుతూ క్రషన్ చెప్పారు.

ద్వితీయ భాషలో నైపుణ్యాభివృద్ధి సాధించడానికి రెండవ మార్గం భాషాధ్యయనం. ఇక నుంచి "అధ్యయనం" అనే పదాన్ని ద్వితీయ భాష చేతన జ్ఞానం, నియమాలు తెలిసుండటం, వాటి అవగాహన, వాటి గురించి మాట్లాడటాన్ని సూచిస్తుంది. అసాంకేతిక పదాలలో, అధ్యయనం అంటే చాలామంది ప్రజలకు "వ్యాకరణం" "నియామాలు"గా పిలువబడేవి తెలిసుండటం. భాషాజ్ఞానం, అవ్యక్త అభ్యసనం, వంటివి పర్యాయ పదాలు (క్రషన్, 1982: 10).

భాషా సముపార్జనకు పిల్లలకు అపారమైన శక్తి ఉన్నదని మొదటి విభాగంలో మనం చూసాము. సహజ పరిసరాలకు వారు బహుర్గతం కావడం వలన, ఇంటి పరిసరాల నుంచి బాల్యంలో కనీసం రెండు భాషలు చాలా మంది పిల్లలు నేర్చుకుంటారు, హెూమ్నా లాంటివారు ఎక్కడ భాషలు నేర్చుకుంటారు. భాషా సముపార్జనకు పిల్లవానికున్న అపారమైన సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే, సాధారణంగా, రోజువారీ బహిర్గతం పొందితే, తగినంత స్పందన పొందితే, ద్వితీయ భాష కూడా సముపార్జించడం ఏమంత కష్టంకాదు.

తమ సొంత దేశాలని విడిచిపెట్టి, కుటుంబంతో సహా విదేశాల్లో నివసిస్తున్న పిల్లల ఉదాహరణలో ఈ విషయం స్పష్టంగా మనం చూడవచ్చు. ఉదాహరణకు, భారతదేశం విడిచిపెట్టి అమెరికాలో స్థిరపడిన హిందీ మాట్లాడే పిల్లలు, పాఠశాలలో ఆంగ్లం వినడం, తమ తోటివారు, ఉపాధ్యాయులతో ఆ భాషలో పరస్పర చర్య, ఇంకా మార్కెట్ ప్రదేశాలు, టి.వి., మొదలైన వివిధ చోట్ల సముపార్జన చేస్తారు. ఆ విధంగా ద్వితీయ భాషకు ఎంత బహిర్గతమైతే భాషా సముపార్జనకు అంత ఎక్కువ అవకావాలుంటాయి.

అయితే, ద్వితీయ భాష సముపార్జనకు పిల్లలకు సహాయం చేయడమంటే ఉపాధ్యాయులకు ఒక సవాలుగా నిలుస్తుంది. ద్వితీయ భాషకు ఏమార్పు లేకుండా ప్రథమ భాషలాగే భాషా పుష్టి కలిగిన పరిసరాలు లభించవు. భారతదేశంలో ఆంగ్ల భాష లాంటి సందర్భాల్లో, పాఠశాలలో కేవలం 30 నిమిషాలు అంతకంటే తక్కువ సమయానికి నియంత్రించబడిన బహిర్గతం వలన, ఉపాధ్యాయులు కూడా ఆ భాషలో అనర్గళంగా మాట్లాడలేరు. ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది.

## 3.3.2 ద్వితీయ భాష "సముపార్జన"కు పిల్లలకు మనం ఎలా సహాయపడగలం?

సవాలేఐనా, తమ ఇంటి భాషల సముపార్జనకు పిల్లలకు భాషా పరిపుష్టి పరిసరాల వంటివి అందించడం, జవాబులో ముఖ్య భాగంగా మిగిలింది. ద్వితీయ భాషలో పిల్లలకు "సమగ్రమైన పెట్టుబడి" అవసరమని కషెన్ అంటారు. పిల్లలు అవగాహన చేసుకునే భాషను వాడడం వారికి సవాలుగా ఉండేదే. "సమగ్రమైన పెట్టుబడి" అంటారు. భాషను సమగ్రవంతంగా చేయాలంటే సహజమైన పిల్లలకు అర్థవంతమైన సంభాషణ పరిస్థితులు కల్పించడం తద్వారా పిల్లలు సవాలును ఎదుర్కొనేటట్లు చేయడం చాలా ముఖ్యమైనది. ఉదాహరణకు, మీ తరగతిలో పిల్లలకు కొన్ని ఆంగ్ల పదాలు తెలిసుంటే, ఈ పదాలను ఉపయోగించి వాక్యాలను వారికి అర్థవంతంగా చేయడమే "సమగ్రమైన పెట్టుబడి" అవుతుంది. నల్లబల్ల తుడపండి, పెన్సిల్ తీసుకోండి, పటాలనుంచి చదవండి, మొదలైన సూచనలు ఉపాధ్యాయుడు పిల్లలకు ఇస్తూ, ఉపాధ్యాయుని చర్యలు, ప్రదర్శనల సహాయంతో నల్లబల్ల, పెన్సిల్, పటం అని వారికి తెలుసున్న పదాల చుట్టూ నిర్మాణం చేస్తే పిల్లలకు ఉపయోగపడుతుంది. కాబట్టి, సూచనల రూపంలో పిల్లలకు తెలిసిన పదాలు ఉపయోగించి ఉపాధ్యాయుడు "సమగ్రమైన పెట్టుబడి" అందించడం, ఇస్తున్న సందర్భాన్ని బట్టి సూచనలు అర్థం చేసుకోవడమనేది ఒక సవాలుగా ఉంటుంది. ముందుగా నిర్మాణం / వ్యాకరణ సూత్రాలను అభ్యసించి పిల్లలు భావప్రసారం అభ్యాసం చేయడమనే

సంప్రదాయకమైన భాషాబోధనా పద్ధతులు కాక, ద్వితీయ భాషా సముపార్జనకు' అర్థం చేసుకోవడంనుంచి నిర్మాణం' అవసరం.

ధారాళంగా మాట్లాడడమనేది ప్రత్యక్షంగా నేర్పేదికాదు. అది దానికదే, కొంత కాలానికి బయల్వెడలుతుంది. అత్యుత్తమ మార్గం, బహుశా ఏకైక మార్గం, మాట్లాడ్డం నేర్పాలంటే, క్రషెన్ దృష్టిలో సమగ్రమైన పెట్టుబడి కల్పించడం తేలికైనది. "సిద్ధంగా" ఉన్నానని నేర్చుకునే వాడికి అనిపించినపుడు మొదటి భాషణ వస్తుంది. అయితే, వేర్వేరు ప్రజలకు సుమారు వేర్వేరు సమయాల్లో ఈ సంసిద్ధత స్థితి వస్తుంది. మొదటి భాషణ, అంతేకాక, వ్యాకరణ పరంగా ఖచ్చితమైనది కాదు. నేర్చుకునేవాడు వింటుంటే, పెట్టుబడిని అవగాహన చేసుకుంటుంటే ఖచ్చితత్వం కొంత కాలానికి అభివృద్ధి చెందుతుంది. (క్రషెన్, 1982 : 22)

'సమగ్రమైన పెట్టుబడి' అవసరంతోబాటు ద్వితీయ భాష సముపార్జనలో ఇంకొన్ని కారకాలు కూడా ప్రభావితం చేస్తాయి. నేర్చుకోవలసిన లక్ష్యా భాష అభ్యసనానికి పిల్లల్లో ప్రేరణ, వారి ఆత్మ విశ్వాసం, వారి జిజ్ఞాస అభ్యాసన గురించి సాధారణ అతురత, భాష పట్ల వారి వైఖరి, ఇవన్నీ భాషాధ్యయనాన్ని ప్రభావితం చేస్తాయి. ద్వితీయ భాషా సముపార్జనను ఈ కారకాలు ఆటంకం కలిగిస్తాయి, లేదా ప్రోత్సహిస్తాయి.

తక్కువ ప్రేరణ, తక్కువ ఆత్మవిశ్వాసం, తక్కువ జిజ్ఞాస స్థాయి ఉంటే లక్ష్య భాషలో 'సమగ్రమైన పెట్టుబడి' ప్రజలకు సమకూర్చినా, వారు సముపార్జనలో సఫలీకృతులౌతారని లేదని అనేక పరిశోధనల్లో తేలింది. సాధారణంగా అభ్యసనానికి సంబంధించి అతురత స్థాయి ఎక్కువగా ఉన్నా భాషా అభ్యసన ప్రక్రియ వేగం తగ్గిపోవచ్చు.

విద్యార్థుల ప్రేరణ ఆత్మ విశ్వాసం, వైఖరుల మీద ఉపాధ్యాయునికి ఎక్కువ నియంత్రణ లేకపోయినా, తరగతిలో "సమగ్రమైన పెట్టుబడి"ని ఆమె / అతను అందించాలి. ఏ విధమైన భయం లేదా బెఱుకు లేకుండా పిల్లలు అభ్యసించే పరిసరాలు సృష్టించడం అవసరం. క్రషెన్ దృష్టిలో "అతి తక్కువ అతురత పరిస్థితుల్లో, సమగ్రమైన పెట్టుబడి ద్వారా సహాయం అందిచేవాడు సమర్థవంతమైన భాషా ఉపాధ్యాయుడు". (క్రషెన్ 1982: 32).

## 3.3.3 ద్వితీయ భాషలో నైపుణ్యం పెంపొందించుకోవడంలో "అభ్యసన" పాత్ర ఏమిటి?

ఒక భాషా సూత్రాలు అభ్యసించడం, ఆ భాషలో ధారాళంగా పిల్లలు మాట్లాడడానికి దోహదపడే భాషా సముపార్జన ప్రక్రియబదులు కాదు. పిల్లలు సరిగా రాస్తున్నారా లేదా, మాట్లాడుతున్నారా లేదా, అని పురోగతిని పర్యవేక్షించడానికి సహాయపడుతుంది. క్రషెన్ దృష్టిలో, "సాధారణంగా ద్వితీయ భాష ఉచ్చారణను, 'ప్రారంభించే' సముపార్జన మన ధారాళానికి కారణమౌతుంది. పర్యవేక్షణ, సంపాదకత్వం ఒకటే అభ్యసన కార్యం. సముపార్జన వ్యవస్థ ద్వారా "ఉత్పత్తి" కాబడిన, ఉచ్చారణ రూపంలో మార్పులు తీసుకురావడానికి మాత్రమే అభ్యసన రంగంలోకొస్తుంది. మాట్లాడ్డం లేదా

రాయడానికి ముందు లేదా (స్వయంగా సరిదిద్దుకున్న) తర్వాత ఇది జరుగుతుంది." (క్రషెన్, 1982:15).

చేతన అభ్యసనంలోని సూత్రాలు, వ్యాకరణ పర్యవేక్షణకు ఉపయోగపడాలంటే, ఆమెను సరిదిద్దడానికి ఈ సూత్రాల గురించి ఆలోచించడానికి తగినంత సమయం ఆ వ్యక్తికుండాలి. ఆమె మాట్లాడుతున్నా దానిలో నిరంతరం సరైన దృష్టిపెట్టడం అవసరం. సాధారణంగా ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటుంటే, సరైన దానికంటే ధారాళత ముఖ్యం. నిజానికి, ఒక వ్యక్తి తన భాషణపై పర్యవేక్షణ కలిగుండాలంటే అది అసహజమైన బెఱుకులో, శ్రద్ధ పెట్టడం కుదరదు. అయితే, మనం రాస్తున్నప్పుడు, దాని గురించి ఆలోచించి, సరైనదా కాదా అని ఆలోచించే సమయం ఉంటే పర్యవేక్షణ ఉపయోగపడుతుంది.

**మీ అభ్యసనను పరీక్షించండి – 5**

1. ద్వితీయ భాషా సమపార్జన సాధారణంగా ఎప్పుడు మొదలవుతుంది.

   (ఎ) వ్యక్తికరణ (బి) అవగాహన

   (సి) స్వీయ విశ్లేషణ (డి) తప్పు/ఒప్పుల విశ్లేషణ

2. నీవు వేటిని ద్వితీయ భాషలుగా పరిగణిస్తావు?

   ............................................................................................

   ............................................................................................

   ............................................................................................

3. మీ బడికి వచ్చే ద్వితీయ భాషలేవి?

   ............................................................................................

   ............................................................................................

   ............................................................................................

4. ద్వితీయ భాషా సముపార్జనకు పిల్లలకు ముఖ్యమైన కారకాలు ఏవి?

   ............................................................................................

   ............................................................................................

   ............................................................................................

### 3.3.4 మన ప్రథమ భాష, ద్వితీయ భాషఅభ్యసనానికి ఆటంకమా?

ద్వితీయ భాషా సముపార్జనలో పిల్లలు చేసే చాలా తప్పులు వారి ప్రథమ భాష దాని వ్యాకరణం, పదజాలం, శబ్దాలు (ఫోనాలజి) వలన అనుకుంటుండేవారు కొంత కాలంలగా, హిందీ ప్రథమ

భాషగా, ఆంగ్లం ద్వితీయ భాషగా ఉన్న పరిస్థితిలో దీనిని గూర్చి చర్చించుకుందాం.

నోట్స్

### వ్యాకరణం

హిందీ, ఆంగ్ల వాక్యాల మధ్య తేడా ఏమిటంటే, హిందీ వాక్యంలో క్రియా పదాన్ని ఆఖరిలో ఉంచుతారు. ఆంగ్లంలో వాక్యం మధ్యలోఉంటుంది.

ఉదాహరణకు:

మై సేవ్ <u>ఖా రహాహు</u>

<u>I am eating</u> an aplle

అయితే, స్థానిక హిందీ మాట్లాడేవారికి ఆంగ్లం అభ్యసించడానికి ఇది సమస్యగా పరిణమించినట్లు లేదు. 'I an apple am eating' అని హిందీ స్థానికంగా మాట్లాడేవారు అనడం ఎప్పుడూ వినలేదు. హిందీలోలాగ వాక్యాంతంలో క్రియాపదం ఉంది.

ద్వితీయ భాష అభ్యసనలో పిల్లలు చేసే అనేక 'తప్పులు' ప్రథమ భాష కలిగించే ఆటంకము వలన కావని ఎన్నో పిరశోధనలు నిరూపించాయి. పిల్లలూ, పెద్దలూ కూడా వారి ప్రథమ భాష ఏదైనా, ద్వితీయ భాషా సూత్రాల సముపార్జనలో 'సహజ వరుస' అవలంబిస్తారు. తమ ప్రథమ భాష సముపార్జనలో వారు పాటించే క్రమ పోలిక విధంగానే ఉంటుంది. కాబట్టి, వివిధ ప్రథమ భాషలు మాట్లాడే స్థానికులు ఆంగ్ల భాష సముపార్జనలో, కొనసాగుతున్నాయనే రూపం 'ing', బహుళ పదం 's', మూడోవ్యక్తి ఏకవచనం 's' చెందినది 's' కంటే చాలా ముందుంగానే సముపార్జిస్తారు. వాటిలో 1974లో దూలె, చైనా, స్పెయిన్ పిల్లలపై నిర్వహించిన అధ్యయనం చాలా ప్రస్ఫుటమైనది.

ఒకే నిర్మాణ సముపార్జనలో పిల్లలు చేసే తప్పులను ఒకే 'సహజ క్రమం'లో కూడా చూడవచ్చు. ఉదాహరణకు, వాక్యానికి ముందే పదంలోనే విద్యార్థులు ప్రతికూలతను నేర్చుకుంటారు.

<u>Not</u> like it now. Ravem (1974)

తర్వాత స్థాయిలో, క్రియకి ముందు తిరస్కరణను పెడతారు.

I no like this one. Cancino et al (1975)

ఒకే ద్వితీయ భాషా సముపార్జనలో వేర్వేరు స్థానిక భాషల పిల్లలు అనుభవించే దశలలో ఏకరూపత, ప్రథమ భాషా సముపార్జనలో అవే పోలిక దశలు ఉండటం చూస్తుంటే, మనమంతా భాషా సముపార్జన ఒకే సహజ ప్రక్రియలో జరుగుతుందనీ, ఈ తప్పులు కేవలం ప్రథమ భాష ఆటంకము వలన కాదని తెలుస్తోంది.

### పదజాలం

ఒక భాషలో పదజాలం అది మాట్లాడబడుతున్న సాంఘిక-సాంస్కృతిక పరిసరాల వలన

ప్రభావితమౌతుంది, ఉదాహరణకు, భారతదేశంలో ఆంగ్లం వాడకందారులు, తోటి భారతీయులతోటి సంభాషించడానికీ, భారతదేశ పరిస్థితుల్లోనే వాడతారు. ఉదాహరణకు:

- దీపావళి రోజు ఒక వ్యక్తి గుడికి వెడతాడు, పూజారి ప్రసాదం ఇస్తారు. తనకంటూ కుర్తా పైజామా భార్యకు చీర కొనుకుంటాడు. ఇంటి చుట్టూ దీపాలు వెలిగిస్తారు. వివిధ మిఠాయలు – జిలేబి, రసగుల్లా వంటివి తింటారు.
- భారతదేశమంతటా నిర్వహించబడుతున్న ధర్మాలు, బంద్‌లకు సంబంధించిన వార్తలతో వార్త పత్రిక నిండిపోయింది.
- పెళ్ళికోసం షామియానాను అందంగా అలంకరించారు.
- అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత ఫెరా, కన్యాదానం జరుగుతాయి.

(దీపావళి – హిందువుల దీపాల పండుగ, ప్రసాదం – హిందూ దేవాలయాల్లో ఇచ్చే పవిత్ర మిఠాయిలు, పుజారి – హిందువుల పురోహితుడు, కుర్తా పై జామా – ఆడవారు ధరించి భారతీయ దుస్తులు, దీపాలు – మట్టితో చేసిన ప్రమిదలు, జిలేబి, రసగుల్ల – భారతీయ మిఠాలులు, ధర్నాలు, బంద్‌లు – నిరసనలు, షామియానా – అనేక మంది ప్రజలకు ఆశ్రయమించే పెద్ద 'గుడారం, ఫెరా – హిందువుల వివాహాల్లో పెళ్ళి కొడుడూ, పెళ్ళి కూతురూ చేసే అగ్ని ప్రదక్షిణం, కన్యాదానం – హిందువులు పెళ్ళిలో పెళ్ళికూతురిని పెళ్ళి కూతురి తండ్రి ఇచ్చే తంతు)

కొన్ని హిందీ పదాలు ఏమీ మార్పు చేయకుండా ఆంగ్ల వాక్యాల్లో వాడారు (గీతలు గీసినవి). ఆంగ్లం మాట్లాడే భారతీయులు, భారతీయ సంఘం, సంస్కృతి మీద ప్రభావం చూపుతున్నారు. బ్రిటిష్ అమెరికన్, ఆస్ట్రేలియన్, సింగాపూర్, దక్షిణఆఫ్రికా మొదలైన దేశస్తులు మాట్లాడే వివిధ ఆంగ్ల భాషల్లో భారతీయ జీవన విధానాన్ని వ్యక్తిపరచే ఈ పదాలుండవు. కాబట్టి సంస్కృతితో ముడిపడిన పదాలు వివిధ ఆంగ్లంలో తప్పనిసరిగా పదజాలంలో భాగమౌతాయి.

ఇదే సమయంలో, భారతదేశంలో మాట్లాడే ఆంగ్లంలో కొన్ని పదాలు వేరుగానుంటాయి. స్థానిక ఆంగ్ల భాషా రకాలుగా పిలువబడుతున్న వాటిలో (బ్రిటిష్, అమెరికన్, మొ॥), Uncle, Aunt అనే పదాలు కేవలంకుటుంబ సంబంధాలు కలిగిన – అత్త, మామ, మేనత్త, మేమమామ మొ॥ వారిని ఉద్దేశించినవి. భారతదేశంలో ఆ పదాలను పెద్దవారికి, ఇరుగుపొరుగు వారికి, దుకాణదారునికి, తల్లిదండ్రుల స్నేహితులకి, బస్సు డ్రైవర్లకు, మొదలైన వారందరినీ సంభోదించడానికి వాడతారు. అలాగే 'welcome address' 'family member', 'key bunch', 'match box', కి బదులు 'address of welcome' , 'members of the family', 'bunch of keys', 'box of matches' గా కుదిస్తారు. అదేవిధంగా, స్థానిక ఆంగ్లంలో 'postpone'అనే పదం ఉంది, కానీ, 'prepone' అనేది విరివిగా వాడినా, అది తరచుగా మొప్పుపొందినా కవేలం భారతీయ ఆంగ్లంలో భాగమే 'Pin-drop silence', 'change of heart', 'each and every', 'do the needful' మొదలైనవి స్థానిక ఆంగ్ల రకాలలో కనిపించని పద సమూహాలు భారతీయ ఆంగ్లంలో ఉన్నాయి.

భారతీయ ఆంగ్లంలో అధికారిక ఉత్తరప్రత్యుత్తరాల్లో ఉపయోగించే పద సమూహాలు, ముగింపులు, ఉన్నత స్థాయిలోనున్న వారిని ఉద్దేశించి రాసేటప్పుడు ఉపయోగించే వివిధ వ్యక్తపరచే విధానాలు మిగిలిన రకాలలో భాగం కాదు.

Respected sir

Draw your Kind attention to

To bring to your kind notice.

కాబట్టి తమకి అంతకముందే తెలిసిన భాషలోని వివిధ భావనలు / వస్తువులు మొ॥ వాటిని ద్వితీయ భాషలో సమానమైనవి లేకపోయినా, ద్వితీయ భాషా పదాలను వేరే విధంగా వాడడం, భాష మాట్లాడుతున్న పరిసరాల్లో కొత్త పదాలు, పదసమూహాలు రూపొందించడం అనేవి రెండు వేర్వేరు భాషలు, సంస్కృతులు మధ్య పరస్పర చర్య వలన ఏర్పడటం సహజ ప్రక్రియ. వీటిని ఆటంకముగా భావించరాదు, ప్రథమ భాష నుంచి ద్వితీయ భాషకు ప్రతికూల బదిలీని సూచించదు.

**మీ అభ్యసనను పరీక్షించండి – 6**

1. 'Pin-drop silence', 'change of heart', 'each and every' అనే పద సమూహాలు ఎక్కడ కనపడతాయి?

   (ఎ) స్థానిక ఆంగ్లం (బి) భారతీయ ఆంగ్లం

   (సి) అమెరికన్ ఆంగ్లం (డి) ఆస్ట్రేలియా ఆంగ్లం

2. హిందీ, ఆంగ్లంలో వాక్యాల మధ్య ముఖ్యమైన తేడా లేవి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

3. 'భారత ఆంగ్లంలో భారత సంస్కృతి, సాంఘిక అంశాలు స్పష్టంగా కనిపిస్తాయి'. ఈ వాక్యాన్ని నిరూపించడానికి ఉదాహరణ లిమ్ము.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## శబ్ద నిర్మాణం శాస్త్రం (Phonology)

ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో మాట్లాడే ఆంగ్లం ఒకేవిధంగా వినపడదు. ఒక బ్రిటిష్‌వాడు

నోట్స్

మాట్లాడే ఆంగ్లం ఒకే విధంగా వినపడదు. ఒక బ్రిటిష్ వాడు మాట్లాడే ఆంగ్లం అమెరికావాడు మాట్లాడే ఆంగ్లానికి శబ్దాలలో చాలా తేడా ఉంటుంది. ఆస్ట్రేలియా వాడు మాట్లాడేటప్పుడు చేసే శబ్దాలు అమెరికా, బ్రిటిష్ వారికి భిన్నంగా, భారతీయుడు ఆ మూడింటికి భిన్నంగా శబ్దం చేస్తాడు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో మాట్లాడే హిందీ విషయంలో కూడా అది నిజం, ఉదాహరణకు హిందీ మాట్లాడుతున్నవాడు బెంగాల్, బీహార్, తమిళనాడుల్లోఎక్కడి నుంచి వచ్చాడో చెప్పడం కష్టం కాదు. ఇది వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు మాట్లాడే భాషలోని పదజాలం, వ్యాకరణం వలన కాదు, వారు మాట్లాడేది చెవులకు వేరేగా వినిపిస్తుంది. అందుకు అనేక కారణాలున్నాయి. వాటిలో ఒకటి ఇక్కడ వివరిస్తున్నాము.

మనం ద్వితీయ భాష నేర్చుకునేటప్పుడున్న శబ్దాలు ప్రథమ భాషలో ఉండకపోవచ్చు. ఉదాహరణకు, 'van', 'watch' అనే పదాల్లో మొదటి అక్షరాలు ఉచ్చరించేటపుడు వేర్వేరు శబ్దాలను స్థానిక ఆంగ్లభాష మాట్లాడేవారుఉపయోగిస్తారు, కానీ, ఆంగ్లంలో మాట్లాడే హిందీ వారు రెండు పదాలకూ ఒకే 'v' శబ్దం ఉచ్ఛరిస్తారు అదే విధంగా 'treasure', 'measure', పదాలను 'treagure', 'meazure' గా హిందీ భాష మాట్లాడేవారు ఉచ్ఛరించవచ్చు, ఎందుకంటే 'z'కు సమానమైన శబ్దం లేకపోవడం వలన.

అదేవిధంగా, హిందీ నేర్చుకోవాలనుకునే ఆంగ్ల భాషేయుల విషయంలో కూడా అది నిజం. ఖరోగోష్, ఘర్, ఛత్రి, ఝుర్నా, థేలా, ఫూల్, భాలూ, మొదలైన పదాలు పలకాలంటే వారికి చాలా కష్టంగా అనిపించొచ్చు. వాటి కరోగోష్, గర్, చత్రి, జర్నా, తేలా, పూల్, బాలూ, గర్ అని పలుకవచ్చు. ఆంగ్లంలో ఖ, ఘ, ఛ, ఝ, థ, ఫ, భ శబ్దాలు లేవు. ఇదేవిధంగా T, Th, D, Dh తో మొదలయే పదాల శబ్దాలు ఆంగ్లంలో లేవు.

'ఖరోష్ – కుందేలు, ఘరే – ఇల్లు, ఛత్రి – గొడుగు, ఝుర్నా – నీటి పాయ, థేలా – సంచి, ఫూల్ – పూలు, భాలూ – ఎలుగుబంటి)

కాబట్టి, ప్రథమ భాష జోక్యాన్ని శబ్ద నిర్మాణ శాస్త్ర రంగంలో మనం చూడవచ్చు. అభ్యాసకుని భాషా శబ్దాల పెనుగులాటను ప్రభావితం చేసేది వయసు. వయసు పెరిగినకొలది, క్రింది దవడలు స్థిరపడి, కొన్ని శబ్దాలు ఉత్పత్తి చేయడం కష్టతరమౌతుంది. కొంత వయసు తర్వాత కొత్త శబ్దాలను మెదడు గ్రహించే శక్తి తగ్గిపోతుంది. యుక్త వయసు వచ్చే వరకూ ద్వితీయ భాష శబ్దాలను గ్రహించే శక్తి పిల్లల్లో ఉంటుంది. అంటే అప్పటికి మెదడులోని ఎడమ అర్ధగోళార్థములో భాష ప్రత్యేకత సంతరించుకుంటుంది. నిజానికి, అమెరికా బ్రిటిష్ వంటి ఆంగ్లం మాట్లాడే దేశంలో ఒక 3, 4 ఏళ్ళ భారతీయ బాలుని ఉంచినట్లయితే, ఆంగ్లం మాట్లాడే పిల్లలతో సంకర్షణ అవకాశాలు కల్పిస్తే, కొన్ని నెలల్లోనే అమెరికన్ లేదా బ్రిటిష్ పిల్లవానిలా ఉచ్చరించగలడు.

**మీ అభ్యసనను పరీక్షించండి - 7**

1. 'ఖర్గోష్'ను స్థానిక ఆంగ్లేయులు పలకడానికి ఎందుకు ఇబ్బంది పడతారు?

   (ఎ) ఈ పదం ఆంగ్లంలో లేదు   (బి) ఆంగ్లంలో 'ఖ' అనే శబ్దం లేదు

   (సి) హిందీ మాట్లాడ్డం ఇష్టం లేదు   (డి) అభ్యసన చేయడానికి ప్రయత్నించడు

2. కొంత వయసు తర్వాత మన పరిసరాల్లో లేని పదాలను పలికడం ఎందుకు కష్టమౌతుంది?

   ......................................................................................................

   ......................................................................................................

   ......................................................................................................

3. బ్రిటన్, లేదా అమెరికా టివి ఛానల్ లేదా రేడియో స్టేషన్ వినండి. భారత ఛానల్ లేదా స్టేషన్‌లో వినిపించే ఆంగ్ల శబ్దాల లాగ మీకు ఆంగ్లం వినిపిస్తుందా? అలాగే జాతీయ ప్రేక్షకులునే ప్రాంతీయ బెంగాలి ఛానల్ లేదా పంజాబీ ఛానల్‌లో మాట్లాడే హిందీని 'సరిపోల్చండి'. ఈ ఛానళ్ళలో మాట్లాడే హిందీ ఒకే విధంగా ఉంటుందా?

   ......................................................................................................

   ......................................................................................................

   ......................................................................................................

## 3.4 భాషాబోధన పద్ధతులు

వివిధ సజీవ సాంఘిక, రాజకీయ, మానసిక కారణాలు భాషా బోధన పద్ధతులను ప్రభావితం చేశాయి. "ఒకానొక సమయంలో సాంఘిక అవసరాలు', 'భాషంటే ఏమిటో అవగాహన', 'పిల్లలు ఎలా అభ్యాసిస్తారో అవగాహన' వాటిలో ప్రముఖమైనవి.

### 3.4.1 వ్యాకరణ అనువాద పద్ధతి

ఇప్పటికే సాధారణ వాడుకలోనున్నదీ, పురాతన భాషాబోధనా పద్ధతి ఇది. లక్ష్య భాషలో అనర్గళంగా సాహిత్యం చదవడం, రాయడం అభివృద్ధి చేయడం ఈ భాషాబోధన ముఖ్య లక్ష్యం. ఉపాధ్యాయుల సహాయంతో, విద్యార్థులు వ్యాకరణ సూత్రాలను పదకోశ జాబితాలను గమనించుకోవడం మూలభాష నుంచి లక్ష్య భాషలోకి అనువదించడం తిరిగి చెప్పడం చేయగలగాలి. భాష వినడం, మాట్లాడ్డంలో నైపుణ్యత సముపార్జన పిల్లలు చేయలేకపోవడం ఈ పద్ధతిలో అతిపెద్ద పరిమితి.

ఈ పద్ధతి తర్వాత సాధారణంగా వాడుకలోనికి వచ్చిన పద్ధతులు వినడం, మాట్లాడ్డడం ఎక్కువ శ్రద్ధ చూపించాయి. ఇవి-ప్రత్యక్ష పద్ధతి, ఆడియో లింగ్వల్ పద్ధతులు. వ్యాకరణ అనువాద పద్ధతికి

స్పందనగా వినడం, మాట్లాడే నైపుణ్యాలపై ఎక్కువ చూపించడమేకాక, భాషలో ప్రాథమిక రూపం మాట్లాడడం అని భాషావేత్తలు అభివృద్ధి చేసిన అవగాహనను పెంపొందించి, కొన్ని భాషలకు మాత్రమే లిపి రూపాలు ఉన్నాయనే దానిమీద దృష్టిపెట్టారు. అనేక భాషల్లో ధారాళంగా పనిచేసే అనువాదకులు, గూఢచారులు, కోడ్‌రూమ్ సహాయకులు, మొదలైన వారి అవసరం పెంచింది. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఆ విధంగా, ఈ పద్ధతులు వినడం, మాట్లాడం మీద శ్రద్ధ చూపాయి. ఆడియో లింగ్వల్ పద్ధతిలో, సంభాషణ ప్రాథమిక భోధనా విధానం అయింది.

టేప్ రికార్డర్, భాషా ప్రయోగశాలలు కనిపెట్టడం ఈ పద్ధతికి ఎంతో సహాయపడ్డాయి. ఆడియో లింగ్వల్ పద్ధతిలో ఒక ఉదాహరణ సంభాషణ ఈ క్రిందనీయబడింది.

కమల్ : నీపేరేమిటి?

గీత : నాపేరు గీత. నీ పేరేమిటి?

కమల్ : నాపేరు కమల్. గీతా, నీవెక్కడా నివసిస్తావు?

గీత : నేను అశోక్ విహార్‌లో నివసిస్తాను. నీ వెక్కడుంటావు.

కమల్ : నేను రాజేంద్రనగర్‌లో నివసిస్తాను.

ప్రసార పద్ధతి, సహజ విధానం అనే ఆధునిక భాషా బోధనా పద్ధతుల మీద ఇక్కడ చర్చించడం ముఖ్యమని భావన.

### 3.4.2 ప్రత్యక్ష పద్ధతి

### 3.4.3 శ్రవణ భాషా పద్ధతి

### 3.4.4 ప్రసార పద్ధతి

భాషాశాస్త్రంలో జరిగిన వివిధ పరిశోధనల ప్రభావం ప్రసారక పద్ధతిమీద ఉంది. భాషా సముపార్జనంటే కేవలం భాషా నిర్మాణం అభ్యసించడం కాదు, సందర్భాన్ని బట్టి భాషను తగిన విధంగా ఎలా ఉపయోగించాలో అభ్యసించడం అని సాంఘిక భాషావేత్తలు స్పష్టం చేశారు. సహజంగానే వీటివలన ప్రభావితమైన భాషా బోధనా పద్ధతులు "సందర్భానుసారంగా ప్రసారం" అనే అంశాన్ని భాషా బోధనకు ఆధారంగా చేశారు. ఈ పద్ధతిని ఉపయోగించి బోధిస్తే పాఠాలు ఈ విధంగా ఉంటాయి – "రైల్వే స్టేషన్ దగ్గర", ' డాక్టర్ దగ్గర', 'ఉద్యోగంలో', మొదలైనవి.

### 3.4.5 సహజ విధానం

భాషాబోధనలో మన దృష్టి ఉపాధ్యాయునిమీద లేదా బోధనాభ్యసన సామాగ్రి మీద కేంద్రీకృతం కాకుండా అభ్యాసకుడు (విద్యార్థి) మీద ఉండాలనే దానిపై ఈ పద్ధతి చాలా దృష్టి పెట్టింది. భాషాశాస్త్రంలో

జరిగిన పరిశోధనలపై దీని ప్రభావం చాలా ఉంది. భాషా సముపార్జనలో ప్రక్రియ తప్పులు చేయడమనేది ముఖ్యమైనదని ఈ పరిశోధనల ద్వారా స్పష్టమైంది. ఈ తప్పులను విశ్లేషిస్తే, ఆ తప్పులనేవి పిల్లవాని జ్ఞానం, అభ్యసనన ప్రక్రియకు సూచకలుగా గుర్తించడమైంది.

పుట్టుక నుంచీ భాషా సముపార్జన శక్తి అంతర్లీనంగా పిల్లల్లో ఉంటుందని ఈ పరిశోధనలు నిరూపించే ప్రయత్నం చేశాయి. నాలుగేళ్ళ పిల్ల తన భాషా సూత్రాలను అంతర్గతం చేసుకుని బడికి వెళ్ళక ముందు నుంచీ మాట్లాడ్డంలో తప్పులు చేయదు. అందుకనే సహజ విధానం పిల్లల భాషా అభ్యసనం అనేది ఒత్తిడి లేని పరిసరాల్లో, ఆసక్తి కలిగించే, సవాలుగా ఉండే తన స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మీద దృష్టి పెట్టింది.

**మీ అవగాహన పరీక్షించండి - 8**

1. డైరెక్ట్ పద్ధతి దేని మీద దృష్టి పెట్టింది?

   (ఎ) అనువాదం (బి) సందర్భానుసారంగా భాష వాడకం

   (సి) పిల్లలు (డి) మాట్లాడ్డంలో ఖచ్చితత్వం

2. భాషా బోధనలో పురాతనమైన పద్ధతి ఏది? దాని పరిమితులేవి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

3. ఈ రోజుల్లో సాధారణంగా వాడుకలోనున్న భాషాబోధన పద్ధతి ఏది, ఎందుకు?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

4. ఆడియో పద్ధతిలో భాషాబోధనకు ఒక ఆసక్తికరమైన సంభాషణ రూపొందించు.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 3.5 సారాంశము

నోట్స్

- ఏవిధమైన బహిర్గత బోధన, అంటే, పాఠవాలకు వెళ్ళకుండా, పుస్తకాలు చదవకుండానే పిల్లలు తమపరిసరాల నుంచి 'మొదటి భాషను' అభ్యసిస్తారు.
- భాషా సముపార్జనకు పిల్లల్లో అంతర్గతంగా శక్తి ఉంటుంది. సరైన పరిసరాలు కల్పిస్తే ఒకటి కంటే ఎక్కువ భాషల్లో ప్రావీణ్యత సముపార్జించగలరు. అందువలన, కేవలం పెద్దలను అనుకరించడం వలన పిల్లలు భాష అభ్యసించలేరు.
- 2-14 ఏళ్ళ మధ్య పిల్లలు సహజంగా భాషా సముపార్జన చేస్తారు. భాషా సముపార్జనకు ఈ దశను కీలకమైన దవగా పేర్కొన్నారు. ఉచ్చారణ మీద మన దృష్టి పెడితే, ఈ దశ దాటిన తర్వాత సహజంగా, స్థానికంగా మాట్లాడేవారిలా భాషా అభ్యాసనం కష్టతరమౌతుంది. తగినంత 'బహిర్గతం జరిగితే ఏ వయసులోనైనా వ్యాకరణం, పదజాలం అభ్యసించోచ్చు.
- మానవ మెదడులోని ఎడమ అర్ధగోళంలోనే బ్రౌకాస్థలం, వెర్నిక్ స్థలం భాషా సంబంధమైన కృత్యాలకు కారకాలు. మాట ఉత్పత్తికి, మాట అవగాహనకు ఈ రెండు స్థలాలు కారణము. ఈ స్థలాల్లో నష్టం జరిగితే భాషా సముపార్జన దెబ్బతింటుంది.
- భాషాభ్యసనం చేసేటప్పుడు పిల్లలు కూతపెట్టడం, ముద్దుమాటలు, ఏకపద స్థాయి, ద్విపద స్థాయి, మొ॥ వివిధస్థాయిలో పయనిస్తారు.
- ద్వితీయ భాషాభ్యసనానికి బహిర్గత బోధన చాలా ముఖ్యం. అయినా, క్లిష్టమైన దశలో పిల్లవానికి భాషా పరిపుష్టి గలపరిసరాలు లభిస్తే, ప్రథమ భాషాభ్యసనంలాగానే ద్వితీయ భాషాభ్యసనం జరగవచ్చు.
- ద్వితీయ భాషా సముపార్జనలో 'సమగ్రమైన పెట్టబడి', 'సహజ, ప్రసార పరిసరాలు' ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి.
- ద్వితీయ భాషాబోధనలో, సందర్భానుసార అర్థంతోపాటు వ్యాకరణమీద దృష్టి పెడితే ఉపయోగకారిగా ఉంటుంది.
- ద్వితీయభాషాభ్యసనంలో, నిర్దిష్టత, ధారాళత సమయంతోపాటు పెరుగుతాయి.
- భాషాసముపార్జనలో పిల్లల ప్రేరణ, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస, భాషాభ్యాసం పట్ల వైఖరులు ముఖ్యపాత్ర పోషిస్తాయి.
- ద్వితీయ భాషాభ్యసనానికి మన ప్రథమ భాష ఆటంకము కల్పించదు.

## 3.6 సంప్రదింపు గ్రంథాలు


- Aitchison, J. (1979). The articulate mammal: An introduction to psycholinguistics. London: Hutchinson & Co.

- Aitchison, J. (2003). Teach yourself linguistics. United Kingdom: Hodder & Stoughton Ltd
- Agnihori, R.K. (2007). Towards a pedagogical paradigm rooted in multilinguality. International Multilingual Research Journal 1.2: 1-10.
- Agnihori, R.K & Khanna, A.L. (eds.)(1994).Second language acquisition. New Delhi: Sage Publications.
- Cook,V. (2008). Second language learning and language teaching. United Kingdom: Hodder Education
- Krashen,S. (1982). Principles and practice in second language acquisition. Pergamon Press Inc.
- McGregor, W. (2009). Linguistics: An introduction. London: Continuum International Publishing Group.
- Richards, J.C & Rodgers, T.S. (1995). Approaches and methods in language teaching. United Kingdom: Cambridge University Press.
- Yule,G. (2006). The study of langauge. India : Cambridge University Press.


## 3.7 భాగాంతపు అభ్యాసం

1. భాషాభ్యసనానికి, భాషాసముపార్జనకు మధ్య గల పోలికలు, తేడాలు ఏవి?
2. ప్రథమ భాష సముపార్జనలో భాషా పరిపుష్టి గల పరిసరాల పాత్ర గురించి ఆలోచించండి.
3. భాషాభ్యసనానికి మానవ శరీర జీవ సంబంధ అనుసరణ ఏవిధంగా సహాయపడింది?
4. అనుకరణ ద్వారా పిల్లలు భాషాభ్యసనం చేయరని ఒక ఉదాహరణ (సంభాషణ) ద్వారా వివరించండి.
5. భాషా సముపార్జనలో ‘క్లిష్ట దశ, ప్రాముఖ్యతను వివరించండి.
6. టెలిగ్రాఫిక్ భాష, హీలోప్రీసిక్ భాష మధ్య తేడాలేమిటి?
7. పిల్లలకు ద్వితీయ భాషలో భాషా పరిపుష్టి కలిగిన పరిసరాలు అందిస్తే ప్రథమ భాష సముపార్జన లాగ ద్వితీయ భాష సముపార్జన జరుగుతుందా? అవునంటే, ఎలాగో వివరించండి.
8. ద్వితీయ భాషాభ్యసనంలో ఉపయోగించే వివిధ పద్ధతులు, పనిముట్లును వివరించండి.
9. ద్వితీయ భాషాధ్యయనంతో ప్రథమభాష ఆటంకము కలిగించదని మీరు నమ్ముతున్నారా? తర్క వాదన ద్వారా వివరించండి.
10. భాషా సంబంధ కార్యక్రమాలకు మెదడులో ఏ భాగం కారణము? బ్రోకా స్థలం, వెర్నిక్ స్థలం కార్యకలాపాలు ఏమిటి?
11. వివిధ బోధనా పద్ధతుల లాభాలు పరిమితులను క్లుప్తంగా చర్చిస్తూ పట్టి తయారు చేయండి.